
ఆంధ్రజ్యోతి

20

అమరావతి కృష్ణా

★★★★★★

www.andhrajyothy.com బుధవారం 9 ఆగస్టు 2017 Krishna





మినుము తూకం యంత్రాన్ని ప్రారంభించి, మినుములు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కల్పన, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వరప్రసాద్

రైతు సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

19 లో

- పామర్రులో మినుముల కొనుగోలు కేంద్రం ప్రారంభం
- అన్ని ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సలహా లేదాయే

- జాడ లేని ఆహార సలహా కమిటీ సమావేశం
- ఏళ్ల తరబడి జరగని వైనం
- ఇప్పటికైనా మోక్షం కలిగేనా
- కలెక్టర్ దృష్టి పెడితేనే ప్రయోజనం

12 లో



వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరిగేది. దానికోసం ఏర్పాటు చేసిన కమిటీలు, సంస్థల కార్యకలాపాలు నిర్విరామంగా జరగాలి. టైంటేబుల్ ప్రకారం సమీక్షలు, సమావేశాలు జరిగితే లోపాలు సవరించడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయంలో నిర్లక్ష్యం అధికం కావడంతో అనేక కమిటీలు సమావేశాలకు నోచుకోవడం లేదు. వాటిలో జిల్లా ఆహార సలహా కమిటీ ఒకటిగా కనిపిస్తోంది. ఏళ్ల తరబడి ఈ కమిటీ సమావేశాలు జిల్లాలో జరగడం లేదు. ఈ తరహా కమిటీలపై కలెక్టర్ లక్ష్మీకాంతం దృష్టి సారించారు. ఆ కోవలోనే ఇటీవల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. అదే రీతిలో ఆహార సలహా కమిటీ సమావేశానికి ఇప్పటికైనా మోక్షం కలుగుతుందేమో చూడాల్సి ఉంది.

జ్వరం

ప్రభుత్వాసుపత్రిలో 42 మలేరియా, ఆరు డెంగ్యూ కేసులు

- దోమల నిర్మూలన, పారిశుధ్య పరిస్థితుల మెరుగుదలకు చర్యలు
- రక్తపూతల సేకరణ, ఆరోగ్య సేవలకు కలెక్టర్ ఆదేశం



విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

జ్వరం.. ఎక్కడ విన్నా ఇదే మాట. జూన్‌లో విషజ్వరాలు.. జూలై నుంచి మలేరియా, డెంగ్యూ.. ప్రజారోగ్యం పడకేస్తోంది. రోగులతో జీజీహెచ్ కిటకిటలాడుతోంది. జూలై నెలలో ఈ ఆసుపత్రిలో 46 మలేరియా కేసులు, ఆరు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది ఈ కేసులను ప్రత్యేకంగా తీసుకుని వైద్య చికిత్స అందిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సైతం అప్రమత్తమైంది. ప్రతి ఇంటికీ వెళ్లి వ్యాధులపై మరోదఫా సర్వే నిర్వహించాలని, వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్కడికక్కడ చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

8 లో

రైతులు కోరినట్టుగా సుబాబుల్ ధర



- అవసరమైతే జీవో 140 సవరణ
- రాష్ట్రమంతటా ఒకే ధర ఉండేలా చర్యలు
- సమీక్షా సమావేశంలో మంత్రి దేవినేని ఉమా

12 లో

లబ్ధిదారుల సొమ్ము స్వాహా


- అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణం
- అధికారుల అండతో మొదటి దశ బిల్లులు సైతం చేజిక్కించుకున్న వైనం
- మండల ప్రత్యేక అధికారి సిఫార్సు చేసిన కాంట్రాక్టర్ చేతివాటం



స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామాల్లో నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులు లక్ష్యాలను నిర్దేశిస్తుంటే సాక్షాత్తు మండల ప్రత్యేక అధికారి సిఫార్సు చేసిన కాంట్రాక్టర్ లబ్ధిదారుల వద్ద నుంచి నగదు వసూలు చేయడమే కాకుండా ప్రభుత్వం నుంచి వచ్చిన బిల్లులను సైతం తన ఖాతాలో వేసుకుని ఉడాయించాడు. మరుగుదొడ్లు నిర్మించమని అడిగిన లబ్ధిదారులను బెదిరిస్తూ నిర్మించకుండానే బిల్లులు చేసుకుంటానని బెదిరిస్తున్న వైనం పెదపారుపూడి మండలం అప్పికట్ల గ్రామంలో చోటుచేసుకుంది.

19 లో

అభివృద్ధి కావాలంటే త్యాగం చేయాలి



- విజయవాడ, గుంటూరులపై ప్రత్యేక దృష్టి
- వారసత్వ సంపదగా 'గాంధీహిల్స్'
- రివర్‌ఫ్రంట్‌కు ట్యాంక్‌బండ్ రూపురేఖలు
- వెంకటపాలెం - గొల్లపూడి వంతెన ఓ ఐకానిక్
- దుర్గగుడి ఘాట్‌పై ఇక నుంచి సమీక్ష
- విలేకరులతో సీఎం చిట్‌చాట్

ఆంధ్రజ్యోతి, విజయవాడ : దుర్గా ఘాట్ నుంచి పవిత్ర సంగమం వరకు ఉన్న రివర్‌ఫ్రంట్‌కు అద్భుత రూపురేఖలు.. తీరం వెంబడి మహానుభావుల విగ్రహాలు!! ఒకవిధంగా ఇది నవ్యాంధ్రులకు ట్యాంక్‌బండ్!!! గాంధీ హిల్స్‌ను అభివృద్ధి చేయడంతోపాటు దానికి 'వారసత్వ' హోదా. ఈ రెండే కాదు. ఇంకా ఎన్నో అభివృద్ధి ప్రణాళికలు సీఎం చంద్రబాబు మనస్సులో ఉన్నాయి. వాటిన్నింటినీ ఆయన మంగళవారం బయట పెట్టారు. సచివాలయంలో చంద్రబాబు, విలేకరులతో కాసేపు చిట్‌చాట్ చేశారు. ఆ సమయంలో విజయవాడ, గుంటూరు నగరాల అభివృద్ధి భవిష్యత్తులో ఎలా ఉంటుందో వివరించారు. 'ఈ రెండు నగరాలను ఎంతో అభివృద్ధి చేయాలని ఉంది. అందుకు చాలా ప్రణాళికలు ఉన్నాయి. దానికి తగినంత భూమి ఇక్కడ అందుబాటులో లేదు. ఇదే ప్రధాన సమస్య. అభివృద్ధి కావాలనుకున్నప్పుడు కొంత త్యాగం చేయాల్సి ఉంటుంది. రహదారులు వెడల్పు చేస్తామంటే సహకరించరు. కోర్టులకు వెళ్లారు. ఆందోళనలు చేస్తారు. ఇలాగైతే ఎలా?" అంటూ కొంత అసహనం వ్యక్తం చేస్తూనే అభివృద్ధి చేసే విషయంలో మడమ తిప్పే ప్రసక్తి లేదని ఉద్ఘాటించారు. దుర్గా ఘాట్ నుంచి ఇబ్రహీపట్నంలోని పవిత్రసంగమం వరకు గల సుదీర్ఘ తీరప్రాంతాన్ని ట్యాంక్‌బండ్ మాదిరిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీనికి సంబంధించిన డిజైన్లు వారంలో వస్తాయన్నారు. దీనితోపాటు ఇక్కడి నుంచి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ వరకు గల ఘాట్లను ఆహ్లాదకరంగా తయారు చేస్తామని స్పష్టం చేశారు. వెంకటపాలెం నుంచి గొల్లపూడి వరకు నిర్మించే వంతెన విజయవాడకే ఒక ఐకానిక్‌గా ఉంటుందన్నారు. రైల్వేస్టేషన్ పశ్చిమ బుకింగ్ వైపున గల గాంధీహిల్స్‌ను వారసత్వ సంపదగా తయారు చేస్తామని, త్వరలో ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తానని సీఎం చెప్పారు. అదే సమయంలో బెంజ్‌సర్కిల్ వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, దుర్గగుడి ఫ్లైఓవర్, గుంటూరు జిల్లా కాజా వరకు నిర్మించే బైపాస్, దుర్గ గుడి ఘాట్ రోడ్డు పనులపై అసంతృప్తిని వెలుబుచ్చారు. దుర్గగుడి ఫ్లైఓవర్ ఏడాదిలో పూర్తి కావాల్సినప్పటికీ అది జరగలేదని అభిప్రాయపడ్డారు. ఈ పనులను దక్కించుకున్న సోమా సంస్థకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయన్న విషయం ఇటీవలే తనకు తెలిసిందన్నారు. దీనిపై ఆ సంస్థతో మాట్లాడానని తెలిపారు. గామన్ ఇండియా సంస్థ టెండర్ దక్కించుకుని ఇప్పటి వరకు బైపాస్ పనులను పూర్తి చేయకపోవడంపైనా చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంస్థా ఆర్థికంగా ఇబ్బంది పడుతోందని, హిందుజా సంస్థ ఆర్థికంగా ముందుకొచ్చిందని చెప్పిన ఆయన ఈ విషయమై కేంద్రమంత్రి గడ్కరీతో సంప్రదించానని తెలిపారు. దుర్గగుడికి వెళ్లే ఘాట్ రోడ్డును అందుబాటులోకి తీసుకురాకపోవడంతో భక్తులు లిఫ్ట్‌లో, మెట్ల మార్గంలో పైకి వెళ్తున్నారన్నారు. ఘాట్ రోడ్డుపై వెళ్లే అనుభూతిని ఈ మార్గాల్లో పొందలేకపోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక నుంచి ఈ ఘాట్ రోడ్డు నిర్మాణ పనులపై సమీక్ష చేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

అర్బన్ బ్యూటిఫికేషన్ శిక్షణ ప్రారంభం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీజీ అండ్ బీసీఎల్) ఆధ్వర్యంలో నాలుగు వారాల గార్డెనర్స్ శిక్షణ మంగళవారం ప్రారంభమయింది. లోటస్ ల్యాండ్ మార్క్‌లోని ఏపీజీ అండ్ బీసీఎల్ శిక్షణ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.చంద్రమోహన్‌రెడ్డి ఈ తరగతులను ప్రారంభించారు. రాజమండ్రి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ల నుంచి అర్హత కలిగిన 28 మంది యువతీయువకులను ఈ శిక్షణకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. వారంలో రెండు రోజులపాటు తరగతి గదుల్లోనూ, మిగిలిన నాలుగు రోజుల్లో ఫీల్డ్ వర్కుచేయడంలోనూ తర్ఫీదు ఇస్తామన్నారు. ఫీల్డ్ వర్కులో భాగంగా సచివాలయం గార్డెన్స్, రోజ్‌గార్డెన్స్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెంట్రల్ డివైడర్లు, ట్రాఫిక్ ఐలండ్లు, పార్కులు, పవిత్ర సంగమం, కడియం (తూర్పు గోదావరి జిల్లా) నర్సరీల్లో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.

శిక్షణ పూర్తయిన అనంతరం ఉత్తీర్ణులయిన అభ్యర్థులకు సర్టిఫికేట్లు అందజేస్తామని తెలిపారు. అలాగే సీఆర్‌డీఏ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో, కాలేజీల్లో జరుగుతున్న, జరగనున్న గార్డెనింగ్, ప్లాంటేషన్ పనులు చేయడంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, శిక్షణ పూర్తయిన వారిని ఏపీలోని పచ్చదనం, సుందరీకరణ నిమిత్తం ఉపయోగించుకుంటామని వివరించారు.



అక్రమార్కుల పంజా

ప్రభుత్వాసుపత్రి ప్రతిష్ఠను దిగజార్చుతున్న లంచావతారులు

- కలెక్టర్ ఆదేశాలు సైతం బేఖాతర్
- స్ట్రెచర్ మీద తీసుకు వెళ్లాలన్నా.. అంబులెన్స్ నుంచి దించాలన్నా..
- బెడ్‌మీదకు చేర్చాలన్నా.. కట్లు వేయాలన్నా..
- పైసలు ఇచ్చే వారికే సేవలు
- కాసులు వచ్చే పోస్టులకు పైరవీలు
- ముడుపులు ముడితేనే .. రికార్డులు ముందుకు..

ప్రభుత్వాసుపత్రి : ప్రభుత్వాసుపత్రిలో అక్రమార్కుల రాజ్యం నడుస్తోంది. అమ్మామ్యాలతో ఆసుపత్రి పరువును బజారు కీడుస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో వెలుగు చూస్తున్న అవినీతి ఉదంతాలపై కలెక్టర్ లక్ష్మీకాంతం అవినీతి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. అయినా.. ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరు మారటం లేదు. అవినీతి చేస్తే తమకేమీ కాదన్న ధైర్యం, పాలనా యంత్రాంగాల పట్ల భయం లేకపోవటంతో కొందరు అవినీతి సిబ్బంది ఆమ్యామ్యాలతో ఆసుపత్రి ప్రతిష్టను రోజురోజుకు దిగజారుస్తున్నారు. ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం నిత్యం కలెక్టర్ సూపరింటెండెంట్‌కు పలు సూచనలు ఇస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో రోగుల సేవలకు ప్రాధాన్యతనివ్వాలని ఆసుపత్రి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు. సిబ్బందిపై ఎటువంటి అవినీతి ఆరోపణలు వచ్చినా త్రిసభ్య కమిటీని నియమించి విచారణ చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అయినా అక్రమార్కులు తమ పని తాము చేసుకుంటూనే వెళుతున్నారు. పలు వార్డులలో స్ట్రెక్చర్‌పై రోగులను ఎక్స్‌రేకు తీసుకువెళ్లాలన్నా 108 నుంచి రోగిని వార్డుకు తరలించాలన్నా ఆర్థో విభాగంలో కట్లు వేయాలన్నా, ఒక్కొక్క రేటు నిర్ణయించారు. ఈ మామూళ్లు ఇవ్వని రోగులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు. అవినీతి సిబ్బంది పట్టుబడినా అధికారులు కొంత కాలం విధుల నుంచి వారిని తొలగించి మరలా విధుల్లోకి తీసుకోవడంతో అక్రమార్కుల్లో భయం అనేది లేకుండా పోయింది. కొత్త ఆసుపత్రిలో నాలుగో తరగతి ఉద్యోగుల విధుల కేటాయింపు రోస్టర్‌లో తీవ్ర స్థాయిలో అవినీతి రాజ్యమేలుతున్నట్లు సిబ్బందే బాహాటంగా చెప్పుకుంటున్నారు. పైసలు వచ్చే వార్డుల పోస్టింగుకు రూ. 2 వేలు నుంచి రూ. 5 వేల వరకు ఒక ఉద్యోగి వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇతనిపై తరచూ ఆరోపణలు వస్తున్నా అధికారుల చర్యలు మాత్రం శూన్యం. పరిపాలనా విభాగంలో ఒకరిద్దరు ముడుపులు ఇస్తేగాని ఫైలు ముందుకు కదపరు. అదేమని అడిగితే మాదేముంది అధికారులు సమయానికి సంతకాలు పెట్టడం లేదని నెపం వారిపై నెడుతున్నారు. బిల్లుల్లో తీవ్రజాప్యం జరుగుతున్నా పట్టించుకునే అధికారేలేడు. పని చేసే వారే చేస్తున్నారు. పని చేయకుండా తిరిగేవారిని అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. చివరికి మామూళ్లు ఇవ్వకపోతే యాసిడ్ దాడులకు కూడా సిబ్బంది తెగబడుతున్నారంటే అవినీతి ఏ స్థాయిలో పేట్రేగిపోతుందో అర్థమవుతుంది.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు...

గతంలో పని చేసిన కలెక్టర్ బాబు పలువురు లంచావతారులను విధుల నుంచి తొలగించారు. వార్డులు, పరిపాలనా విభాగాల్లో లంచం ఇవ్వడం నేరం. తీసుకోవడం నేరం. అటువంటి వారి వివరాలను ఏసీబీ వారికి ఫోన్ ద్వారా తెలియజేయండి అంటూ బోర్డులను ఏర్పాటు చేయమని అధికారులను ఆదేశించారు. నెలలు గడుస్తున్నా ఈ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. కొందరు చేసే అవినీతి వలన ఆసుపత్రిలోని సిబ్బంది అందరికి చెడ్డపేరు రావడంపై పలువురు ఉద్యోగులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి అవినీతి సిబ్బందిపై కొరడా ఝుళిపించాలని పలువురు సిబ్బంది కోరుతున్నారు.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 7,8 తేదీలకు కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను బుధవారం జారీ చేస్తారు. సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

కమిటీలు నిస్వార్థంతో పనిచేయాలి

మంత్రి దేవినేని ఉమా

కంచికచర్ల: వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గ సభ్యులు, రైతుల సంక్షేమం కోసం నిస్వార్థంతో పనిచేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా చూడాలని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. కంచికచర్ల ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ పసుపులేటి వెంకట పుల్లారావు, పాలకవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం యార్డులో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, పంటలకు ధరల విషయంలో దోపిడీకి గురికాకుండా రైతులను కాపాడాల్సిన బాధ్యత పాలకవర్గ సభ్యులపై ఉందన్నారు. రైతులకు మేలు చేకూర్చే విషయాల్లో పాలకవర్గాలు పోటీతత్వంతో పనిచేయాలని సూచించారు.

సుబాబుల్ రైతులకు టోపీ పెట్టిన ఎస్‌పీఎం కంపెనీపై చర్యలు తీసుకుని బాధిత రైతులకు బకాయిలు ఇప్పిస్తామన్నారు. గిట్టుబాటు ధర విషయంలో సుబాబుల్ రైతులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. రాజధానికి సమీపంలో ఉన్న ఈ యార్డులో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గిడ్డంగులు నిర్మించాలన్నారు. కృష్ణాలో నీళ్లు లేనప్పటికీ డెల్టాకు ఇప్పటికి 30 టీఎంసీల నీళ్లు ఇచ్చామని, ఇక చింతలపూడి వల్ల



కంచికచర్ల ఏఎంసీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార సభలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా

మెట్ట ప్రాంతానికి కూడా నీళ్లు ఇస్తామని చెప్పారు. రెండు వారాల్లో సీఎం చింతలపూడి పథకానికి రెడ్డిగూడెం మండలంలో శంకుస్థాపన చేయనున్నారని, వచ్చే జూలై, ఆగస్టు కల్లా మైలవరం, తిరువూరు, గన్నవరం, నూజివీడు, నందిగామ నియోజకవర్గంలోని కంచికచర్ల, వీరులపాడు మండలాలకు సాగునీరు అందిస్తామన్నారు. దీంతో మెట్ట ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు.

మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ నిధులు లేనప్పటికీ సీఎం రాష్ట్రాభివృద్ధికి కష్టపడుతుండగా, మంత్రి దేవినేని ఉమా రైతులకు సాగునీరు అందించేందుకు రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. పదవులు శాశ్వతం కాదని, అభివృద్ధితో ప్రజల అభిమానం పొందాలని చెప్పారు. యార్డుకు మంచిపేరు తీసుకురావల్సిందిగా పాలకవర్గ సభ్యులను కోరారు.

నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూపాలకవర్గ సభ్యులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, డొంక రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, మంత్రి ఉమాను, ఎమ్మెల్యే సౌమ్యను,ఇతర నాయకులను సత్కరించారు.

రేషన్ బియ్యం పక్కదారి పడితే ఊరుకోం

- ●ఆంధ్రజ్యోతి కథనంపై కలెక్టర్ స్పందన
- ●తనిఖీలు చేయాలంటూ ఆదేశం

గుడివాడ: గుడివాడ డివిజన్‌లో రేషన్ బియ్యం అక్రమ మార్గం పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశించారు 'దళారీ దందా' శీర్షికతో .మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందిస్తూ ప్రతి శనివారం పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు నిత్యావసరాలు సక్రమంగా అందేలా చూస్తున్నామని పేర్కొన్నారు. అలాగే తరచూ రైస్‌మిల్లులు, చౌక ధర దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఇప్పటికే గుడివాడలోని రేషన్ షాపు నెం-4పై దాడిచేసి 6-ఎ కేసు నమోదు చేశామన్నారు. అలాగే ఈ నెల 4న నాగలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్‌మిల్లుపై పౌర సరఫరాల అధికారి బృందం దాడులు చేసి అక్రమ నిల్వలను కనుగొన్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు. గుడివాడలోని సత్యనారాయణ రైస్‌మిల్లు కాంట్రాక్టర్ పి.వి. సుబ్బారావుపై అక్రమ బియ్యం, ధాన్యం నిల్వల కేసు నమోదు చేసినట్టు తెలిపారు. గుడివాడ డివిజన్‌లో రేషన్ బియ్యం అక్రమాలకు తావులేకుండా పటిష్టచర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్‌కు ఆదేశాలు ఇచ్చినట్టు కలెక్టర్ వివరించారు. రేషన్ బియ్యం పక్కదారి పడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత శాఖ రేషన్ పంపిణీపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

చాకుతో స్నేహితుడిపై దాడి



గాయపడిన నారాయణరావు

గుడివాడ టౌన్: మందు తాగుతుండగా పాత కక్షలు గుర్తుకు వచ్చి చాకుతో స్నేహితుడి పీక కోసిన ఉదంతం మంగళవారం రాత్రి గుడివాడలో జరిగింది. పుల్లపాడు వంతెన సమీపంలో నివసిస్తున్న బలిజి నారాయణ రావు (30) మిఠాయి పని చేస్తుంటాడు. అదే ప్రాంతానికి చెందిన బత్తుల ప్రసాద్ అనే వ్యక్తితో స్నేహం కొనసాగిస్తుండగా కొంత కాలంగా వారిద్దరి మధ్య విభేదాలు ఉండడంతో దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో మంగళవారం బత్తుల ప్రసాద్ నారాయణరావు వద్దకు వచ్చి మంచి మాటలు చెప్పాడు. మందు తాగుదామనుకొని నారాయణరావు ఇంటికి మందు బాటిళ్ళు తీసుకువెళ్ళి తాగారు. ఈ క్రమంలో పాత గొడవలు గుర్తుకు వచ్చి ఇరువురు ఘర్షణ పడడంతో బత్తుల ప్రసాద్ చాకుతో నారాయణ రావు గొంతు కోశాడు. స్థానికులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య చికిత్సకు విజయవాడ పంపారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రైతు సంక్షేమమే కేడీసీసీ లక్ష్యం

విశ్వనాథపల్లి (కోడూరు): రైతు శ్రేయస్సే కేడీసీసీ బ్యాంక్ ముఖ్య లక్ష్యమని ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని విశ్వనాథ పల్లిలో రూ.9.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ నూతన భవనాన్ని, ఎరు వుల గోడౌన్‌ను మంగళ వారం ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌తో కలసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఏసీ ఎస్‌లో ఖాతాదారులుగా ఉన్న వారికి ఏటీఎం కార్డులు అందజేశామన్నారు. రాష్ట్రం రెవెన్యూ లోటుతో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రూ.50 వేలలోపు బకాయిలు ఉన్న రైతులకు బకాయిలు పూర్తిగా మాఫీ చేయటమే కాకుండా ప్రతీ రైతుకు రూ.1.50 లక్షల రుణాలు మాఫీ చేశారన్నారు.

ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతీ రైతు పీఏసీఎస్‌లు అతితక్కువ వడ్డీలకు రుణాలు ఇవ్వడంతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. పీఏసీఎస్‌ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సంక్షేమం కోసం అతితక్కువ వడ్డీతో ఎక్కువ మొత్తంలో రుణాలు ఇవ్వటం ఆంధ్రరాష్ట్ర రైతాంగానికే దక్కిందన్నారు. అధికారం ఉందన్న పేరుతో ఎవరినో మోసాలు చేసి, వారిని రక్షించకపోతే ఆ బాధ్యత ఎమ్మెల్యే దేనంటూ ప్రచారాలు చేయటం దురదృష్టకరమని బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నచిన్న విషయాల్లో సైతం ఎమ్మెల్యే జోక్యం చేసుకోవటం లేదనే ప్రచారం చేయటం సబబు కాదన్నారు.

కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు అధ్యక్షత వహించగా, కేడీసీసీ బ్యాంక్ సీఈవో ఏ.ఎస్.సుబ్రహ్మణ్యం, ఎంపీపీ మాచర్ల భీమయ్య,



పీఏసీఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని చిత్రంలో ఉపసభాపతి బుద్ధప్రసాద్

డీసీ చైర్మన్ పాలేటి జగన్మోహనరావు, గ్రామీణ యువజన వికాస సమితి మండల అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా), వివిధ పీఏసీఎస్‌ల అధ్యక్షులు, సీఈవోలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సహకరించాలి

జగ్గయ్యపేట రూరల్: రైతుల విస్తృత ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని, పార్టీలకు అతీతంగా రైతులందరూ సహకరించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సూచించారు. మంగళవారం గరికపాడు వ్యవసాయ పరిశోధనా స్థానంలో తక్కెళ్లపాడు వద్ద పాలేరు నదిపై 25 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకంతో ప్రయోజనం పొందే గ్రామాల రైతులతో కాచవరం సప్లయి చానల్ చైర్మన్ యానాల గోపి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎత్తిపోతల పథకం నిర్మాణంపై రైతులలో ఉన్న అపోహలను తొలగించారు. ఇటీవల తెలంగాణకు చెందిన వారు తమ భూభాగంలో నిర్మిస్తున్నట్లు లేవనెత్తిన అంశాన్ని ఆయన ఖండించారు. గ్రామానికి చెందిన గెంట్యాల జానకిరామశర్మకు చెందిన పట్టా భూమిలో నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం అందుబాటులోకి వస్తే 4,116 ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. రాష్ట్రం రెండుగా విడిపోక ముందు సాగర్ జలాలు అందించే 16వ నెంబర్ బ్రాంచ్ కెనాల్‌పై రాయగూడెం వద్ద అప్పుడు మంత్రిగా పనిచేస్తున్న నెట్టెం రాఘురాం, ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. కాలువల ద్వారా నీటి సరఫరా జరుగుతుందటంతో పైన పేర్కొన్న గ్రామాల రైతులకు నీరు అందక బీడు భూములుగా మారిన నేపథ్యంలో పైప్‌లైన్‌ల ద్వారా నీటిని అందిస్తే నీటి వృథాను అరికట్టడంతోపాటు చివరి భూములకు వరకు నీరు అందే విధంగా డిజైన్ చేసి ఎత్తిపోతల పథకం నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. పాలేరు నదిలో నీటి నిల్వ కోసం చెక్‌డ్యాంలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందని, సగభాగం తెలంగాణ రాష్ట్రం ఉండటంతో ఆ ప్రభుత్వ సహకారం కోసం



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ముందుగా ప్రతిపాదిత గ్రామాల రైతులతో కలసి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, ఎం. రామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు రాణి నీటి సంఘం అధ్యక్షుడు కనపర్తి ప్రసాద్, ఆర్. శ్రీనివాసరావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కె.వంశీ, ఎమ్మెల్యే సోదరులు శ్రీరాం చినబాబు, సాయిప్రసాద్, రావూరి విశ్వనాథం, డి. రాంబాబు, మాజీ ఎంపీపీ ఎం. వెంకటేశ్వర్లు, డీఈ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్:ఫిదా, **కోమల:** నక్షత్రం, **కమల్:** ఏజెంట్ భైరవ, **అవనిగడ్డ:** **వెంకటేశ్వర:** దర్శకుడు, **రామకృష్ణ:** నక్షత్రం

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 11 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 9న

(ఆగస్టు 8వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

డ్రైనేజీ సమస్యకు మోక్షమేది?

● జాతీయ రహదారిపైకి ఇళ్లలోని వ్యర్థనీరు ● దుర్వాసనతో పాదచారులు, వాహనచోదకుల అగచాట్లు

రామానగరం(చల్లపల్లి) : చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామానగరంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. జాతీయ రహదారిపైకి నిత్యం డ్రైనేజీ నీరు ప్రవహించి పాదచారులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నా అధికార యంత్రాంగం సమస్యకు పరి ష్కారం చూపలేకపోయింది. చెరువులోకి నీటిని మళ్లించేందుకు ఓవర్గం అభ్యంతరం చెబుతుండగా, దళితవాడ మీదుగా డ్రైనేజీ వెళ్లేందుకు మరోవర్గం అభ్యంతరం చెబుతోంది. దీంతో డ్రైనేజీ సమస్య జఠిలమై గ్రామస్థులు వర్గాలుగా చీలిపోయారు. నిత్యం రోడ్డుపైకి వస్తున్న దుర్వాసనతో కూడిన వ్యర్థనీటితో ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారు.

సమస్య ఏర్పడింది ఇలా..

రామానగరం చెరువు సమీపంలోని అపార్ట్‌మెంట్ బజారులో రెండు అపార్ట్‌మెంట్లు, నివాస గృహాల నుంచి వచ్చే వ్యర్థనీరు, డ్రైనేజీ నీరు గతంలో ప్రధాన రహదారికిందగా ఉన్న తూములోంచి చెరువులోకి వెళ్లేవి. ఎప్పటినుంచో బజారు నుంచి మురుగు చెరువులోకి వెళుతుండగా, అపార్ట్‌మెంట్‌లు నిర్మించిన నాటి నుంచి ఆ నీరుసైతం చెరువులోకే వెళుతోంది. చెరువులోకి దిగిన పశువులు అనారోగ్యానికి గురై చనిపోతున్నాయంటూ ఆ నీటిని చెరువులోకి మళ్లించటాన్ని కొందరు వ్యతిరేకించి అధికారులకు ఫిర్యాదు చేశారు. కొంత కాలం తర్వాత చెరువులోకి ఉన్న తూమును ప్రవేటు వ్యక్తులే మూసివేశారు. దీంతో బజారులోని వ్యర్థనీరంతా రోడ్డుపైకి చేరింది. ఈ దశలో పంచాయతీ అధికారులు రంగంలోకి దిగి మురుగునీటిని దళితవాడ మీదుగా చిల్లలవాగులోకి మళ్లించేందుకు కచ్చా డ్రైనేజీ తవ్వకం ప్రారంభించటంతో దళితవాసులు అడ్డుకున్నారు. తమ దళితవాడ మీదుగా డ్రైనేజీ వెళ్లేందుకు ఒప్పుకోబోమని అడ్డుపడటం, పరిస్థితి ఉద్రిక్తంగా మారటంతో డ్రైనేజీని దళితవాడలోకి కలుపకుండా వదిలేశారు. డ్రైనేజీ విషయమై గతంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడగా, పోలీస్‌స్టేషన్‌లో కేసులు సైతం నమోదయ్యాయి. ఇదిలా ఉండగా, పంచాయతీవారు తవ్విన కచ్చా డ్రెయిన్‌ల్లోకి వచ్చిన మురుగు నిండిపోయి జాతీయ రహదారిపైకి చేరుతోంది. ప్రధాన రహదారిపైకి మురుగు రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని ప్రజల ఇబ్బందులు సత్వరమే తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


కచ్చా డ్రెయిన్ నిండి రోడ్డుపైకి వస్తున్న మురుగు

సమస్య పరిష్కారానికి కృషి

కొల్లూరి కోటేశ్వరరావు, సర్పంచ్, లక్ష్మీపురం



అపార్ట్‌మెంట్‌లు, ఆయా గృహాల నుంచి వచ్చే నీరు కచ్చా డ్రెయిన్లు నిండిపోయినపుడు రోడ్డుపైకి వస్తోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం ద్వారా సమస్య పరిష్కారమవుతుందని భావిస్తున్నాం.


మాట్లాడుతున్న మత్స్యశాఖ ఏడీఏ సురేష్

రొయ్య, చేపల ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఏర్పాటుకు యోచన

నాగాయలంక : డ్వాక్రా మహిళలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి మండల కేంద్రంలో గ్రామైక్య సంఘం ద్వారా రొయ్యలు, చేపలతో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను పెట్టే యోచన ఉందని అవనిగడ్డ మత్స్యశాఖ ఏడీఏ పి.సురేష్ తెలిపారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో జరిగిన గ్రామైక్య సంఘం సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేపలలో ఉండే ముళ్ళు వేరు చేసేందుకు డీ బోనింగ్ మిషన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. దీనిద్వారా చేపలు, రొయ్యలతో ఫాస్ట్‌ఫుడ్ సెంటరును ప్రయోగాత్మకంగా పెట్టి, అన్ని మండలాలలో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు మత్స్యశాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ టి.అశోక్‌కుమార్, వెలుగు ఏపీఎం ఎ.బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

అవనిగడ్డ : కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు విద్యార్థినుల పట్ల అసభ్యంగా, అనుచితంగా వ్యవహరిస్తే సహించేది లేదని, వారిపై కేసులు నమోదు చేస్తామని అవనిగడ్డ సీఐ మూర్తి హెచ్చరించారు. ఎస్.వి.ఎల్.క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎన్.వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను ఆడియాశలు చేయక క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మణికుమార్, కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

ప్రజల దృష్టిని మరల్చేందుకే దిష్టిబొమ్మల దహనం

అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో అసమ్మతి సెగలు కమ్ముకోవటంతో వాటి నుంచి తప్పించుకునేందుకు స్థానిక శాసనసభ్యులు ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మల దగ్ధం చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసీపీ నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దిష్టిబొమ్మల దగ్ధం చేయటంతో అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ఫ్యాన్ గుర్తుపై గెలిచిన గాజుల మురళీకృష్ణ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణలు దిష్టిబొమ్మ దహనాలకు పాల్పడుతుండటం సహించరాని నేరమన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు ఈసమావేశంలో వైసీపీ నాయకులు సింహాద్రి వెంకటేశ్వరరావు, బీసాబత్తిన విజయలక్ష్మి, నలుకుర్తి రమేష్, సింహాద్రి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల వివరాలు సక్రమంగా ఉంచాలి : ఏపీడీ

నాగాయలంక : ఈ ఆర్థిక సంవత్సరంలో చేసిన ఉపాధి పనుల వివరాలు సక్రమంగా ఉండాలని ఉపాధిపథకం ఏపీడీ హేమంతకుమారి ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి పథకం ద్వారా చేసిన పనులపై సమీక్షా సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఉపాధి పనులను చేపడుతుందన్నారు. వాటి లబ్ధిదారుల వివరాలను రికార్డులలో పొందుపర్చాలని ఆమె కోరారు. ఉపాధి కూలీలకు బ్యాంక్ లింకేజీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్, ఏపీవో తాతా ముత్యాలు, కార్యదర్శులు, టీఏలు భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు నిధుల కేటాయింపు

నాగాయలంక : మండలంలోని 22 పంచాయతీల్లో పలు సామాజిక వర్గాలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా రూ.7.70 కోట్ల రుణాలు ఇస్తున్నట్లు ఎంపి డీవో ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. బీసీలకు 95 యూనిట్లకు రూ.1.90 కోట్లు, కాపులకు 240 యూనిట్లకు రూ.4.80 కోట్లు, ఎస్సీలకు 47 యూనిట్లకు రూ.96.21 లక్షలు, ఎస్టీలకు 4 యూనిట్లకు 3.75 లక్షలు కేటాయించామన్నారు. రుణాల కోసం ఆయా సామాజిక వర్గాల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించాక లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూల తేదీలను ప్రకటిసా ్తమన్నారు.

నారుమడిని పరిశీలించిన డీడీ

వేకనూరు (అవనిగడ్డ రూరల్): జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు టి.మోహనరావు మండల పరిధి వేకనూరులోని మాదివాడ వెంకటేశ్వరరావు పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడిలో జింక్‌లోపం ఉన్నట్లైతే రెండు శాతం జింక్ సల్ఫేట్‌ను పిచికారి చేసుకోవాలన్నారు. నారు పొలంలో వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయన వెంట ఏఈ పి.శుభహారిక, ఎంపీఈవోలు బాలాజీ, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహాలకు బిల్లులు చెల్లించేదెన్నడో!

● గ్రామసభలో సర్పంచ్ ఆవేదన

అవనిగడ్డ : ఇందిరమ్మ గృహాలను నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు సక్రమంగా చెల్లించటం లేదని, ఇప్పటికే పలువురు లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించే దెప్పుడు...! వారి గృహాలను పూర్తి చేసుకునే దెన్నడో అని అవనిగడ్డ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్ అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన గ్రామ సభకు సర్పంచ్ అధ్యక్షత వహించారు. హౌసింగ్ ఏఈ కె.అయ్యప్పనాయుడు మాట్లాడుతున్న సమయంలో జోక్యం చేసుకున్న సర్పంచ్ మాట్లాడుతూ దాదాపు ఐదు సంవత్సరాల క్రితం లబ్ధిదారులు పక్కాగృహాలు నిర్మించుకున్నా వారికి చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్‌లోనే ఉండటంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై స్పందించిన ఏఈ మాట్లాడుతూ గతంలో నిర్మించిన ఇందిరమ్మ గృహాలకు ప్రీ ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఒక్కొక్క గృహానికి అదనంగా రూ.25 వేలు చొప్పున మంజూరు చేస్తామని, ఈ విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సమాధానమిచ్చారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద 62 మంది, పీఎంఏవై పథకం కింద 71 మందికి పక్కాగృహాలు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు, తహసీల్దార్ ఆసియానాయక్, పాల్గొన్నారు.


హౌసింగ్ ఏఈని ప్రశ్నిస్తున్న సర్పంచ్ పృథ్వీరాజ్

సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి మీభూమి'

అవనిగడ్డ : రెవెన్యూకు సంబంధించిన సమస్యల పరిష్కారానికు ప్రభుత్వం మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైన ఉందని తహసీల్దార్ ఆసియానాయక్ అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మీ ఇంటికి మీభూమి నిర్వహించారు. 30 మంది నుంచి అర్జీలను స్వీకరించారు. ఏడుగురు లబ్దిదారులకు పట్టాదారు పాసు పుస్తకాలను మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రూ.68.80 లక్షలతో 11 సీసీ రోడ్ల నిర్మాణం

లక్ష్మీపురం(చల్లపల్లి) : 2017-18 ఆర్థిక సంవత్సరంలో కన్వర్జెన్సీ నిధులతో 11 సిమెంటు రహదారులను నిర్మించనున్నట్లు లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, కార్యదర్శి సుకుమార్‌లు తెలిపారు. 14వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి పథకం నిధులు రూ.68.80 లక్షలతో ఈ రహదారులను నిర్మించనున్నామని, ఈమేరకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో 11 సీసీ రహదారులు నిర్మించేందుకు తీర్మా నించగా, అధికారుల నుంచి మంజూరు ఉత్తర్వులు వచ్చినట్లు వివరించారు.

అర్హులందరికీ గృహాల మంజూరు

మేళ్లమర్తిలంక (మోపిదేవి): బలహీన వర్గాలకు చెందిన అర్హులైన నిరుపేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేయటమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో జె.స్వర్ణభారతి చెప్పారు. గృహ నిర్మాణ అవగాహన సదస్సులు మంగళవారం మండలంలోని మేళ్లమర్తి లంక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిం చారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం నిర్వ హించిన ప్రజాసాధికారిత సర్వేలో భాగంగా మేళ్లమ ర్తిలంక గ్రామంలో పూరిగుడిసెలు, ఏవిధమైన గృహాలు లేనివారు 126 మంది ఉన్నట్లు నమో దయ్యిందన్నారు. వీరు దరఖాస్తు చేసుకున్నట్లైతే పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి పక్కా గృహాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. సద స్సులో గృహ నిర్మాణశాఖ ఏఈ వి.భాస్కరరావు, ఈవోఆర్డీ దిలీప్‌కుమార్ పంచాయతీ కార్యదర్శి కె.రా మకోటేశ్వరరావు, గ్రామస్థులు ఉన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో స్వర్ణభారతి

సమస్యలను అర్జీ రూపంలో అందజేయండి

ఉత్తరచిరువోలులంక (మోపిదేవి): రెవెన్యూ, భూముల సంబంధిత సమ స్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న మీ ఇంటికి మీభూమి కార్యక్రమంలో రైతులు అర్జీ రూపంలో సమస్యలు అందించి పరిష్కారం పొందాల్సిందిగా తహసీల్దార్ జె.విమలకుమారి విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఉత్తరచిరువోలులంకలో మంగ ళవారం ఉదయం మీ ఇంటికి మీభూమి రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సద స్సులో భాగంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ పరంగా రైతులు ఎక్కువగా భూములకు సంబంధించి హెచ్చుతగ్గులు నమోదు కావటం, అడంగ ల్‌లో పేర్లు తప్పులు పడటం వంటి సమస్యలతో దీర్ఘకాలంగా ఇబ్బందులు పడు తున్నారన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలన్నారు. రైతుల నుంచి వచ్చిన 200 అర్జీలు వచ్చాయన్నారు.

సర్పంచ్ బొంతు లెనిన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపీడీవో జె.స్వర్ణ భారతి, ఈవోపీఆర్డీ దిలీప్‌కుమార్, ఆర్ఐ పి.శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షుడు నడకుదుటి జనార్ధనరావు, బీసీ సెల్ నాయకులు నడకుదుటి జగదీష్, తదితరులు ఉన్నారు.


పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

కలుపు నివారణకు
ప్రత్యేక దృష్టి సారించాలి

వెంకటాపురం (మోపిదేవి): ఖరీఫ్ సీజన్‌లో వరి పంటలో వెదసాగు విధానం చేపట్టిన రైతులు కలుపు నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే ఆశించిన దిగుబడులు సాధించగలుగుతా రని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు చెప్పారు. ఆచార్య ఎన్‌జీ.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, బాపట్ల వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా మండలంలోని వెంకటాపురం విచ్చేశారు. గ్రామంలో వెదసాగు విధానంసాగు చేపట్టి వరి పొలాలను సందర్శించి కలుపు నివారణపై రైతులకు పలు సూచనలు చేశారు. వెదసాగు విధానంలో కలుపు యాజమాన్యం పట్టించటం ఎంతో ప్రధానమైనదని, 15 రోజులకొక పర్యాయం, 21 రోజులకు రెండవ విడత వెదసాగులో కలుపు నివారణ మందును పిచికారి చేయాలన్నారు. నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, భూసార పరీక్షలకనుగుణంగా పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొందుతారని విద్యార్థులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మల్లిక్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా పైప్‌లైన్ పనులు

పాగోలు(చల్లపల్లి) : పాగోలు దళితవాడలో 14వ ఆర్థిక సంఘం నిధులతో పైప్‌లైను విస్తరణ పనులు జరుగు తున్నాయి. రూ.రెండు లక్షల అంచనా వ్యయంతో మూడు అం తర్గత రహదారుల్లో 480 మీటర్ల పొడవునా పైప్‌లైను విస్తరణ చేపట్టేందుకు నిర్ణయించగా, మంగళవారం ఆయా పనులను సర్పంచ్ పైడిపాముల వెంకటేశ్వరరావు, కార్యదర్శి సాంబశివ రావులు పర్యవేక్షించారు. గ్రామంలోని ప్రతి వీధికి తాగునీటి సర ఫరాకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అయ్యంకి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ వెంకటేశ్వరరావు

మొక్కలు నాటే కార్యక్రమం పరిశీలన

అవనిగడ్డ రూరల్ : మండల పరిధిలోని బందలాయి చెరువు వద్ద ఉపాధి కూలీలు నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీపీ బి.కనకదుర్గ మంగళవారం పరిశీలిం చారు. ఉపాధి పథకం అధికారులు సూచించిన విధంగా మొక్కలు నాటాలని కోరారు. ప్రధాన రహదారి వెంబడి ఆహ్లాదకర వాతావరణం నెలకొనటానికి ఉపాధి కూలీలు కృషి చేయాలని తెలిపారు.

ఉపాధ్యాయుల టెలీకాన్ఫరెన్స్ వాయిదా

కోడూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపా ధ్యాయులకు బుధ, గురు, శుక్రవారాల్లో ఎమ్మార్సీ కార్యాలయంలో జరగ వలసిన టెలీకాన్ఫరెన్స్‌ను వాయిదా వేసినట్లు ఎంఈవో టి.వి.ఎం.రామ దాసు మంగళవారం తెలిపారు. జిల్లా ఉన్నత విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు, ఉపాధ్యాయుల బదిలీలను పురస్కరించుకుని జరగా ల్సిన టెలీకాన్ఫరెన్స్‌ను వాయిదా వేసినట్లు తెలిపారు.

చిట్టూర్పులో రెవెన్యూ సదస్సు

చిట్టూర్పు (ఘంటసాల): చిట్టూర్పు గ్రామ పంచాయతీ కార్యా లయం వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. తహసీల్దార్ కె.శి వరామకృష్ణారావు మాట్లాడుతూ రెవెన్యూ, భూముల సమస్యల పరి ష్కారం నిమిత్తం సదస్సులు నిర్వహిస్తున్నామని, తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలన్నారు. భూయాజమాన్య హక్కు పత్రాల్లో సర్వే నెంబర్లు, పేర్లలో మార్పులు, చేర్పులు తదితర సమస్యలను పరి ష్కరించుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. అనంతరం రైతులు భూమికి సంబంధించిన సమస్యల అర్జీలను రెవెన్యూ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్రగడ్డ నాగలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యుడు గూడపాటి రాంబాబు, ఆర్ఐ హిమబిందు, వీఆర్వో దగాని జ్యోతి, రైతులు పాల్గొన్నారు.



ఆలయాల్లో ప్రత్యేక పూజలు

చంద్రగ్రహణం పురస్కరించుకుని సోమవారం మండలంలోని పలు దేవాలయాలు మూసివేయగా, మంగళవారం ఉదయం 11 గంటలకు ఆలయాలు తెరిచారు. తొలుత ఆలయాలను సంప్రోక్షణ చేశారు. కోడూరులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, హంసలదీవి గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, మాచవరం గ్రామంలోని తుంగపల్లెమ్మ, విశ్వనాథపల్లిలోని అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయాలతోపాటు పలు ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. - కోడూరు


అగ్నిప్రమాద బాధితులకు సాయమందిస్తున్న శ్యామ్‌కిషోర్‌నాయుడు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

లంకపల్లి (ఘంటసాల): లంకపల్లిలో గత రెండురోజుల క్రితం జరి గిన అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్ధం కాగా, మంగళవారం బాధితులను పరామర్శించిన నేతలు ఆర్థిక సాయమందించారు. అవనిగడ్డకు చెందిన శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తోట శ్యామ్‌కిషోర్‌నాయుడు బాధి తుడు కైతేపల్లి కోటేషు, దేవదాసులకు రూ.2 వేల నగదు, 25 కేజీల బియ్యం, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కైతే పల్లి దాస్, గ్రామ ప్రముఖులు దిరిశం వెంకట్రావ్, పరిశె చలపతి, నలు కుర్తి సురేష్, చిన్నం దానియేల్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల సాయం

అగ్నిప్రమాద బాధితులకు వైసీపీ నేతలు సాయమందించారు. అవ నిగడ్డ నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ సింహాద్రి రమేష్‌బాబు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3500 సాయమందించారు.



● డీ నోటిపై .. ట్రబుల్స్

● అటవీ భూముల డీనోటిపై చేయటంలో కేంద్రం తాత్సారం
● 5116 హెక్టార్ల డీ నోటిఫైకి ప్రతిపాదనలు
● వన, జల సంరక్షణా చర్యలకు ప్రతిబంధకం
● నగరం వనం ఏర్పాటులో అంతులేని తాత్సారం

వనంపై.. మౌనం!

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అటవీ భూముల డీ నోటిఫికేషన్ విషయంలో కేంద్రం నుంచి అంతులేని జాప్యం జరుగుతోంది. డీ నోటిఫికేషన్ జాబితాలో ఉన్న అటవీ భూములపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవటంతో వాటిలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. రాజధాని ప్రాంత అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అటవీ భూములను ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. ఇందుకనుగుణంగా అప్పటి కలెక్టర్లకు అటవీ భూములను గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించింది. రాజధాని ప్రాంతంలోని కృష్ణాజిల్లాలో 30 వేల అటవీ భూములను గుర్తించటం జరిగింది. రాజధాని ప్రాంత అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని డీ నోటిఫికేషన్ చేస్తున్న నేపథ్యంలో, వీటి వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యతలను ఆ తర్వాత సీఆర్‌డీఏ పరిధిలోకి తీసుకు రావటం జరిగింది. సీఆర్‌డీఏ చేతికి వెళ్లాక రాజధాని ప్రాంతం పరిధిలో కృష్ణాజిల్లాలో ఉన్న 5116 హెక్టార్ల అటవీ భూములను అవసర ప్రాతిపదికన గుర్తించటం జరిగింది. వీటికి సంబంధించి డీ నోటిఫై చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి పంపించటం జరిగింది. ఈ భూమలకు డీ నోటిఫై చేస్తే ప్రతిగా వేరే ప్రాంతాలలో అడవుల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వం తెలిపింది. కేంద్రానికి దీనికి సంబంధించిన ప్రతిపాదనలు వెళ్లిన తర్వాత అనేక కొర్రీలు వేయటం జరిగింది. జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) విధానంలో ఫొటోలు తీసి పంపించాలని కూడా కేంద్రం కోరింది. జీఐఎస్ విధానంలో కూడా మ్యాపింగ్ చేసి కేంద్రానికి పంపించటం జరిగింది. ఇది జరిగి దాదాపు అర్థ సంవత్సర కాలం పైగానే గడుస్తోంది. ఇప్పటివరకు కేంద్రం నుంచి ఎలాంటి సమాచారం లేదు. ఇటీవలి కాలంలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉందన్న వాదనలను కేంద్రం వినిపిస్తోంది. వాస్తవానికి అటవీ విస్తీర్ణం తక్కువగానే ఉంది. అయినప్పటికీ ప్రత్యామ్నాయంగా అడవుల పెంపకానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. దాదాపుగా ఏడాదిన్నరకాలంగా అటవీ భూముల డీ నోటిఫైపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోవటం లేదు. అటవీశాఖ అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేయలేకపోతోంది. ప్రతిపాదిత భూములలో వన పెంపకం చేపట్టలేకపోతోంది. దీంతో పాటు నీటి సంరక్షణ చర్యలను కూడా చేపట్టలేకపోతోంది. నీటి సంరక్షణ చర్యల కింద చెక్ డ్యామ్‌లను నిర్మించటం.. నీటిని నిల్వ చేయటం వంటి చర్యలు చేపడతారు. డీ నోటిఫై ప్రతిపాదిత భూములలో ఉండగా.. వీటిని ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతోంది.

నగర వనం.. తాత్సారం

రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో నగర వనాలు రూపుదిద్దుకున్నా.. కృష్ణాజిల్లాలో ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు లేవు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నగరవనాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్రం ఆర్థిక మద్దతు ఇస్తుంది. కృష్ణాజిల్లాలో విజయవాడ శివారును ఉన్న కొత్తూరు తాడేపల్లిని నగర వనంగా అభివృద్ధి చేయాలని అటవీ శాఖ నిర్ణయించింది. రూ.2 కోట్ల వ్యయంతో వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటపరికరాలు వంటివి ఏర్పాటు చేసి ఓ పిక్నిక్ స్పాట్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. అయితే ఆ తర్వాత అప్పటి కలెక్టర్ బాబు దీనిని అద్వితీయంగా అభివృద్ధి చేస్తామంటూ ఈ ప్రాజెక్టును తన అధీనంలోకి తీసుకున్నారు. భారీ డిజైన్లు చేయించారు. ముందు రూ.8 కోట్లతో అభివృద్ధి చేయిస్తామన్నారు. ఆ తర్వాత రూ.20 కోట్లకు దీని వ్యయం పెంచారు. డిజైన్లు తప్పితే ఆచరణలో ఒక్క పని కూడా పూర్తి కాలేదు. దీంతో కృష్ణా జిల్లా నగర వనం విషయంలో వెనుకపడాల్సి వచ్చింది. ప్రస్తుత కలెక్టర్ లక్ష్మీకాంతం దీనిపై జోక్యం చేసుకోకుండా.. అటవీశాఖాధికారులనే అభివృద్ధి చేయాల్సిందిగా సూచించటం జరిగింది. దీంతో అటవీ శాఖ అధికారులు తక్షణం రంగంలోకి దిగారు. వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటపరికరాలు, ఫెన్సింగ్ వంటి ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నారు.

జాతీయ స్థాయిలో ఏఎన్‌యూకి 25వ ర్యాంకు

● విద్యార్థి అభివృద్ధి విభాగంలో 7..



ఏఎన్‌యూ: విద్య, విషయక, పరిశోధన, మౌలిక వసతుల విషయంలో రాజధాని వర్సిటీగా కీర్తిగడించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి మరొకసారి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు లభించినట్లు వైస్‌చాన్సలర్ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్‌లు తెలిపారు. 2017 సంవత్సరానికి దేశంలోని వర్సిటీలకు అవుట్‌లుక్ డ్రస్టియూనివర్సిటీ సర్వే ర్యాంకులను ప్రకటించింది. దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలను సర్వే చేసి, 30 వర్సిటీలను అత్యున్నత వర్సిటీలుగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో ఏఎన్‌యూకి 25వ ర్యాంకు, విద్యార్థి అభివృద్ధి విభాగంలో 7వ ర్యాంకు లభించింది. సర్వే ప్రముఖంగా విశ్వ విద్యాలయాల్లో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థి సంక్షేమం, ఉద్యోగ మేళ తదితర ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు ప్రకటించారు. అత్యున్నత యూనివర్సిటీల జాబితాలో ఏఎన్‌యూకి చోటు దక్కడంపై వర్సిటీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

మరో కలికితురాయి..

● రూ.4,640 కోట్లు- 8 వేల ఉద్యోగాలు.. ● విద్య, వైద్యరంగాల్లో ఉన్నత లక్ష్యాలతో బీఆర్ షెట్టి మెడిసిటీ
● పిచ్చుకలపాలెం- దొండపాడు మధ్య రేపు శంకుస్థాపన ● ముఖ్యమంత్రి చంద్రబాబుచే పునాది కార్యక్రమం
● ఏర్పాట్లు చేస్తున్న షెట్టి యాజమాన్యం, సీఆర్డీయే అధికారులు

ఆంధ్రజ్యోతి, అమరావతి/తుళ్లూరు: రాజధానికి మరో కలికితురాయిగా నిలవనున్న బీఆర్ షెట్టి మెడిసిటీ హెల్త్‌కేర్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు గురువారం ఉదయం అమరావతిలోని పిచ్చుకలపాలెం- దొండపాడుల మధ్య శంకుస్థాపన జరగనుంది. ఈ 2 గ్రామాలకు చేరువలో రాష్ట్ర ప్రభుత్వం ఎకరం రూ.50 లక్షల ధరకు కేటాయించిన 100 ఎకరాల్లో ఏర్పాటవనున్న ఈ ప్రతిష్టాత్మక విద్య, వైద్యకేంద్ర నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టనున్నారు. గల్ఫ్‌లోని అబుదబి కేంద్రంగా కలిగిన ఈ సంస్థల అధినేత బి.ఆర్.షెట్టి సహా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రము ఖులు హాజరవనున్న ఈ కార్యక్రమానికి ఆ సంస్థ యాజమాన్యంతోపాటు సీఆర్డీయే విస్తృత సన్నాహాలు చేస్తున్నాయి.

సుమారు రూ.4,640 కోట్ల అంచనా వ్యయంతో దశలవారీగా అభివృద్ధి పరచనున్న బీఆర్ షెట్టి మెడిసిటీ ఓ పక్క వైద్యవిద్యను అందజేస్తూనే మరొకపక్క వైద్య కళాశాలకు అనుబంధంగా ఏర్పాటు చేయబోయే అంతర్జాతీయస్థాయి ఆస్పత్రి ద్వారా రాజధాని వాసుల తోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వారికి అత్యధునాతన వైద్యాన్ని అందుబాటులోకి తేనుంది. పైగా.. వివిధ వ్యాధులకు సంబంధించి విస్తృత పరిశోధనలు జరపడం ద్వారా ఉత్తమస్థాయి పరిశోధనా కేంద్రంగా కూడా నిలవనుంది. కేవలం వైద్యవిద్యకే పరిమితం కాకుండా అనుబంధ విభాగాలపైనా దృష్టిని కేంద్రీకరించడం ద్వారా చక్కటి సమగ్ర వైద్య, విద్యాకేంద్రంగా రూపుదిద్దుకోనుంది. అనుబంధ ఆస్పత్రి, అవసరమైన ఇతర విభాగాలకు కావలసిన భవనాలను సాధ్యమైనంత త్వరగా (సుమారు రెండేళ్లలోపు) పూర్తి చేసి, 2019 విద్యా సంవత్సరం నుంచి వైద్యకళాశాలను ప్రారంభించేందుకు యాజమాన్యం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిసింది.

ఇందులో పనిచేసే ఉద్యోగుల సంఖ్య తొలి ఏళ్లల్లో వందల్లోనే ఉన్నా, క్రమంగా పెరుగుతూ దాదాపు 8,000కు చేరనుంది. ఆ సమయానికి ఈ సంస్థలో వైద్యవిద్యను, ఇతర అనుబంధ కోర్సులను అభ్యసించే వారి సంఖ్య కూడా వేలల్లోకి చేరి, దీనిని రాష్ట్రంలోని ప్రఖ్యాత సంస్థల్లో ఒకటిగా చేయనుంది. ఈమేరకు ఈ ఏడాది మొదట్లో ఈ సంస్థకు, సీఆర్డీయేకు మధ్య ఒప్పందం కుదిరింది. దీనిని తూచా తప్పకుండా పాటించేందుకు సీఆర్డీయే, రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో బీఆర్ షెట్టి యాజమాన్యం ఉద్యుక్తమవుతోంది.


ఫొటో ఎగ్జిబిషన్

నమూనాల ప్రదర్శన..

పిచ్చుకలపాలెం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు జరగనున్న శంకుస్థాపనోత్సవానికి రాజధాని, పరిసర ప్రాంతాల నుంచి సుమారు 5,000 మంది వరకూ హాజరు కావొచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. వీరికి ఎటువంటి అసౌకర్యం కలుగని రీతిలో బీఆర్ షెట్టి మేనేజ్‌మెంట్, సీఆర్డీయే చర్యలు తీసుకుంటున్నాయి. ఈ సందర్భంగా బహిరంగసభా ప్రాంగణం వద్ద సీఆర్డీయే అమరావతి నిర్మాణంలో ఇప్పటి వరకూ చోటు చేసుకున్న ప్రధాన ఘట్టాలకు సంబంధించిన ఛాయాచిత్రాలతో ప్రదర్శన ఏర్పాటు చేస్తోంది. అంతే కాకుండా రాజధానిలో ప్రప్రథమంగా తరగతులు ప్రారంభించిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, అమరావతికి ముంపు బెడదను నివారించేందుకు తలపెట్టిన కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం, త్వరలో సింగపూర్ కన్సార్షియం పనులు మొదలుపెట్టబోతున్న రాజధాని స్టార్టప్ ఏరియాకు చెందిన 3డీ నమూనాలను కూడా ప్రదర్శించేందుకు సన్నాహాలు జరుపుతోంది.

ఏర్పాట్ల పరిశీలన.

శంకుస్థాపన ఏర్పాట్లను అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సీఎం చంద్రబాబు రోడ్డు మార్గాన కార్యక్రమం జరిగే ప్రదేశానికి చేరుకుంటారని అధికార వర్గాలు ప్రకటించాయి. అందుకు తగ్గట్టుగా పోలీసులు బందోబస్తుపై దృష్టిపెట్టారు. విద్యార్థులు, రైతులు కలిపి 5 వేలమంది కార్యక్రమానికి హాజరవుతారని అంచనా వేసి అందుకు తగిన ఏరాఎట్లు చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో వాటర్‌ప్రూఫ్ టెంట్లు వేయిస్తున్నారు. మంగళవారం రూరల్ ఎస్పీ అప్పలనాయుడు శంకుస్థాపన ప్రదేశాన్ని పరిశీలించారు. జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ సహా పలువురు ఉన్నతాధికారులు మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు.



వర్షం పడుతుండగా టెంటులో ఉండి పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు





మహామండపం ఎదురుగా వంటశాలకు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం

ప్రక్షాళన!

- ఈశాన్యంలో మంట పెట్టొద్దు..
- భక్తుల దర్శనం టికెట్ రూ.200కు తగ్గించాల్సిందే
- భక్తులకు సౌకర్యాల పెంపుపై దృష్టి
- నేడు దుర్గగుడి ట్రస్ట్‌బోర్డు సమావేశం
- 17 అంశాలపై జరగనున్న చర్చ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

దుర్గామల్లేశ్వర దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఆలయ పాలనపై దృష్టిపెట్టారు. దుబారా తగ్గించాలని నిర్ణయించుకున్నారు. గతంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు చేసిన తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఒక వేళ దేవస్థానంలో భోజనం చేయాలంటే సామాన్య భక్తులవలె తాము కూడా క్యూలో వెళ్లి అందరి సరసన భోజనానికి కూర్చుని ఆర్శంగా నిలవాలని యోచిస్తున్నారు. దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు బాధ్యతలు స్వీకరించాక మొదటి అధికారిక సమావేశం బుధవారం జరగనుంది. ఈ సమావేశంలో ముఖ్యఅంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు సమా చారం. ఆలయట్రస్ట్ బోర్డు సభ్యులకు ఇప్పటికే దేవస్థానం అధికారులు సమా వేశంలో చర్చించనున్న 17 అంశాలతో అజెండాను పంపించారు. వీటిపై చర్చించే అవకాశం ఉంది.

● ఇటీవల దేవస్థానం భక్తులకు వడ్డించే భోజనంలో సాంబారు ఎత్తివేసి రసం పెట్టడం వల్ల భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భక్తులకు వడ్డించే భోజనంలో అదనంగా ఇంకొక కూరను వడ్డించాలని కూడా అనుకుని ప్రయోగం చేసి వ్యయం ఎక్కువవుతుందని ఆ ప్రయత్నాన్ని విరమి ంచారు. దేవస్థాన అన్నదాన కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే రూ.42 కోట్ల మూలనిధి ఉండడంతో పాటు అన్న ప్రసాద వితరణకు చాలామంది దాతలు విరాళాలు ఇస్తున్న దృష్ట్యా ఉన్నంతలో కనీసం ఒక కూర, చెట్నీ, పప్పు, సాంబారు, మజ్జిగతో భోజనం పెట్టాల ని సూచిస్తున్నారు. దీనిపై సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

● అమ్మవారి ఆలయం విశిష్టత ప్రపంచవ్యాప్తంగా కూడా తెలిసిందే. అయితే ఇతర కొన్ని ఆలయాలకు సంబంధించి పోస్టల్ స్టాంపులను విడుదల చేశారు. అదే తరహాలో దుర్గమ్మకు కూడా పోస్టల్ స్టాంపును విడుదల చేయించేందుకు ప్రయత్నాలు చేయాలని అధికారులు ప్రతిపాదించారు.


● దసరా ఉత్సవాలకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగం రూపొందించిన వ్యయం అంచనాలు, కాలెండర్లు, ఫోటోల ముద్రణ, ఫెస్టివల్ విభాగంలో స్టేషనరీ కొనుగోలు ఇతరత్రా కొన్ని అంశాలను అజండాలో ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది. అజండాలో లేని అంశాలను టేబుల్ ఐటమ్ గా ప్రస్తావనకు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.



● అమ్మవారి ప్రత్యేక దర్శనానికి ప్రస్తుతం రూ.300 రుసుం తీసుకుంటున్నారు. ఇంత రుసుం పెట్టి సామాన్య, మధ్యతరగతి భక్తులు ప్రత్యేక దర్శనానికి వెళ్లే అవకాశం ఉండదు. కుటుంబ సభ్యులు అందరు కలిసి దర్శనానికి వెళితే భారీగా వ్యయమయ్యే అవకాశం ఉన్నందున రుసుంను తగ్గించాలని ట్రస్ట్‌బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది, బుధవారం నాటి ట్రస్ట్‌బోర్డు సమావేశంలో టికెట్‌ను రూ. 200 చేయాలని తీర్మానం చేయాలని అనుకున్నట్లు సమాచారం.

● వన్‌టౌన్ పాడివీధిలో దేవస్థానానికి చెందిన సి.వి.రెడ్డి చారిటీస్ స్థలంలో భక్తులు వేచి ఉండేందుకు షెడ్లను నిర్మించారు. ఈ షెడ్ల వల్ల ఉపయోగం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోట్లాది విలువ చేసే స్థలంలో కేవలం షెడ్లను నిర్మించడం వల్ల దేవస్థానం పరువు పోతుందన్న అభిప్రాయంగా ఉంది. ఇక్కడ కనీసం ఐదు అంతస్థుల భవనాన్ని నిర్మించి భక్తులకు సౌకర్యం కల్పించవచ్చునని చెబుతున్నారు. దీనిపై కూడా ట్రష్టబోర్డు చర్చించినట్లుగా తెలుస్తోంది.

సివి రెడ్డి చారిటీస్ స్థలంలో షెడ్లు



ఈశాన్యంలో పోటు...

అమ్మవారి ప్రసాదాలను తయారు చేసేందుకు దేవస్థానం అధికారులు మహామండపం వద్ద ఈశాన్య మూలలో పోటు (వంటశాల)ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయమై బోర్డు సభ్యులు దేవస్థానం జ్యోతిష్యుడిని సంప్రదించగా ఈశాన్యంలో మంటపెడితే నష్టం జరుగుతుందని వాస్తు చెబుతుంది కదా? అని జ్యోతిష్యుడిని ప్రశ్నించినట్లుగా తెలిసింది. ఈశాన్యాన పోటును నిర్మించాలని చెప్పలేదని, తాను సలహా ఇవ్వలేదని, గుడిలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో కూడా తనను సంప్రదించకుండానే చర్యలు తీసుకున్నారని ఆయన సమాధానమిచ్చినట్లు సమాచారం. ఈశాన్యంలో తాను వంటశాలను ఏర్పాటు చేయాలని సూచించలేదని రాసి ఇవ్వాలని కూడా జ్యోతిష్యుడిని కోరినట్లు సమాచారం. ఇటీవల దేవస్థానానికి జ్యోతిష్య సలహాదారుని నియమించారు, ఆయనకు నెలకు రూ.45 వేలు వేతనాన్ని దేవస్థానం చెల్లిస్తోంది. ప్రత్యేకంగా గది, సిబ్బంది, కారు వంటి సౌకర్యాలు కూడా కల్పించారు. దుర్గగుడిలో వేద పండితులు, సీనియర్ అర్చకులు చాలామందికి శాస్త్ర జ్ఞానం తెలిసి ఉంటుంది. ఆలయానికి స్తపతి కూడా ఉంటారు. వారి నుంచి సలహాలు తీసుకునే బదులు భారీ వేతనం ఇచ్చి జ్యోతిష్యుని నిమమించుకోవడం అవసరమా అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కోర్టు ద్వారానే న్యాయ పోరాటం

- హైకోర్టుపై నమ్మకం పెరిగింది..
- అయేషా తల్లి సంషాద్ బేగం

తెనాలి : విజయవాడలో హత్యకు గురైన అయేషామీరా కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టినా, సిట్ జరిపినా, మరే సంస్థ చేసినా హైకోర్టుకు లోబడే జరగాలని అయేషా తల్లి సంషాద్ బేగం అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే తమకు న్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టులో తాము వేసిన రిట్‌పై మంగళవారం విచారణకు హాజరై రాత్రి తెనాలి చేరుకున్న ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. సిట్ బృందంలో ఎవరుంటారనే పేర్లు జీవోలో చూపకపోవటంపై న్యాయవాది అభ్యంతరం తెలిపారని తెలిపారు. ప్రభుత్వం తరపు న్యాయవాది దీనికోసం మూడువారాలు గడువు కోరినా సమయం ఇవ్వకుండా రెండో రోజునే(గురువారం) ఆ వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆదేశించటం చూస్తే, తమకు హైకోర్టుపై చాలా నమ్మకం కలిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కూడా తమకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తోందని, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారికూడా సిట్‌లో విజయవాడ కమిషనర్ గౌతమ్‌సవాంగ్‌ను తప్పించాలని కోరడంపై కృతజతలు తెలిపారు. తాముకూడా విజయవాడ సీపీని దర్యాప్తు బాధ్యతల నుంచి తప్పించాలని కోరుతున్నామన్నారు. దర్యాప్తు చేపట్టే విషయంలో తాముకూడా న్యాయ సలహాలు కోరామన్నారు. ప్రభుత్వం మా విన్నపాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తమ అభ్యర్థనకు విరుద్ధంగా స్థానికులకు ప్రాధాన్యం ఇస్తే కోర్టు ద్వారానే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

ఏఎన్‌యూలో ఫిల్మ్ అండ్ టీవీ ఇనిస్టిట్యూట్ తరగతులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఫిల్మ్ అండ్ టీవీ ఇన్‌స్టిట్యూట్ తరగతులు జరుగుతాయని వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ తెలిపారు. అమరావతిలో ఫిల్మ్ అండ్ టీవీ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే జీవో నెంబర్ 84ను విడుదల చేసిందన్నారు. వర్సిటీ ప్రాంగణంలో ఈ సంస్థకు సంబంధించిన తరగతులు, కోర్సులు ప్రారంభమైతే, విద్యార్థులకు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని తెలిపారు. ఇనిస్టిట్యూట్ ఏర్పాటు తదితర అంశాలపై క్షుణంగా పరిశీలించేందుకు ప్రభుత్వం కమిటీని నియమించిందని తెలిపారు.

విదేశీ వైద్య బృందం పర్యటన



వైద్యాధికారులతో విదేశీ వైద్య బృందం

పెదనందిపాడు: పెదనందిపాడు, నాగులపాడు గ్రామాల్లో మంగళవారం ఆస్ట్రేలియా జార్జ్, లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇన్‌స్టిట్యూట్ వైద్యబృందం పర్యటించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులకు అందిస్తున్న వివరాలను వైద్యాధికారిని, వసతుల గురించి ఎంపీపీ ముద్దన నగరాజకుమారిని అడిగి తెలుసుకున్నారు. నాగులపాడులోని సబ్‌సెంటర్‌ను పరిశీలించి ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు ఎలా సేవలు అందిస్తున్నారు, గర్భిణులకు షుగర్, బీపీ లాంటివి ఉన్నాయేమోనని ఆరా తీశారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాబిన్, జైన్, షోబినాగార్జున్, వైద్యాధికారులు ప్రవీణ్, కిషోర్, ప్రాజెక్ట్ మేనేజర్ అమర్, సూపర్‌వైజర్ గంగరాజు బాలరాజు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముద్దన రాఘవయ్య, సీహెచ్‌వో రమణానంద, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వ్యవస్థలపై సమాలోచన

- నిర్మాణం కానున్న అసెంబ్లీ, హైకోర్టుల్లో సురక్షిత అగ్నిమాపక వ్యవస్థ
- భద్రతా ఏర్పాట్లు, నిర్మాణ మెలకువలపై నిపుణులతో సంప్రదింపులు

ఆంధ్రజ్యోతి, అమరావతి : రాజధానిలోని పరిపాలన, న్యాయనగరాల్లో భాగంగా నిర్మించనున్న అసెంబ్లీ, హైకోర్టుల్లో ఏర్పాటు చేయాల్సిన అత్యాధునిక అగ్నిమాపక వ్యవస్థలపై సీఆర్డీయే ఉన్నతాధికారులు నిపుణులతో సంప్రదింపులు జరిపారు. విజయవాడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఈ సమావేశం జరిపింది. అమరావతికే వన్నె తెచ్చే విధంగా ఐకానిక్ బిల్డింగులుగా అసెంబ్లీ, హైకోర్టు భవనాలు రూపుదిద్దుకోవాలన్న సీఎం చంద్రబాబునాయుడి ఆకాంక్షల మేరకు, సుదీర్ఘ కసరత్తు అనంతరం కొద్ది వారాల క్రితమే వాటి డిజైన్లు సిద్ధమైన విషయం తెలిసిందే. కృష్ణాతీరంలో లభించిన ప్రపంచ ప్రసిద్ధ కోహినూర్ వజ్రాకృతిలో అసెంబ్లీ, ఈ ప్రాంతంలో పరిఢవిల్లిన బౌద్ధమతాన్ని స్ఫురింపజేసేలా బౌద్ధ స్థూపాకారంలో హైకోర్టులను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతీ విదితమే. కొన్ని నెలలపాటు సాగిన డిజైన్ల ఖరారు ప్రక్రియ ఎట్టకేలకు ఒక కొలిక్కి రావడంతో ఈ 2 ప్రతిష్టాత్మక నిర్మాణాలకు సంబంధించిన తదనంతర చర్యల్లో భాగంగా సీఆర్డీయే వాటిల్లో భద్రతాపరమైన వ్యవస్థలను నెలకొల్పడంపై దృష్టి సారించింది. ఈ భవనాల్లో అత్యుత్తమమైన, అత్యంత సురక్షితమైన, ప్రపంచస్థాయి అగ్నినిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఆ రంగంలో పేరొందిన నిపుణులతో సవివరంగా చర్చించింది. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఈ భవంతుల్లో అగ్నిప్రమాదాలు జరగరాదన్న అభిప్రాయంతో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యధునాతన అగ్నిమాపక వ్యవస్థల గురించి ఈ సమావేశంలో నిపుణులు సీఆర్డీయేకు వివరించినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ రంగంపై విస్తృత అధ్యయనం జరిపిన సీఆర్డీయే ఉన్నతాధికారులతో వారు జరిపిన సంప్రదింపులు ఫలవంతంగా జరిగాయని సమాచారం. ఇటువంటి మరిన్ని సమావేశాలను భవిష్యత్తులో నిర్వహించడం ద్వారా ప్రమా దాలకు ఏమాత్రం ఆస్కారమివ్వని ఫైర్‌ఫైటింగ్ వ్యవస్థలను అసెంబ్లీ, హైకోర్టుల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. రాజధానిలో ప్రధానంగా తొట్టతొలుత నిర్మాణం జరుపుకోనున్న పరిపాలన, న్యాయనగరాలు ఇతరాలకు సంబంధించిన భద్రతా వ్యవస్థలు ఏవిధంగా ఉండాలన్న దానిపై కూడా సీఆర్డీయే అధికారులు సంబంధిత నిపుణులతో మరో సమావేశంలో విపులంగా చర్చించినట్లు సమాచారం. వచ్చే నెలాఖరు నుంచి ప్రారంభం కానున్న అడ్మినిస్ట్రేటివ్, జస్టిస్ సిటీలతోపాటు ఇతర నిర్మాణాలు ప్రపంచస్థాయి నాణ్యతా ప్రమా ణాలతో, నిర్దేశించిన కాలవ్యవధిలోగా పూర్తవ్వాలంటే అవలంబి ంచదగిన నిర్మాణ రీతులపై కూడా సీఆర్డీయే ఇంకొక సమావేశాన్ని నిర్వహించింది. దేశంలోని పేరొందిన నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సీఆర్డీయేలోని సంబంధిత అధికారులు పాల్గొన్న ఈ భేటీలో అత్యధునాతన నిర్మాణ విధానాల గురించి చర్చించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

సోలార్ పంపు సెట్ల పంపిణీలో ముందంజ

విజయవాడ: వ్యవసాయ రంగానికి సోలార్ పంపు సెట్ల మంజూరులో రాష్ట్రంలో జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సోలార్ పంపు సెట్లపై రైతులకు అవగాహన కల్పించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్టీఆర్ జలసిరి పథకంలో మంజూరైన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు డ్వామా సంస్థచే బోర్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు సంబధించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజగోపాల్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఎన్.వెంకటేశ్వరరావు, నెడ్ క్యాప్ జీఎం శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి ప్రత్తిపాటి, కలెక్టర్

గవర్నర్ నరసింహన్‌కు ఘనస్వాగతం

ఎయిర్‌పోర్టు(గన్నవరం) : తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్‌కు గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. విజయవాడలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ఎయిరిండియా విమానంలో ఇక్కడికి విచ్చేశారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, సీపీ గౌతమ్ సవాంగ్, డీసీపీ గజరావ్ భూపాల్, ఏసీపీ రాజీవ్ కుమార్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ వెళ్లారు.

విజృంభిస్తున్న వ్యాధులు..!

- **ప్రభుత్వాసుపత్రిలో 42 మలేరియా, 6 డెంగ్యూ కేసులు**
- **నిర్మూలనకు యుద్ధం ప్రకటించిన జిల్లా యంత్రాంగం**
- **దోమల నిర్మూలన, పారిశుధ్య పరిస్థితులు మెరుగుకు చర్యలు**
- **రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు**
- **ఇంటింటికి వెళ్లి రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది**

(ఆంధ్రజ్యోతి,విజయవాడ/ప్రభుత్వాసుపత్రి)

నగరంలో మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. రెండు, మూడు సంవత్సరాలుగా స్తబ్దుగా ఉన్న మలేరియా, డెంగ్యూ మళ్లీ ఇప్పుడు గర్జిస్తోంది. రెండు, మూడేళ్ల అదుపులో ఉండటం, తిరిగి ఒక్కసారిగా విశ్వరూపం చూపటం షరా మామూలుగా మారుతోంది. నగర, రూరల్ ప్రాంతాల నుంచి మలేరియా, డెంగ్యూ బాధితులతో ప్రభుత్వాసుపత్రి (జీజీహెచ్) కిటకిటలాడుతోంది. వర్షాకాలం ప్రారంభమయ్యాక సీజనల్ వ్యాధులు సోకుతున్నాయి. జూన్ నుంచే విషజ్వరాలు ప్రారంభమయ్యాయి. జూలైలో మాత్రం రికార్డు స్థాయిలో మలేరియా, డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. ప్రభుత్వాసుపత్రిలో జూలైలో 46 మలేరియా, ఆరు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అదృష్టవశాత్తూ ఈ కేసుల్లో ఎక్కడా మరణం సంభవించలేదు.



ఆసుపత్రికి వచ్చిన మలేరియా సోకిన మహిళ

కేసులపై జిల్లా యంత్రాంగం యుద్ధం

జిల్లా యంత్రాంగం మలేరియా, డెంగ్యూ కేసులపై యుద్ధం ప్రకటించింది. మలేరియా, డెంగ్యూలకు కారణమవుతున్న అంశాలపై సీరియస్‌గా దృష్టి సారించింది. దోమలపై దండయాత్రను చేపడుతోంది. దోమల ఉత్పత్తికి కారకమవుతున్న ప్రాంతాల్లో నిర్మూలనా చర్యలను ఒకవైపు చేపడు తూనే, మరోవైపు ఇంటింటికీ వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించటం, మందులు అందించటం జరుగుతోంది. మలేరియా, డెంగ్యూ వ్యాధులు జిల్లా యంత్రాంగానికి సవాల్ విసురుతున్నాయి. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా దోమలపై దండయాత్ర ప్రకటించినా తగిన ఆరోగ్యరక్ష చర్యలు చేపట్టినా.. మలేరియా, డెంగ్యూ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.

వ్యాధులు ఇలా

వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో, నీటిజనిత, కీటక జనిత వ్యాధులు ప్రబలుతాయి. నీటి జనిత వ్యాధుల్లో కలరా, టైఫాయిడ్, జాండిస్ (కామెర్లు) వంటి వ్యాధులు విజృంభిస్తే, కీటక జనిత వ్యాధుల్లో చికెన్‌గునియా, మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతాయి.మలేరియా కేసులకు సంబంధించి విశ్లేషిస్తే ప్లాస్మోడియం వైవాక్స్ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి.

జిల్లా యంత్రాంగం అప్రమత్తం

జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేసింది. ఒకేసారి సమర సన్నద్ధతతో వెళుతోంది. ప్రధానంగా మలేరియా వ్యాధిగ్రస్తులను రక్షించేందుకు చర్యలు చేపట్టింది. ఒక్క మరణం కూడా సంభవించకూడదన్న లక్ష్యంతో ముందుకు కదలాలని వైద్యారోగ్యశాఖకు, కలెక్టర్ లక్ష్మీకాంతం సూచించారు. జిల్లా వ్యాప్తంగా రూరల్ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి వ్యాధులపై మరో దఫా సర్వే నిర్వహించాలని, రక్తనమూనా సేకరించి ఎక్కడి కక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోమని సూచించారు. సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు.

నాలుగు రోజులుగా చలి జ్వరం



నాలుగు రోజులుగా చలితో కూడిన జ్వరం వస్తోంది. ముస్తాబాద ఆసుపత్రిలో చూపించాను. జ్వరం తగ్గలేదు. విడవని జ్వరంతో భయం వేసి ప్రభుత్వాసుపత్రికి వచ్చాను. ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నారు. ఇక్కడ వైద్యం బాగానే అందుతోంది.

-జ్యోతి, సూరంపల్లి.

పది రోజులకుపైగా బాధపడుతున్నా



పది రోజులకు పైగా నేను చలి జ్వరంతో బాధ పడుతున్నాను. నాలుగు రోజుల నుంచి ఆహారం తీసుకోలేకపోతున్నాను. కేసీపీ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నాను. అయినా తగ్గలేదు. అక్కడ వైద్యులు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వెళ్లమన్నారు.

-శివాజీ , ఉయ్యూరు.

రోజు విడిచి రోజు చలి జ్వరం



ఐదు రోజులుగా ఏమీ బాగోలేదు. రోజు విడిచి రోజు చలి జ్వరం వస్తుంది. స్థానిక మలేరియా హాస్పిటల్‌లో చూయించుకున్నాను. జ్వరం తగ్గటం లేదు. పల్స్ పడిపోతుందని, ఇక్కడి వైద్యులు చెప్పారు. ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోమన్నారు.

- కోటీశ్వరి, కస్తూరిబాయిపేట

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

విజయవాడ: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని, నవసమాజ నిర్మాణానికి విశిష్టమైన తల్లి పాలు అవసరమని జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం పిల్ల తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల పాటు తల్లి పాలు అందిచడం వలన ఆరోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. ఆధునిక జీవన శైలికి అలవాటుపడిన యువత బిడ్డకు పాలు ఇవ్వడంలో ఆసక్తి చూపడం లేదన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా తల్లి పాలు నిల్వచేసి అందిస్తున్న విషయం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పౌష్టిక విలువలు కలిగిన తల్లిపాలు ప్రాధాన్యతపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. తల్లి బిడ్డ సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



బెలూన్లు ఎగురవేస్తున్న ప్రజా ప్రతినిధులు,అధికారులు

అనంతరం కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ తల్లి పాల విశిష్టత సమాజానికి ఆర్థమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రక్తహీనత రహిత, సమగ్ర పౌష్టికాహార జిల్లాగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను అధికారులు తీసుకున్నారన్నారు. అనంతరం కలెక్టర్ సతీమణి శోభాలత మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు అందిచడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.కృష్ణకుమారి, ఆర్డీవో డాక్టర్ ఎస్.హరీష్ నగర పాలక సంస్థ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మంత్రి ప్రత్తిపాటికి వినతిపత్రం అందజేస్తున్న కొండ

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

ఇబ్రహీంపట్నం: రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కాగితపు కొండ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును కోరారు. రేషన్ షాపులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించటంతో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రేషన్ డీలర్ సూర్యనారాయణను మంగళవారం ఆసుపత్రిలో సంఘం ప్రతినిధులు పరామర్శించారు.

అనంతరం సంబంధిత మంత్రి పత్తిపాటి పుల్లారావును కలసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం కేవలం రేషన్ బియ్యంను మాత్రమే ప్రజలకు సరఫరా చేస్తున్నందున ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి సమయంలో తనిఖీల పేరుతో రేషన్ డీలర్లను భయభ్రాంతులకు గురి చేసి మానసికంగా వేధిస్తూ ఆందోళనకు గురి చేయటం తగదన్నారు.

రాజకీయ పార్టీగా రాష్ట్ర బీసీ సంఘం

గాంధీనగర్ : రాష్ట్ర బీసీ సంఘం త్వరలో రాజకీయ పార్టీగా అవతరించనుందని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి చక్రవర్తి తెలిపారు. గాంధీనగర్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చక్రవర్తి మాట్లాడుతూ బీసీ సంఘం ఏ పార్టీకి మద్దతు ఇవ్వదని తెలిపారు. చిత్తూరుకు చెందిన టీడీపీ బీసీ నాయకుడు షణ్ముగం మాట్లాడుతూ ఓటు రాజకీయాల కోసం కాపులను బీసీ జాబితాలోకి చేర్చాలని టీడీపీ ప్రయత్నిస్తోందని, దీనిని గట్టిగా అడ్డుకుంటామన్నారు. సమావేశంలో రాష్ట్ర బీసీ నాయకులు టి.లీలాకృష్ణ, శ్రీరామ్ రాజేశ్వరరావు, ఓంకార్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ముసాయిదా చట్టంపై సదస్సు 13న

విజయవాడ సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయిలో విద్యా వ్యాపారాన్ని అడ్డూ అదుపులేకుండా విస్తరించడానికి, కార్పొరేట్ సంస్థల చేతికి అప్పజెప్పడానికి ఒక ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టిందని, దీనిపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈ నెల 13న ఎంబీవీకెలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేసినట్లు ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి.హృదయరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం-1984కు అనుగుణంగా జీవో నెంబరు ఒకటి ద్వారా ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల స్థాపన, నిర్వహణ జరుగుతున్నా లోపాలను సవరించాలని కోరుతున్న సందర్భంలో దుర్మార్గమైన ముసాయిదా చట్టం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.

భరోసా కావాలి

వృద్ధులకు భరోసా కావాలి. అలసిన జీవితాలకు ఓదార్పు కావాలి. బిడ్డలకు దూరంగా ఉంటూ.. ఆదరణ కరువైన వారికి నేనున్నా నంటూ ఓదార్చేందుకు నేస్తం కావాలి. ఆ నేస్తం ప్రభుత్వ రూపంలో ఉండాలి. ప్రభుత్వం వారి కోసం కొన్ని పథకాలను చేపట్టినా వారికి చేరడం లేదు. ఇటీవల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధికారులకు కొన్ని అంశాలను తెలియజేసింది. వృద్ధుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. కొన్ని సూచనలు చేసింది.



- ● సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ● వేధింపులను నిరోధించాలి
- ● వృద్ధ మిత్రలను జిల్లా అంతటా ఏర్పాటు చేయాలి



ఆంధ్రజ్యోతి, విజయవాడ

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నా, వాటిని అమలు చేయడంలో అధికార వర్గాలు అంత శ్రద్ధ చూపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పోలీసులు వృద్ధమిత్ర ప్రవేశ పెట్టారు. కానీ ఇది జిల్లాలో పూర్తిగా అమలు కావడం లేదు. వృద్ధుల సంక్షేమానికి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధికారులకు కొన్ని సూచనలు చేసింది. అవి ఇలా ఉన్నాయి.

ఏం చేయాలి?

బాధిత వృద్ధుల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన 90 రోజుల్లో పరిష్కరించాలి. ఇవి సక్రమంగా అమలు జరుగుతుందా లేదా పర్యవేక్షించాలి. అలాగే పరిష్కార ఉత్తర్వులపై మరలా హైకోర్టుల్లో, ఇతరత్రా న్యాయవేదికల్లో సవాల్ చేయకుండా అవతలి వారిని నిరోధించేందుకు, బాధిత వృద్ధుల పక్షాన నిలబడేందుకు తగిన నిబంధనలు తేవాలి.

వేధింపులు ఆపాలి

వృద్ధుల పట్ల వేధింపులు ఆపాలి. వృద్ధుల ఆస్తులు, ప్రాణాల రక్షణకు విజయవాడలో వృద్ధమిత్రను ఏర్పాటు చేసినట్లుగానే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి. దీన్ని పటిష్టంగా అమలు చేయాలి. వీరి సమస్యలపై పోలీసు యంత్రాంగం తక్షణం స్పందించాలి. కుల, రాజకీయాలకతీతంగా విజ్ఞులైన పెద్దలతో వృద్ధమిత్ర కమిటీలు ఏర్పాటు చేయాలి.

వైద్య సదుపాయాలు

ఆస్పత్రులకు వృద్ధులు వెళ్లినప్పుడు వారికి ప్రత్యేకంగా కూర్చునే ఏర్పాటు చేయాలి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేదలైన వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా వారికి చికిత్స చేసేలా చర్యలు తీసుకోవాలి. జనరిక్ మందుల వ్యవస్థను విస్తృతం చేయాలి, పీహెచ్‌సీల్లో పేద వృద్ధులకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలి. వృద్ధాప్యంలో సహజసిద్ధంగా వచ్చే వ్యాధులను చూసేందుకు ఆస్పత్రులలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయాలి. ప్రత్యేక వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి.

రుణ సదుపాయం

వృద్ధులకు ఆస్తులు ఉంటాయి, పిల్లలు వారిని చూడరు. అలాంటి పరిస్థితుల్లో జీవనం గడవడం కోసం, వారి ఆవసరాలకోసం బ్యాంకర్లు రివర్స్ మార్జిగేజ్ సిస్టమ్ ద్వారా రుణాలు ఇప్పించడానికి ప్రయత్నించాలి.

వీరి సూచనలను పరిగణనలోకి తీసుకుని. కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ కొన్ని నిర్ణయాలు తీసుకుంది.

● సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ ఆర్డర్ మేరకు వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదు. ఒకవేళ అలా నిర్లక్ష్యం చేసినట్లయితే మూడు నెలల శిక్ష, లేదా రూ 5000 వరకు జరిమానా విధిస్తారు.

● విజయవాడ, నూజివీడు, గుడివాడ, మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ల పరిధిలో అధికారులను నియమించి పెండింగు కేసులు పరిష్కారమయ్యేలా చూస్తారు. అన్ని పోలీసు స్టేషన్లలో వృద్ధమిత్రలను ఏర్పాటుకు డీఐజీ సహకారంతో చర్యలు తీసుకుంటారు.

● విజయవాడ, మచిలీపట్నంలలో వైద్య శిబిరాలను విస్తృతంగా ఏర్పాటు చేసి చికిత్సలు చేస్తారు.

● వృద్ధాశ్రమాలు నడిపేవారు తప్పనిసరిగా వాటిని రిజిస్టర్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటారు. వృద్ధుల వేలి ముద్రలు, కంటిపాపలు పడని పక్షంలో ఓల్డ్‌ఏజ్ హోమ్‌లకు వెళ్ళి బిజినెస్ కరస్పాండెంట్లు వృద్ధాప్య పింఛన్ అందజేస్తారు

పీఎన్‌బీఎస్‌లో అభివృద్ధి పనులు

- ● ఆహ్లాదం కోసం.. బస్‌స్టేషన్ చుట్టూ గార్డెనింగ్
- ● డ్రెయినేజీ వ్యవస్థ పటిష్టం ● ప్రయాణికుల భద్రత కోసం నడకదారి
- ● ఆంధ్రజ్యోతితో పీఎన్‌బీఎస్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ నాగేంద్రబాబు



డ్రెయిన్ పక్కన గార్డెనింగ్‌కు ఏర్పాట్లు

ఆంధ్రజ్యోతి, విజయవాడ

ఉన్నతాధికారుల ఆదేశాలతో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ (పీఎన్‌బీఎస్) స్థాయి పెంచేలా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (డీసీటీఎం) నాగేంద్రబాబు తెలిపారు. పీఎన్‌బీఎస్ నూతన డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగేంద్రబాబు మంగళవారం ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని, సౌకర్యంతో పాటు ఆహ్లాదంగా ఉంచటానికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.

● డ్రెయినేజీ వ్యవస్థ పటిష్టత



డీసీటీఎం నాగేంద్ర బాబు

బస్‌స్టేషన్ బయట డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, దీనిని పూర్తిగా మార్చి వేస్తున్నామని ఆయన తెలిపారు. ఈడీ ఎన్‌వీ రావు, ఆర్ఎం పీవీ రామారావుల సహకారంతో కొత్త డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని నాగేంద్రబాబు తెలిపారు. దీనిని పూర్తిగా వర్షం నీటిని మళ్లించటానికే ఏర్పాటు చేస్తున్నామన్నారు. హోటల్స్, ఇతరఫుడ్ స్టాల్స్ నుంచి వచ్చే వ్యర్థాలు డ్రెయినేజీ లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఆహార పదార్థాల వ్యర్థాలను డ్రెయిన్లలోకి మళ్ళించకుండా హోటల్స్ దగ్గరే ఒక డంపర్ పెట్టుకుని అందులో వేసి నిండిన తర్వాత ప్యాక్ చేయించి బయటకు తీసుకువెళ్లేలా ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.



బస్‌స్టేషన్ వెంబడి గార్డెనింగ్

ఆహ్లాదం కోసం..

బస్‌స్టేషన్ ఆవరణలో గార్డెనింగ్ పనులు చేపడు తున్నాం. చుట్టూ గార్డెనింగ్ ఆకట్టుకునేలా చేస్తున్నామనీ, అలాగే ప్రమాదాలు జరగ కుండా ఉండటానికి జీబ్రా క్రాసింగ్స్‌తో పాటు, డ్రెయిన్ వెంబడి నడకదారులు అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

ప్లాట్‌ఫామ్స్‌ను మార్చింది వాస్తవమే

హైదరాబాద్ బస్‌స్టేషన్‌లో ఆంధ్ర ప్లాట్‌ఫామ్‌లను మార్చిన మాట వాస్తవమేనని అంత మాత్రాన కక్ష సాధింపు చర్యలకు పాల్పడవలసిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.



ప్రయాణికుల కోసం నడక మార్గం

యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

ప్రొఫెసర్ జార్జ్ కొలియర్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ జార్జ్ కొలియర్

విజయవాడ: విద్యార్థి దశ నుంచే యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జార్జ్ కొలియర్ ఉద్ఘాటించారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలల అధ్యాపకులకు నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ ప్రొఫెసర్లతో స్థానిక ఒక హోటల్‌లో మంగళవారం వ్యవస్థాపక అభివృద్ధిపై అవగాహన సదస్సు జరిగింది. కొలియర్ మాట్లాడుతూ మనిషి మేధా శక్తిని వ్యవస్థాపక అభివృద్ధికి వినియోగిస్తే పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతారన్నారు. ఏదైనా సాధించాలనే పట్టుదల ఉన్న విద్యార్థులను పోత్సహించే విధంగా అధ్యాపకులు చొరవ తీసుకోవాలని అన్నారు.

. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి కృష్ణ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

పరిశ్రమలు నెలకొల్పడానికి ఏపీఐఐసీ సంస్థ తగిన భూమిని కూడా అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. సదస్సుకు కేఎల్, జేఎన్‌టీయూ,ఎన్ఆర్ఐ, సిద్ధార్థ, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు.

సెప్టెంబర్ 22నుంచి 27వరకు

షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాషువా సాంస్కృతిక వేదిక, షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ సభ్యులు

విజయవాడ, సెంట్రల్ : జాషువా సాంస్కృతిక వేదిక, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో సెప్టెంబర్ 22నుంచి 27వ తేదీ వరకు "తెలుగు షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్ కవి, తెలుగు షార్ట్ ఫిలిమ్స్ అసోసియేషన్ కన్వీనర్ బీకేఎన్ఎస్ ప్రసాద్‌లు తెలిపారు. ఫెస్టివల్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగింది. వారు మాట్లాడుతూ ఎంబీ విజ్ఞాన కేంద్రంలోని చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో జరిగే ఫెస్టివల్‌లో రోజూ ఉదయం కెమెరా, ఎడిటింగ్, డైరెక్షన్, లైటింగ్ తదితర అంశాలపై వర్క్‌షాప్ జరుగుతుందని తెలిపారు. సాయంత్రం మూడు గంటల నుంచి రోజూ పది లఘు చిత్రాలు చొప్పున 50 చిత్రాల ప్రదర్శన ఉంటుందన్నారు. లఘు చిత్రాలు డీవీడీ రూపంలోనే స్వీకరిస్తామని, ఆగస్టు 31వ తేదీ లోగా ఎంబీవీకేకు పంపాలని కోరారు. చిత్రాల నిడివి 20 నిమిషాలకు మించకూడదన్నారు. ప్రాథమిక పరిశీలన జరుగుతుందని, ఇతర వివరాలకు 99126 15747, 94404 97672 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. జాషువా సాంస్కృతిక వేదిక సభ్యులు రంగారెడ్డి, జి. నారాయణ, బాలరాజు పాల్గొన్నారు.

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.1.22 కోట్లు

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో 13 రోజుల్లో హుండీల్లో మంగళవారం హుండీల లెక్కింపు జరిగింది. 13 రోజులకు గాను రూ.1,22,41,220ల నగదు, 270 గ్రాముల బంగారు, మూడు కేజీల వంద గ్రాముల వెండి ఆభరణాలు భక్తులు సమర్పించినట్లు ఈవో సూర్యకుమారి తెలియజేశారు.



విగ్రహాలకు వివిధ భాగాలను తయారు చేస్తున్న మహిళా కళాకారులు

వినాయక చవితి ఆబాలగోపాలంలో సంతోషాన్ని నింపే పండుగ. వినాయక నవరాత్రుల సమయంలో ప్రతి వీధి ఓ దేవాలయంగా మారుతుంది. ఆయా ప్రాంతవాసులు తమ తాహతుకు తగినట్లు మండపాలను ఏర్పాటు చేసి రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి బొజ్జ గణపయ్యను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. తమకు ఏ విఘ్నాలు రాకుండా చూడాలని వేడుకుంటారు. ఈ నవరాత్రుల్లో మైకుల హోరు, సంప్రదాయ నృత్య పోటీలు అలరిస్తాయి. అయితే ఈ పండుగ వెనుక శ్రామికుల కఠోర శ్రమ ఉంది. వినాయక విగ్రహాల తయారీయే జీవనంగా సాగిస్తున్న జనుల కథ ఉంది. జీవనాధారం కోసం ఎక్కడో వేల మైళ్ల దూరం నుంచి విజయవాడకు వస్తారు. బొమ్మల తయారీతో బొంగరంలా బతుకుతున్న రాజస్థానీ కార్మికుల గాథ ఇది.....

బొమ్మలే బతుకు..
జీవితం అతుకు...

● వినాయకుల విగ్రహాల తయారీలో రాజస్థానీలు

విజయవాడ, సెంట్రల్ : ఏడాదికి ఒకసారి తొమ్మిది రోజులు జరిపే ఉత్సవాలకు వేలాది వినాయక విగ్రహాలు అవసరం. రకరకాల రూపాల్లో, అవతారాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అందుకనుగుణంగా రాజస్థానీ కళాకారులు తమ కళను, నైపుణ్యాన్ని జోడించి, నెలల తరబడి శ్రమించి అందమైన బొమ్మలను రూపొందిస్తారు. ఈ వినాయకుడి విగ్రహాలను ఎంత అందంగా తీర్చిదిద్దితేనే అంత డిమాండ్. కార్మికుల కష్టానికి తగిన ఫలితం కూడా అప్పుడే ఉంటుంది. ఆ ప్రతిఫలమే వారి కడుపు నింపుతుంది. ఈ విగ్రహాల తయారీకి రాజస్థానీయులు తమ కుటుంబంతో వలస వస్తారు. రోడ్ల వెంట టెంట్లు వేసుకుని దుర్భర జీవనం గడుపుతూ, వినాయక ఉత్సవాలకు ముందస్తుగా విగ్రహాలను ముస్తాబు చేస్తున్నారు.



వినాయక చవితికి సిదమవుతున్న విగ్రహాలు

20 ఏళ్ల క్రితం గణపతి ఉత్సవాలను ముఖ్య కూడళ్లలో జరుపుకునేవారు. ముంబయి, హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రతి గల్లీలో గణపతి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. ఇది విజయవాడతో పాటు ఏపీలోని ప్రధాన నగరాలకూ విస్తరించింది. పట్నం, పల్లె అన్న తేడా లేకుండా భారీ స్థాయిలో ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారు. ఈ పండుగకు వేలాది వినాయక విగ్రహాలు అవసరమైనందున రాజస్థానీలు ఇక్కడకి వలస వచ్చి స్థావరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వినాయకుడి బొమ్మల డైలు (అచ్చులు) అక్కడ నుంచి తీసుకువచ్చి ఇక్కడ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు తయారు చేయడం మొదలు పెట్టారు.

విజయవాడ కృష్ణలంక రాణిగారితోట పార్కులో ఏర్పాటు చేసుకున్న ఒక స్థావరంలో 300 వరకు చిన్నా, పెద్ద విగ్రహాలు తయారు చేస్తున్నారు. వీటిని చవితికి విక్రయిస్తారు. ఆ తర్వాత వచ్చే దేవీ నవరాత్రుల కోసం కనకదుర్గ విగ్రహాలను తయారు చేస్తారు. ఆ తదుపరి రెండు నెలల పాటు రాధాకృష్ణుల బొమ్మలు తయారు చేసి, స్టాళ్లతో పాటు గ్రామాల్లో పర్యటించి అమ్ముతారు. తమ పిల్లలను సమీపంలోని పాఠశాలలకు పంపి సెలవుల్లో 15 రోజుల పాటు సొంత రాష్ట్రానికి వెళ్లి వస్తుంటారు. ఏడాదంతా ఈ బొమ్మల తయారీలో చాలీచాలని ఆదాయంతో బతుకుబండిని వెళ్లతీస్తున్నారు. ఈ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెలియవు. రాష్ట్రంలో బతుకుతున్నా వీరికి ఎటువంటి చిరునామాలు ఉండవు. గుర్తింపు కార్డులుండవు. కార్డుల కోసం, ఆధార్ కార్డుల కోసం ఈ కార్మికులు దరఖాస్తు చేసినా నివాసానికి సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో అవి అధికారుల తిరస్కరణకు గురవుతున్నాయి.

రాజస్థాన్ నుంచి సామగ్రి...

బొమ్మల తయారీకి అవసరమైన అచ్చులు, కొబ్బరి పీచు, సామగ్రి రాజస్థాన్ నుంచే కార్మికులు తెచ్చుకుంటారు. అక్కడే తక్కువ ధరకు లభిస్తుండటంతో ట్రాన్స్‌పోర్టు ద్వారా ఇక్కడికి తెస్తారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. పల్లెల్లో కూడా విగ్రహాల తయారీ స్థావరాలు విస్తరించారు.

ముందు ఆర్డరు ఇస్తే ఎన్ని అడుగుల ఎత్తైన విగ్రహాలైనా తయారు చేస్తారు. ఖాళీ జాగాలను అద్దెకు తీసుకుని గుడారాలు ఏర్పాటు చేసుకుని చవితికి మూడు నెలల ముందు నుంచి బొమ్మల తయారీని మొదలు పెడతారు. బొమ్మలు పోతపోయడం మొదలు పెట్టి, వాటికి చేతులు అతకడం, నగిషీలు దిద్దడం వంటి పనులతో ఆగస్టు మాసంలో వచ్చే వినాయక చవితి వరకు విగ్రహాలను సిద్ధం చేస్తారు.

నష్టాలు వస్తున్నాయి



20 ఏళ్ళ క్రితమే విజయవాడ వచ్చాను. చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా. పది సంవత్సరాలుగా బొమ్మల తయారీ వృత్తిలో స్థిరపడ్డాను. కళాకారుల్ని, కార్మికుల్ని రాజస్థాన్ నుంచి తీసుకువచ్చి తయారీని కొనసాగిస్తున్నా. మేము ఏడాదంతా కష్టపడి విగ్రహాలు తయారు చేసినా అన్నీ అమ్ముడుపోవడం లేదు. దీంతో నష్టాలు వస్తున్నాయి. ఏడాదికేడాదికీ విగ్రహాల తయారీ సామగ్రి ధర పెరుగుతోంది. అందుకు అనుగుణంగా బొమ్మల ధర పెరగడం లేదు. అయినా జీవనోపాధి కోసం ఇదే వృత్తిని నమ్ముకుని బతుకుతున్నాం. ఓ ఏడాది నష్టం వచ్చినా మరో ఏడాదిలో తిరిగి లాభాలు తెచ్చుకోవాలనే తాపత్రయంతో ఈ వృత్తిని వీడలేకపోతున్నాం.

- పూనం సింగ్, మేస్త్రీ-రాజస్థానీ

గుర్తింపు కార్డులు కావాలి



మేము పదేళ్లుగా ఇదే వృత్తిలో ఇక్కడే బతుకుతున్నాం. రెక్కల కష్టం మీదనే బతుకు లాగిస్తున్నాం. నాలుగు నెలల పాటు వినాయక బొమ్మలు తయారీ పని ఉంటుంది. మిగిలిన కాలం పనులు ఉండటం కష్టం. చిన్న చిన్న బొమ్మలు తయారు చేసుకుని ఇళ్ళవెంట తిరిగి విక్రయాలు చేస్తూ ఉంటాం. ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకాలు అందడం లేదు. మమ్మల్ని ఇక్కడి పౌరులుగా గుర్తించాలి. మాకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. ప్రభుత్వ రాయితీలు అందించాలి.

- నరేష్ చౌహాన్

అక్షరాలంకరణ

● అంకెలు.. పదాలు... పద్యాలు.. ఏవైనా ఇంటి అలంకరణలో భాగమే
● ఇంటీరియర్ డెకరేషన్‌లో మారుతున్న పోకడలు ● చిన్నారుల కళ్లకు, మెదడుకు పనిచెప్పేలా డిజైన్లు

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : గోడల మీద చూడచక్కని ఫొటోలు, చిత్రలేఖనాలు, లేదంటే రకరకాల బొమ్మల్ని అలంకరించడం ద్వారా ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవడం అందరికీ తెల్సిందే. అయితే ఎప్పుడూ ఒకేలా ఉంటే బోరే కదా. అందుకే ఇంట్లో ఓ గదినో, హాలునో అంకెలతో గానీ అక్షరాలతో గానీ అలంకరిస్తే వినూత్నంగా ఉంటుందంటున్నారు ఆధునిక డిజైనర్లు. కొత్తదనం కోసం మాత్రమే కాదు. అంకెలు, లెక్కల ప్రాశస్త్యాన్ని, అక్షరాలు వర్ణమాలలోని అనుపానుల్ని పదాల భావసౌందర్యాన్ని గుర్తు చేస్తూ మన ఆలోచనలకు, అభిరుచికి అద్దం పడుతుంటాయి. అంకెలు... అక్షరాలు.... పదాలు.... పద్యాలు.... సూక్తులు.... ఏవైనా ఎక్కడైనా అలంకారమే అంటున్నారు ఆధునిక గృహాలంకరణ నిపుణులు. కొందరు తమ ఇళ్ల ఇంటీరియర్ డెకరేషన్‌లో అక్షరాలకు పెద్దపీట వేస్తూ ఇంటి అందాన్ని ఇనుమడింప చేసుకుంటున్నారు.

ప్రభావితం చేసే సూక్తులు, వ్యాఖ్యానాలు

పదాలు, పదబంధాలు మన జీవితాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయనడంలో సందేహం లేదు. అందులోనూ ప్రముఖులు చెప్పిన మంచి మాటలు, అద్భుతమైన వ్యాఖ్యానాలు,... హాల్, బెడ్‌రూమ్, డ్రాయింగ్‌రూమ్, రీడింగ్‌రూమ్ గోడల మీద అందంగా చెక్కినట్లుగా రాయడం వల్ల అవి కళ్లకి ప్రతిక్షణం కనిపిస్తూ మనల్ని ఉత్తేజితం చేస్తుంటాయి. ఇంటికి వచ్చిన వాళ్ల కళ్లకీ, మెదడుకీ కూడా పనిచెబుతాయి. పైగా ఇవన్నీ కూడా మనలోని సృజనాత్మకతను ప్రతిబింబిస్తుంటాయి.

వినూత్నంగా పిల్లల బెడ్‌రూమ్

పిల్లల బెడ్‌రూమ్‌లో అక్షరాలతో డెకరేషన్ ట్రెండ్ మొదలై చాలా కాలమైనా ఇటీవల ఎన్నో నూతన డిజైన్లు చొప్పించి ఆకర్షణీయంగా మలుస్తున్నారు. ప్రత్యేకంగా చెప్పేదేముంది. రంగురంగుల అక్షరాలతో అలంకరిస్తే వాళ్ల ఆనందానికి అంతే ఉండదు. మామూలుగా అక్షరాలనీ, అంకెలనీ, పుస్తకాల్లో చూపించో లేదా పలక మీద రాయమంటే ఓ పట్టాన మాట వినరు. అదే అక్షరాన్ని గోడల మీద అందంగా వర్ణరంజితంగా రాయడం వల్ల వాటిని ఏదో ఓ క్షణంలో చూస్తూ చదువుతారు. అంతేకాదు ఒకటికి పదిసార్లు అలా చూడటం వల్ల అవి ఆ చిన్న బుర్రల్లో పీటమేసుకుని కూర్చుంటాయి. ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

ఫర్నిచర్‌లోనూ అక్షరాల ఆకర్షణ


అక్షరాలు గోడల మీద రాతలకే పరిమితం కాలేదు. ఫర్నిచర్ రూపంలోనూ వస్తున్నాయి. ఎక్కువగా బుక్‌ర్యాక్‌లు, బల్లలు, కుర్చీలను ఈ అక్షర క్రమం వచ్చేలా రూపొందిస్తున్నారు. పిల్లల కోసం వచ్చే బంక్ బెడ్‌లను ఈ అక్షర మాల వచ్చేలా తయారు చేస్తున్నారు. అక్షరాలు, పదాలు, పదబంధాలు ఉన్న కుషన్ కవర్లతో సోఫాల్ని దివాన్‌లను అలంకరిస్తే మన ఫర్నిచరు ఇల్లు వినూత్నంగా కనిపిస్తాయి. బాల్కనీలు, వాకిట్లో అమర్చే కుండీలను సైతం అందంగా కుదురుకున్న అక్షరాలతో అమర్చుకోవచ్చు. బెడ్ ల్యాంప్‌లు, ఫ్లవర్‌వేజ్‌లు, గోడగడియారాలు.... ఇలా ఇంటిని అలంకరించే సమస్త వస్తువులను అంకెలతోనూ అక్షరాలతోనూ ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటే ఇల్లు మరింత వినూత్నంగా కనిపిస్తుంది. సృజన ప్రియులయితే లేసులతోనూ దారాలతోనూ అల్లిన అక్షరమాలల్ని కూడా గోడలకు అలంకరించి తమ కళాపిపాస చాటుకోవచ్చు.

కావాల్సిందల్లా ఓపిక, సృజన

ఆంగ్ల అక్షరాలు, ఆంగ్ల పదాలే కాదు. మన తెలుగు వర్ణమాల సైతం ఇంటికి కొత్త అందాలు సంతరింపజేస్తుందనడంలో సందేహం లేదు. ఎంతైనా తల్లి భాష తరవాతే కదా ఏదైనా కావాల్సిందల్లా కాస్త ఓపిక. మరికాస్త సృజన. ఈ రెండూ ఉంటే మనదైన అభిరుచితో ఇంటిని అలంకరించుకోవచ్చు. ఇంటికి వచ్చిన అతిథుల్లోనూ కొత్త ఆలోచనలు రేకెత్తించేలా చేయవచ్చు. అన్నింటికీ మించి అక్షరాల అలంకరణ అనేది చిన్నా పెద్దా అందరినీ అలరిస్తుదనడంలో అతిశయోక్తి లేదు.
ఇ అంటే ఇల్లు... అ అంటే అక్షరం అనుకుంటూ మీ పొదరింటిని అక్షరాలు, అంకెలతో అలంకరించడం వెంటనే ప్రారంభించండి మరి!


















జనం పాట జాలాది

● నివాళి

● అసమానతలపై కలం ఝుళిపించిన కవి ● నేడు జయంతి




విజయవాడ కల్చరల్ : జాలాది అంటే జానపదం... జానపదం అంటే జాలాది... 'ఏతమేసి తోడినా ఏరు ఎండదు... పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదు'... 'బండెల్లిపోతోంది సెల్లెలా... బతుకు బండెల్లిపోతోందె సెల్లెలా'... ఇలా ఎన్నో... ఎన్నెన్నో జానపదాలు ఆయన కలం నుంచి జాలువారాయి... జానపదమే కాదు పుణ్యభూమి నాదేశం నమో నమామీ... ధన్యభూమి నాదేశం సదా స్మరామి... అంటూ దేశభక్తిని తన సాహిత్యంలో చొప్పించిన గొప్ప రచయిత జాలాది. జాతిని జాగృతం చేసే పాటలెన్నో రాశారు. ఆయన తన పాటతో నవ్వించారు, కవ్వించారు.. కన్నీరు పెట్టించారు. సమాజంలో ఉన్న అసమానతలపై పోరాడారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం....

విద్య - ఉద్యోగం....

కృష్ణాజిల్లా గుడివాడ ప్రాథమిక పాఠశాలలో జాలాది అక్షరాభ్యాసం చేశారు. ఇక్కడ ఆయనకు కులం అడ్డుగోడైంది. పాఠశాలలోకి రానివ్వకుండా బయట కూర్చొని ఇసుకలో అక్షరాలు దిద్దమనే వారు. ఇలా ఇబ్బందులతోనే ఎస్ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. అప్పటికే ఆయన చిన్న చిన్న కవితలు రాయడం మొదలుపెట్టారు. ఉపాధ్యాయులు పండగలు, విశిష్టమైన రోజుల్లో మంచి పాట రాయరా రాజా అని అడిగేవారట. విజయనగరం జిల్లా పార్వతీపురం మండలం రాయివలసలో చిత్రలేఖన ఉపాధ్యాయునిగా ఆయన ఉగ్యోగ ప్రస్తానం మొదలైంది. ఉద్యోగం చేస్తూనే వయోజన విద్య, నాటకాలు, నాటికలు రచనలు నిర్వహణ చేసేవారు. 1968లో ఉద్యోగానికి రాజీనామా చేశారు.

జన హృదయాల్లో నిలిచిన పాటలు....

సినీ రంగంలో ప్రవేశించిన ఆయన మరపురాని పాటలను అందించారు. ఆయన పాట జనజీవనంలో నుంచి పుడుతుంది. ఆ పాటలో జానపదాలు, మాండలికాలు కనిపిస్తాయి. సామాన్యుడి మనసుకి హత్తుకుంటాయి. ప్రాణం ఖరీదు సినిమాలో 'ఏతమేసి తోడినా ఏరు ఎండదు.. పొగిలి పొగిలి ఏడ్చినా పొంతనిండదు' అంటూ జీవిత సత్యాలను ఆలపిస్తారు. 'పలుపుతాడు మెడకేస్తే పాడి ఆవురా... పసుపు తాడు ముడులేస్తే ఆడదాయెరా... బొడ్డు పేగు తెగిపడ్డ రోజు తెలుసుకో... గొడ్డుకాదు ఆడదనే గుణం తెలుసుకో...' అంటూ కళ్లు తెరిపిస్తారు. 'కూతనేర్చి నోల్ల కులం కోకిలంటారా... ఆకలేసి అరిసినోల్లు కాకులంటారా....' అని ఈ సమాజాన్ని సూటిగా ప్రశ్నిస్తారు. ఈ పాటలు ఈ నాటికీ జనం హృదయాల్లో నిలిచిపోయాయి. జాలాది సుమారు 280 సినిమాలకు 1200 పాటలు రాశారు. కవితలు, నాటికలు, బుర్రకథలు రాశారు. అమరజీవి, తండ్రి సమాధి, కారుమేఘాలు, గాజుపలకలు, విశ్వమోహిని, వంటి రచనలు చేశారు. ఎన్టీఆర్, మోహన్‌బాబు సినిమాలకు ఎక్కువ పని చేశారు. చాలా పాటలకు నంది అవార్డులు కూడా అందుకున్నారు. ఉత్తమ పాటల రచయితగా ప్రశంసలు పొందారు.



నాన్న పేరిట జాతీయ పురస్కారాలు అందిస్తున్నాం

నేను కవిని కాను. రచయితని మాత్రమేనని చాలా వేదికల్లో నాన్న స్పష్టం చేశారు. వాస్తవాలకు దూరంగా ఊహాజనితంగా కవి రచనలు ఉంటాయి. రచయిత రాసినవి వాస్తవాలకు జీవితాలకు దగ్గరగా ఉంటాయన్నది నాన్న వాదన. ఇందుకు నాన్న పాటలే ఉదాహరణగా నిలుస్తాయి. ప్రస్తుతం జాలాది చారిటబుల్ ట్రస్ట్ పేరుతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నాము. కళాకారులను గౌరవిస్తూ ప్రతి యేటా నాన్న పేరిట అవార్డులు అందిస్తున్నాం. ఈ ఏడాది ప్రముఖ ప్రజాకవి, గాయకుడు గోరటి వెంకన్న, తెలుగు సినిమా కథ, పాటల రచయిత సుద్దాల అశోక్‌తేజలకు జాలాది రాజారావు జాతీయ పురస్కారాలు అందిస్తున్నాం. బుధవారం వైజాగ్‌లోని ఉడా చిల్డ్రన్ బీచ్‌లో ఈ వేడుక నిర్వహిస్తున్నాము.

- జాలాది విజయ

సలహా లేదాయే..!

- జాడ లేని ఆహార సలహా కమిటీ సమావేశం
- ఏళ్లతరబడి జరగని వైనం
- ఇప్పటికైనా మోక్షం కలిగేనా

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

జిల్లా ఆహార సలహా కమిటీ సమావేశం ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించాల్సి ఉంది. ఈ కమిటీకి కలెక్టర్ చైర్మన్ కాగా, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. వీరితో పాటు కమిటీలో పలువురు ప్రజాప్రతినిధులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, రైసుమిల్లర్స్ అసోసియేషన్, డీలర్ల సంఘం నాయకులు తదితరులు సభ్యులుగా ఉంటారు. కలెక్టర్ నేతృత్వంలో వీరందరి సమక్షంలో జరిగే ఆహార సలహా కమిటీ సమావేశం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. పౌర సరఫరాలు, పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ ఏజెన్సీలు, కిరోసిన్ సరఫరా తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించడానికి ఈ సమావేశాలు దోహదపడతాయి. దాదాపు మూడేళ్ళ నుంచి ఇందుకు ఆస్కారం లేకుండాపోయింది. పౌరసరఫరాల శాఖలో సాంకేతికత చోటు చేసుకోవడంతో అక్రమాలకు కళ్లెం పడింది. దీంతో ఆ శాఖపై పెద్దగా సమీక్షించే అంశాలు అంతగా ఉండవనే చెప్పుకోవాలి. అయితే ఈసందర్భంగా తలెత్తిన సమస్యలు పరిష్కారానికి మార్గాలు చూపడానికి ఈ సమావేశం ఉపయోగపడేది. చౌకధరల డిపోలలో ఈ-పోస్ అమలుతో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ఆ తరువాత నగదు రహిత లావాదేవీలు ఇబ్బందికరంగా మారాయి. ఇప్పటికి గుర్తించిన ప్రభుత్వం నగదు రహిత లావాదేవీలు తప్పని సరికాదని చెప్పాల్సి వచ్చింది. నగదుకు సైతం రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం కల్పించారు. ఈ టెక్నాలజీ అమలు వల్ల అవినీతి తగ్గినప్పటికీ ప్రజలు అవస్థలు పడాల్సి వచ్చింది. బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం అందరికి జరగక పోవడం ఫలితంగా రేషన్‌షాపుల నుంచి సరుకులు తీసుకోలేక పోవడం వంటి పరిణామాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇలాంటి అంశాలు కమిటీ సమావేశాల్లో ముందుగానే గుర్తించడానికి ఆస్కారం ఉండేది. తద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడేది. అలాగే పెట్రోలు, గ్యాస్ వినియోగంలో ప్రజలు సమస్యలను చవిచూస్తున్నారు. అనేక పెట్రోలు బంక్‌లలో కల్తీతో పాటు కొలతలు తేడా కొనసాగుతోంది. వీటిపై అడిగే నాధుడే లేడు. పెట్రోల్, డీజిల్‌లో కిరోసిన్ కల్తీ జరుగుతుందనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. కొలతల సంగతి చెప్పనవసరం లేదు. టెక్నికల్‌గా పాయింట్లు తగ్గించి తక్కువ పెట్రోల్ వినియోగదారులకు పోస్తున్నారనే ప్రచారం ఉంది. దీనిపై ఇటీవల సోషల్ మీడియాలో అధికంగా ప్రచారం జరగడంతో వినియోగదారులు కొంతమేర అప్రమత్తమయ్యారు. ఇదిలా ఉంటే పౌర సరఫరాల శాఖ సరఫరా చేసే నీలి కిరోసిన్ పక్కదారి పడుతోంది.

కలెక్టర్ దృష్టి

జిల్లా ఆహార సలహా కమిటీ సమావేశాలు ఏళ్ళతరబడి జరగకపోవడంతో కలెక్టర్ లక్ష్మీ కాంతం దృష్టి సారించారు. త్వరలో ఈ సమావేశం నిర్వహించడానికి ఆయన ఆదేశాలు ఇవ్వడంతో పౌరసరఫరాల శాఖ ఆ దిశగా కసరత్తు చేస్తోంది. జిల్లాలో రెగ్యులర్‌గా పలు కమిటీ సమావేశాలు జరగకపోవడంపై వాటిపై దృష్టి సారించిన కలెక్టర్ ఇప్పటికే విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఇటీవల నిర్వహించారు. అలాగే జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించారు. వీటితో పాటు కేంద్రీయ విద్యాలయం అభివృద్ధి కమిటీ సమావేశం గత నెలలో నిర్వహించి ఆ విద్యాలయ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారు.

కల్తీపైనా సమీక్ష కావాలి

జిల్లా ఆహార సలహా కమిటీ సమావేశంతో పాటు పలు కల్తీ అమ్మకాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించాలనే అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఆహార కల్తీని అరికట్టాల్సి ఉంది. నిత్యావసర సరుకులతో పాటు తినుబండరాలన్నీ దాదాపు కల్తీమయమయ్యాయి. వీటిని పరీక్షించాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు మామూళ్ళ మత్తులో మొద్దు నిద్రలో ఉన్నారు. వంట నూనెలు మొదలుకుని, పప్పులు, దినుసులు, ద్రవ్యాలు అన్నింటిలోను కల్తీ అమ్మకాలే జరుగుతున్నాయి. హోటళ్ళలో, బ్యాకరీలలో శుభ్రత సంగతి అటుంచితే కల్తీ కాటుకు ప్రజలు బలవుతున్నారు. ఈ తరహా తిండితో రోగాల బారిన పడ్డ జనానికి నాణ్యమైన మందులు దొరకడం లేదు. నాసిరకం, కల్తీ మందులు అధికమయ్యాయి. కలెక్టర్ లక్ష్మీకాంతం జిల్లాకు వచ్చిన కొత్తలో అరకొర దాడులు జరిగాయి. మూడు నెలలు గడవడంతో జిల్లాలో పరిస్థితి షరా మామూలే అన్నట్టు కనిపిస్తోంది.

రైతులు కోరినట్టే సుబాబుల్ ధర : మంత్రి ఉమా

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రైతులు కోరిన విధంగా సుబాబుల్ ధరను చెల్లిస్తామని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెటింగ్ ప్రత్యేక కమిషనర్ శామ్యూల్ అనంద్ కుమార్, కృష్ణా, గుంటూరు, ప్రకాశం మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్లు పాల్గొన్న సమావేశంలో ఆయన సుబాబుల్ ధరపై సమీక్షించారు. సుబాబుల్ కోతకు వచ్చి రైతులు తమకు మంచి ధర వస్తుందని అనుకున్న సమయంలో నిర్ణయించిన ధరను పేపరు మిల్లులు వారు చెల్లించకపోవడం సరికాదన్నారు. పొగాకు రైతులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని, చాలావరకు పొగాకును వేయడం మానుకున్నారని తెలిపారు. అదే తరహాలో సుబాబుల్‌కు ధర రాకపోతే, ఇక రైతులు సుబాబుల్ వేయని పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఈనెల 10వ తేదీన ఐటీసీ కంపెనీని సందర్శిస్తారని, ఈసారి సమావేశానికి రైతులకు ధరపై నిర్ణయం తీసుకోవాలన్నారు. అవసరమైతే జీవో 140ను సవరించి రాష్ట్రం అంతా ఒకే ధర ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

పేపరు మిల్లులకు ప్రభుత్వం పలు రాయితీలు ఇస్తున్నదని, అయితే సుబాబుల్ రైతులకు పేపరు మిల్లులు అన్యాయం చేయడం తగదన్నారు. పలువురు ఎఎంసీ ఛైర్మన్లు ధర విషయంలో మాట్లాడారు.. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఇంకా పలువురు పాల్గొన్నారు.

చేపల చెరువును నిలిపివేయండి

- జేసీ గందం చంద్రుడు

గుడివాడ రూరల్ : దొండపాడులో వివాదాలకు కారణమైన 7.5 ఎకరాల చేపల చెరువుల తవ్వకాలను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని జేసీ గందం చంద్రుడు ఆదేశించారు. మంగళవారం దొండపాడులో ఆయన పర్యటించారు. ఈ నెల 5న చేపల చెరువు తవ్వకం విషయంపై ఘర్షణపడి రెండు వర్గాలు పరస్పర కేసులు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ విషయంపై జేసీ మంగళవారం మధ్యాహ్నం చెరువుల ప్రదేశాన్ని పరిశీలించి రెండు వర్గాల వారిని వారి వారి అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. చెరువు తవ్వకానికి అనుమతులు ఇచ్చిన అధికారులను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి ఈ చెరువు విషయంపై చిన్న చిన్న సమస్యలు వస్తున్నాయని, పూర్తిగా పరిష్కరించడానికి వచ్చినట్టు చెప్పారు. రెండు వర్గాల వాదనలు విన్నానని, ఈ విషయం కలెక్టర్‌కు, స్టీరింగ్ కమిటీకి తెలియచేసి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు చేపల చెరువును ఎట్టి పరిస్థితిలో తవ్వడానికి వీలులేదని చెప్పారు. అక్రమ బోర్లు వేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. జేసీ తహసీల్దార్ అబ్దుల్ రెహమానాను పిలిపించి రెండు నెలల నుంచి గొడవలు జరుగుతున్నప్పుడు మండల మేజిస్ట్రేట్‌గా మీ విధులు ఎందుకు నిర్వహించ లేదని అడిగారు. అనంతరం ఈ నెల 5వ తేదీన ఘర్షణ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. నూతనంగా తవ్విన చెరువులో వేసిన బోర్లను పరిశీలించారు. దళితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ జేడీ యాకూబ్‌బాషా, ఆర్డీవో ఎం.చక్రపాణి, డీఎస్పీ మహేష్, దళిత నాయకులు, దొండపాడు గ్రామస్థులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



దొండపాడు చెరువు వద్ద ఇరువర్గాల వాదనలు వింటున్న జేసీ గందం చంద్రుడు

వృద్ధురాలి సజీవ దహనం

పామర్రు : ఇంటికున్న తాటాకు దడికి నిప్పంటుకుని వృద్ధురాలు సజీవ దహనమైన సంఘటన పామర్రు శివారు చెన్నువానిపురంలో జరిగింది. మంగళవారం సాయంత్రం దోనె రాజమ్మ (80) తన ఇంట్లో తాటాకు దడి పక్కనే ఉన్న పొయ్యిలో వంట చేస్తుండగా, దడికి నిప్పంటుకుంది. వృద్ధురాలు కావడంతో మంటలు వ్యాపించినప్పటికీ తప్పించుకోలేక చిక్కుకుపోయి, మంటలలో సజీవ దహనమైంది. స్థానికులు గమనించి పామర్రు అగ్నిమాపక దళానికి సమాచారం ఇవ్వగా అధికారి ఇ.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది మం టలను ఆర్పివేశారు. అప్పటికే వృద్ధురాలు మృతి చెందింది. ఎస్సై బి. అభిమన్యు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సజీవ దహనమైన వృద్ధురాలు

మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ-ఆఫీసు ద్వారా ఫైళ్లు పంపాలి : ఇన్‌చార్జి సీఈవో

మచిలీపట్నం-టౌన్ : మండల పరిషత్ కార్యాలయాల్లో విధిగా ఈ-ఆఫీసు ద్వారా జిల్లా పరిషత్‌కు ఫైళ్ళు పంపాలని జడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. జడ్పీ సమావేశపు హాలులో మంగళవారం వివిధ మండలాల సూపరింటెండెంట్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఈ ఆఫీసుపై శిక్షణా తరగతులు నిర్వహించారు. సీఈవో మాట్లాడుతూ ఆగిరిపల్లి, అవనిగడ్డ, చల్లపల్లి, గంపలగూడెం, గుడివాడ, గూడూరు, కలిదిండి, కోడూరు, పామర్రు, పెడన, పెనమలూరు, తోట్లవల్లూరు, ముసునూరు, ఘంటసాల, గన్నవరం, కంకిపాడు, పమిడిముక్కల మండలాల్లో ఈ-ఆఫీస్‌లో ఫైళ్ళు నడపటం లేదన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈవో కృష్ణమోహన్, ఏవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పదాలు కన్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!







బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె దిడ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

మత్స్యకారులకు అందని గౌరవభృతి

రెండు నెలలుగా ఎదురు చూపు ● కొందరికే ఇచ్చారని ఆవేదన

మచిలీపట్నం-టౌన్: సముద్రంలో వేట నిషేధ సమయంలో గిలకలదిండిలోని మత్స్యకారులు అందరికీ గౌరవభృతి అంద లేదు. వేసవిలో రెండు నెలల పాటు చేపల వేటకు వెళ్ళక అప్పులు పాలైన మత్స్యకా రులు ఉన్నారు. వేట నిషేధ సమయంలో ప్రభుత్వం ఇచ్చే 4 వేల రూపాయల గౌరవ భృతితో కొంత వరకు ఊరట కలుగుతుందని ఆశించిన మత్స్యకారులకు ఇంకా ఎదురుచూ పులే మిగిలాయి. నిషేధం ఎత్తేసి రెండు నెల లయినా గౌరవభృతి అందలేదు. మొదటి విడతగా 3,950 మంది మత్స్యకారులకు గౌరవ భృతి ఇచ్చారు. ఈ సొమ్ము కొందరికి బ్యాంకు అకౌంట్లలో పడింది. మరికొందరికి పడలేదు. రెండో విడతలో 1,700 మందికి గౌరవభృతి ఇవ్వాల్సి ఉంది.



అప్పులతో కాలం గడిపాం

వేసవిలో వేటకు వెళ్లక అప్పులతో కాలం గడిపాం. వాటికి వడ్డీలు కడుతున్నాం. ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతికి ఎదురు చూస్తున్నాం - జెల్లా వెంకటేశ్వరరావు, మత్స్యకార్మికుడు, గిలకలదిండి

కొందరికి ఇవ్వలేదు



గతంలో వేట నిషేధం ముగిసి వేటకు వెళ్లే ముందు గౌరవ భృతి ఇచ్చే వారు. రెండు నెలల నుంచి గౌరవ భృతి కోసం ఎదురు చూస్తున్నాం. ప్రభుత్వం కనికరించాలి - మోకా చంద్రరావు, మత్స్యకార్మికుడు

ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి



గౌరవ భృతి అందించే దుకు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి. కొందరికి ఇచ్చి, కొందరికి ఇవ్వక పోవడం ఆశ్చ ర్యంగా ఉంది. మత్స్యశాఖ అధికారులు చొరవ తీసుకోవాలి - మోకా పాండురంగారావు, మత్స్యకార్మికుడు



వేటకు వలలు సిద్ధం చేసుకుంటున్న మత్స్యకారులు



స్వాధీనం చేసుకున్న మద్యం, నిందితుడితో ఎక్సైజ్ ఎస్సై మస్తానయ్య

రెండు కేసుల మద్యం స్వాధీనం

నాగాయలంక: మండలంలోని వివిధ గ్రామాలలో బెల్టుషాపులను గుర్తించి వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తున్నట్లు అవనిగడ్డ ఎక్సైజ్ ఎస్సై ఎ.మస్తానయ్య తెలి పారు. మంగళవారం నాగాయలంకలోని గాయత్రీ ఫైన్‌షాపు నుంచి యేసుపురం గ్రామానికి చెందిన బెల్టుషాపు నిర్వాహకుడు ఆత్మూరి నరేష్ ఆటోలో రెండు బ్రాందీ సీసాల కేసులను తీసుకెళుతున్నాడు. దీనిని గుర్తించిన స్థానికులు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించటంతో వారు వచ్చి మద్యం సీసా

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

లను, నిర్వాహకుడిని అదుపులోకి తీసుకు న్నారు. ఎక్సైజ్ ఎస్సై మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో బెల్టుషాపుల నిర్వాహకులపై కఠి నంగా వ్యవహరించటంతోపాటు పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పా రు. గ్రామీణ ప్రాంతాల్లో బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తుంటే ఆ సమాచారాన్ని ఎక్సైజ్ అధికా రులకు అందించాలని, సమాచారమిచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఏడుగురికి జైలు శిక్ష

ఘంటసాల: గత నెలలో కొడాలి, ఘంటసాల, శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌ల ద్వారా నమోదైన కేసుల్లో ఏడుగురు వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు వెలు వడినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. వీరిలో ఎల్.అజయ్‌కు నాలుగు రోజులు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా, ఆర్.చిరంజీవికి మూడు రోజుల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా, కె.ఏడు కొండలు, కె.సురేష్‌బాబు, ఆర్.వెంకటేశ్వరరావు, పి.రవీంద్రబాబుకు ఒక్కొక్కరికీ రెండురోజుల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా, వై.విశ్వేశ్వరరావుకు ఒక రోజు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ యజమాని అరెస్టు

గంపలగూడెం: మండలంలోని కనుమూరు రెవెన్యూ పరిధిలోని కట్టలేరు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమాని యార్లగడ్డ తిరుపతిరావును అరెస్టుచేసి తిరువూరు కోర్టుకు తరలించినట్లు ఎస్సై శివరామకృష్ణ మంగళవారం తెలిపారు.

ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్టు

గంపలగూడెం: తోటమూల రింగ్‌సెంటర్ సమీపంలో గల ఖాళీ వెంచర్‌లో పేకాట ఆడుతున్న ముగ్గురిని పట్టుకుని రూ.12 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివరామకృష్ణ మంగళవారం తెలిపారు.



సర్కార్‌కాల్వ వంతెన వద్ద పాన్‌షాపులను తనిఖీ చేస్తున్న ఎస్సై రంజిత్‌కుమార్

పాన్ షాపుల తనిఖీ: మద్యం, గుట్కా స్వాధీనం

కైకలూరు: గ్రామంలో మద్యం బెల్టు షాపులు, గుట్కా విక్రయాలు చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని కైకలూరు రూరల్ ఎస్సై రంజిత్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం కైక లూరు మండలం కొల్లేటికోట సర్కార్ కాల్వ వంతెన వద్ద పాన్‌షాపులపై దాడులు నిర్వహిం చారు. వీరు వెంకటకృష్ణ షాపులో ఏడు మద్యం, ఆరు బీరు సీసాలు, 250 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం, గుట్కాలు విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తామని, ఎక్కడైనా అమ్మకాలు చేస్తు న్నట్లు తెలిస్తే ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు. మద్యం, గుట్కా ప్యాకెట్లను విక్రయంపై రెండు కేసులను నమోదు చేసినట్లు తెలిపారు.



పట్టుబడిన మద్యం, గుట్కా ప్యాకెట్లు

కరకట్టపై ప్రాణాలు తీస్తున్న ఇసుక లారీలు

తోట్లవల్లూరు: కృష్ణా కరకట్టపై నిబంధన లకు విరుద్ధంగా తిరుగుతున్న ఇసుక లారీలు ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. సోమ వారం రాత్రి మండలంలోని వల్లూరుపాలెం వద్ద ద్విచక్రవాహనంపై విజయవాడ నుంచి వస్తున్న బ్యాంకు ఉద్యోగి కోడెండ రాంబాబుని ఇసుక లారీ ఢీకొనటంతో అక్కడికక్కడే దుర్మ రణం చెందాడు. ఈ ఘటన స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. రెండు ఇసుక లారీలు వస్తుండగా ఒక లారీ ఢీకొనటంతో రాంబాబు కింద పడిపోగా వెనక వచ్చిన మరో ఇసుకలారీ అతని తలపైగా ఎక్కేసిందని స్థాని కులు చెపుతున్నారు. అంతేకాక ప్రమాదం జరి



సోమవారం రాత్రి బ్యాంకు ఉద్యోగి ప్రాణాలు తీసిన లారీ

గిన తరువాత లారీని ఆపకుండా వేగంగా వెళ్లి పోవటంతో మద్దూరు వద్ద పట్టుకున్నారు. లారీల వేగానికి ఈ ఘటనే ఉదాహరణగా నిలుస్తోంది. కరకట్టపై రాత్రి సమయాల్లో ప్రయాణాలు అంటేనే భయపడాల్సిన పరిస్థి తులు ఏర్పడ్డాయని ప్రజలు అంటున్నారు. నిబంధనల మేరకు కరకట్టపై లారీలకు ప్రవేశం లేదు. అయినా యథేచ్ఛగా తిరుగుతు న్నాయి. రాత్రి సమయంలో ఇసుక లారీలు అడ్డూఅదుపు లేని వేగంతో కరకట్టపై దూసు కుపోతున్నాయి. లంకపల్లి క్వారీ నుంచి ఇసుక లారీలు వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆర్టీఏ అధికారులు నిబంధనలను అమలు చేయకపోవటం వల్ల లారీలు తిరుగుతున్నా యని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులతో కలసి లారీల నియంత్రణకు చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు.

మంత్రిపాలెం గ్రామంలో విషాద ఛాయలు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి

మంత్రిపాలెం (కూచిపూడి): మంత్రి పాలెం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు రోడ్డు ప్రమాదంలో మరణించటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సోమవారం మోపిదేవి మండలం పెదప్రోలు వద్ద కారు బస్సును ఢీకొనడంతో నిమ్మగడ్డ రాజ్యలక్ష్మి, ఆమె కుమారుడు హేమకాంత్, రాజ్యలక్ష్మి తోడికో డలు శివకిరణ్ మృతిచెందగా మరో తోడికో డలు సీతామహలక్ష్మి తీవ్రంగా గాయపడిన సంగతి విదితమే. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను మంగళవారం స్వగ్రామమైన మంత్రిపాలెంకు తీసుకొచ్చారు. బంధువులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో అక్కడకు చేరు కుని మృతదేహాలను చూసి విలపించారు. ఇలాంటి సంఘటనలు గ్రామంలో ఎప్పుడు జరగలేదని, తోడికోడళ్ళు చాలా అన్యోన్యంగా ఉండేవారని గ్రామస్థులు తెలిపారు. పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతురాలు శివకిరణ్ కుమార్తె విదేశాల్లో ఉంటున్నారు. ఆమె వచ్చిన వెంటనే దహన సంస్కార ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు బంధువులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి

తోట్లవల్లూరు: నల్గొండజిల్లా చందనగిరి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తోట్లవల్లూరుకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోడూరు వెంకట కృష్ణప్రసాద్(45) మృతిచెందాడు. వెంకటకృష్ణప్రసాద్ విజయవాడ గవర్నర్ పేట-2 డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం విజ యవాడ నుంచి హైదరాబాద్ సర్వీసు బస్సు డ్యూటీకి వెళ్ళాడు. హైదరా బాద్ నుంచి తిరిగి వస్తుండగా మంగళవారం ఉదయం చందనగిరి వద్ద ఆగివున్న ట్రక్కుని బస్సు ఢీకొనటంతో ప్రసాద్ మృతిచెందాడు. ప్రసాద్ మృతి సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు విషాదంలో మునిగిపోయారు. ప్రసాద్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



వెంకటకృష్ణప్రసాద్ (పాతచిత్రం)

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

వీరులపాడు: ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘ టన వీరులపాడు మండలం వెల్లంకి డొంకరోడ్డులో మంగళవారం జరిగింది. కొణతాలపల్లికి చెందిన ఎస్‌కె.మీరావలి (44) మంగళవారం మధ్యాహ్నం గ్రామం నుంచి వెల్లంకి సమీపంలో డొంకరోడ్డు వద్దకు వచ్చి పురుగుమందు తాగి మృతి చెందాడు. కొద్దికాలంగా అప్పుల బాధతో మీరావలి మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గ్రామ టీడీపీ నాయకులు కొండ్రగుంట శ్రీనివాసకుమార్, నీటి సంఘం అధ్యక్షుడు కేపీ శర్మ, వీరులపాడు ఎస్సై పరిమి కిషోర్ ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

జగ్గయ్యపేటరూరల్: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎమ్మీవో ప్రసాద్ మంగళవారం స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. కాసరబాద క్వారీ నుంచి జగ్గయ్యపేట వస్తున్న ట్రాక్టర్‌ను ఎమ్మీవో ఆపి రికార్డులను చూపించాలని అడిగారు. డ్రైవర్ వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో విచారణ చేసి కేసు నమోదు చేయాలని ఆయన చిల్లకల్లు పోలీసులకు అప్పగించారు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్తా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్తా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : ------------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రాములు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాకియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్‌పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్‌పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : --------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్పారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 300**
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చుయరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటొమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డ్‌కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
   1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
   3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
   1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1) మొదటి చార్టర్ చట్టం - 1793
   2) రెండో చార్టర్ చట్టం - 1813
   3) మూడో చార్టర్ చట్టం - 1883
   4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) నెహ్రూ
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) సుభాష్ చంద్రబోస్
   4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
   1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
   3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
   1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
   1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
   3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1856 2) 1857
   3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
   1) లార్డ్ మెకాలే 2) కారన్ వాలిస్
   3) విలియం బెంటింగ్
   4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
   1) రవీంద్రనాథ్ ఠాగూర్
   2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
   3) సుభాష్ చంద్రబోస్
   4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయి?
   1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
   3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
   1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
   3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
   1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
   3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
   1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
   3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
   1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
   3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
   1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
   1) దాదాబాయి నౌరోజి
   2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
   3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
   1) 1909 చట్టం 2) 1813 చట్టం
   3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
   1) లార్డ్ మెకాలే 2) మార్లే
   3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
   1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
   1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
   1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
   3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
   1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
   3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



   1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
   1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
   3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
   1) లీ కమిటీ 2) హాలీ కమిటీ
   3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
   1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
   1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
   1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
   1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
   1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
   1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
   3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
   3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
   4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
   1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
   3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
   3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
   1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
   3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
   1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
   1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
   1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2
2) 3	10) 3	18) 2
3) 1	11) 2	19) 1
4) 4	12) 3	20) 3
5) 1	13) 2	21) 3
6) 3	14) 2	22) 4
7) 2	15) 2	23) 4
8) 3	16) 1	24) 4

25) 1	34) 3	43) 3
26) 1	35) 1	44) 1
27) 3	36) 2	45) 3
28) 2	37) 3	46) 3
29) 2	38) 3	47) 2
30) 1	39) 3	48) 2
31) 2	40) 3	49) 1
32) 4	41) 1	50) 3
33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 30

బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5

అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.

వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: ఏడాది

ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 128

పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్**ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 24

డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3

అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.

ట్రైనింగ్: ఏడాది

స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.

ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 46

పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.

వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.

ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న

వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562

వెబ్‌సైట్: www.jntbgri.res.in

సినిమాలు

నటరాజ్	: ఇదేం దెయ్యం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: నక్షత్రం
వినాయక్	: దర్శకుడు
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: రాజు నేనే మంత్రి నేనే
రామ్‌శాంతి	: గ్రీన్‌కార్డ్
బృందావన్	: శమంతకమణి
రామరాజు	: వాసుకి



నిజమవుతున్న ఇంటి కల

- గిలకలదిండిలో పక్కా ఇళ్లుగా మారుతున్న గుడిసెలు
- ఎన్‌టీఆర్ ఇళ్లు నిర్మించుకుంటున్న మత్స్యకారులు

మచిలీపట్నం-టౌన్: దశాబ్దాలుగా పూరిగుడిసెల్లో ఉంటున్న గిలకలదిండి వాసులు ప్రభుత్వం ఇచ్చిన ఆసరాతో పక్కా ఇళ్లు నిర్మించుకుంటున్నారు. తరచు తుపానులు, ఈదురుగాలులకు గురయ్యే గిలకలదిండి వాసులు అప్పో సొప్పో చేసి పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. కడలి కష్టాల నుంచి బయటపడేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ ఇళ్ల పథకం కింద పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. పట్టణంలోని 18వ వార్డు గిలకలదిండి ప్రాంతంలో ఎక్కువ మంది మత్స్యకారులే. రెక్కాడితే కాని డొక్కాడని వీరి జీవితాలు సముద్రపు వేటతో ముడిపడి ఉన్నాయి. ఏళ్ల తరబడి గుడిసెల్లో సముద్రపు ఆటుపోటులను ఎదుర్కొంటున్న వీరిలో 80 మంది ఇళ్లు కట్టుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే 20 మంది ప్రభుత్వం ఇచ్చిన రెండున్నర లక్షలు చాలవని ఇళ్లు కట్టుకోలేమనగా మిగిలిన 60 మంది కట్టుకుంటున్నారు. స్థలం తక్కువగా ఉన్నవారు రెండు గదులపై మరో రెండు గదులు నిర్మించుకుంటున్నారు. మంత్రి రవీంద్ర, మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్, టీడీపీ నాయకుడు విశ్వనాథపల్లి చిన్ని ఇళ్ల నిర్మాణానికి మత్స్యకారులకు ఊతం ఇస్తున్నారు. పట్టణంలో మొదటి విడతగా 1,850 ఇళ్లు మంజూరు చేస్తే వారిలో 600 మంది ఇళ్లు కట్టలేమని రాసి ఇచ్చారు. ఈ 600 ఇళ్లు వేరే వారికి కేటాయించేందుకు నిబంధనలు అడ్డు తగులుతున్నాయి.



గిలకలదిండిలో నిర్మాణమవుతున్న ఎన్టీఆర్ గృహాలు



14వ వార్డులో ప్రజలతో మాట్లాడుతున్న చైర్మన్ బాబాప్రసాద్

మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పేర్కొన్నారు. 14వ వార్డులో మంగళవారం చైర్మన్ పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్ల సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని కోరారు. టీడీపీ నాయకులు దింటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పల్లెతుమ్మలపాలెం యంపీయూపీ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తున్న ఏఎన్ఎం

విద్యార్థులు వ్యాక్సిన్లు వేయించుకోవాలి

మచిలీపట్నం-రూరల్: తట్టు, పొంగు వ్యాధి నివారణ కొరకు ప్రభుత్వం అందిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్లు విద్యార్థులు వేయించుకోవాలని హెచ్ఎం బి.వి.రాధాకృష్ణ అన్నారు. మండల పరిధిలోని యంపీయూపీ పల్లెతుమ్మలపాలెం పాఠశాలలో జరిగిన ఎంఆర్ వ్యాక్సిన్ల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మిజెల్స్, రూబెల్లా వ్యాధిని సమాజం నుంచి తరిమికొట్టడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఈ టీకాల కార్యక్రమం చేపట్టిందన్నారు. గ్రామంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరూ ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. బాలింతలు ఈ వ్యాక్సిన్లు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒడగు వీర్లలంకయ్య, ఉపాధ్యాయుడు సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

షియా ముస్లింలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

షియా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ లతఫ్‌హుస్సేన్

మచిలీపట్నం-రూరల్: షియా ముస్లింలకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని ఆల్ ఇండియా షియా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ లతఫ్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం ఇనుగుదురుపేటలోని బార్మ ఇ మామ్ పంజా వద్ద జరిగిన విలేఖరుల సమావేశంలో హుస్సేన్ మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చినట్టు ప్రభుత్వం రాయితీలు ఇవ్వాలన్నారు. ముస్లింల్లో కలిసి ఉన్న షియా ముస్లింలను మైక్రో మైనార్టీలుగా గుర్తించి అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు.

రంజాన్‌కు ఇచ్చే ప్రత్యేకతను మొహర్రంకు ఇచ్చి మసీదులు, పంజాల మరమ్మతుకు నిధులు కేటాయించాలని, విద్య, ఉద్యోగ పరంగా షియా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాల్లో షియా ముస్లింలకు స్థలాలు కేటాయించాలన్నారు. ఒక్క మచిలీపట్నంలోనే 230 ఎకరాల వక్ఫ్‌భూమి అన్యాక్రాంతం అయిందని, భూములకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షలపైన ఉన్న షియా ముస్లింలకు ప్రభుత్వం నామిటేడెట్ పోస్టులను కేటాయించి షియాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. దహన సంస్కారాలకు ప్రతి జిల్లాలో షియా ముస్లింలకు ఐదు ఎకరాల భూమిని కేటాయించాలన్నారు షియా ముస్లింల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృషికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘం పాటుపడుతోందన్నారు. ఆల్ ఇండియా షియా ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మీర్ హది అలీ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో షియాలకు ముస్లిం కార్పొరేషన్‌లో చోటు ఉన్నట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే షియా ముస్లింలకు చోటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మీర్జా తాఖీఆలీఖాన్, తాలీబ్ ఆలీ, అమీన్, మీర్జా ఖజీమ్ హుస్సేన్, ముతెహర్, తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న షియా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ లతఫ్‌హుస్సేన్

వాడపాలెంలో తల్లిపాల వారోత్సవాలు

మచిలీపట్నం-రూరల్: మండల పరిధిలోని వాడపాలెంలో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం జరిగాయి. తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు వివరించారు. ప్రతి తల్లి బిడ్డ ఆరోగ్యవంతమైన జీవితం కోసం తల్లిపాలు అందించాలన్నారు. ఎంపీటీసీ చిల్లా సీతారావమ్మ, సీతారామయ్య, కూనపురెడ్డి యానాదిరావు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సమన్వయ సమావేశం నిర్వహించాలి

మచిలీపట్నం-రూరల్: మండలంలో ఇప్పటి వరకు రెగ్యులర్ ఎంఈవో లేనందు వల్ల నూతనంగా వచ్చిన ఎంఈవో దుర్గాప్రసాద్, పాఠశాల యాజమాన్య కమిటీలతో కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలని ఎమ్డీవో సూర్యనారాయణకు పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు పులిగడ్డ వెంకటేశ్వరరావు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల వర్తింపు

ఎమ్డీవో సూర్యనారాయణ

మచిలీపట్నం-రూరల్: అర్హులందరికి ప్రభుత్వ పథకాల వర్తింపునకు కృషి చేస్తామని ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని పోతేపల్లి, పోతిరెడ్డిపాలెం, ఆరిశేపల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. గృహ నిర్మాణాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామాల్లో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారుల జాబితాను ఏఈ వెంకటేశ్వర్లు చదివి వినిపించారు. ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మాణాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తామన్నారు. సాధికార సర్వే ఆధారంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని పేర్కొన్నారు.

ఆయా గ్రామ సభల్లో సర్పంచులు శ్రీపతి చంద్రం, నరిశెట్టి రత్తయ్య, మేకా లవకుమార్, ఎంపీటీసీలు రాజారమేష్, పిప్పళ్ల నాగబాబు, ఏఈ వెంకటేశ్వరరావు, చండిక పాండురంగారావు, పులి బసవయ్య, అరిశేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు కోటప్రోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



పోతేపల్లి గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్డీవో సూర్యనారాయణ. చిత్రంలో ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, ఎంపీటీసీ పిప్పళ్ల నాగబాబు, శ్రీపతి చంద్రబాబు తదితరులు

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 5, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	84, 91, 101
చికెన్ విత్ స్కిన్	162
చికెన్ స్కిన్‌లెస్	172

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	79
రిటైల్ ధర	93
చికెన్ విత్ స్కిన్	130
చికెన్ స్కిన్‌లెస్	153

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,94,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,300
వెండి (కిలో)	రూ38,600
వెండి (10 గ్రా)	రూ.386

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.35

ఆరు అడుగుల కొండచిలువ హతం



ఆగిరిపల్లి: ఆగిరిపల్లి ప్రభుత్వప్రాథమిక వైద్యశాలలో మంగళవారం ఉదయం ఆరు అడుగుల కొండచిలువను స్థానికులు హతం చేశారు. ఆసుపత్రి ఆవరణలో కోడిపుంజును మింగి కదల్లేని స్థితిలోవున్న కొండచిలువను గమనించిన స్థానికులు పొలుగులతో కొండచిలువను పొడిచి చంపారు. ఆసుపత్రిలో ఇటీవల పాములసంచారం ఎక్కువ కావడంతో స్థానికులు భీతిల్లిపోతున్నారు.



కారుమబ్బులు కమ్ముతు ఉంటే..!!

చల్లపల్లి : కారుమబ్బులు కమ్ముకున్న వేళ వాతావరణం ఒక్కసారిగా చల్లబడి హాయిని గొలిపింది. మంగళవారం సాయంత్రం చల్లపల్లిలో వాతావరణం చల్లగా మారి ఆకాశం మబ్బులను కమ్ముకుంది. ఉదయం కొద్దిసేపు ఎండలు, మరికొద్దిసేపు చల్లదనం అన్నట్లుగా ఉండగా, సాయంత్రానికి వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఆకాశం మేఘావృతమై చల్లగాలులు వీయటంతో వర్షం పడితే వ్యవసాయానికి మేలు జరుగుతుందంటూ రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకున్న ఎన్‌ఆర్‌ఐ



మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన, అమెరికాలో స్థిరపడిన వెలగపూడి మోహన్ రామకృష్ణ మంగళవారం ఉదయం సందర్శించారు. ఆలయ అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు బుద్దు పవన్‌కుమారశర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికారు. ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు స్వామి చిత్రపటం, ప్రసాదాలను రామకృష్ణకు అందజేశారు. అవనిగడ్డ డీఎస్పీ ఖాదర్‌బాషా తదితరులు ఆయన వెంట ఉన్నారు.





దుర్గగుడిలో ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నకు, సినీ దర్శకుడు బోయపాటి శ్రీనుకు అమ్మవారి చిత్రపటం బహుకరిస్తున్న ఈవో సూర్యకుమారి

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సూర్యకుమారి, దేవస్థానం కమిటీ సభ్యులు వి.శంకర్‌బాబు, జి.పద్మశేఖర్, బి.ధర్మారావు, ఇ.సాంబశివరావు, ఆలయ అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ఉద్యోగులు వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ వేదపండితులు వారికి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, లడ్డు ప్రసాదం బహూకరించారు. దుర్గమ్మను దర్శించుకున్న వారిలో విజయవాడ అర్బన్ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, సినీ దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత రవీంద్రరెడ్డి తదితరులు వున్నారు.

దుర్గమ్మను దర్శించటానికి విచ్చేసిన దివ్యదర్శన యాత్రికులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రవేశపెట్టిన దివ్య దర్శనము పథకం ద్వారా పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి గ్రామానికి చెందిన యాత్రికులు అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు వి.శంకర్‌బాబు, జి.పద్మశేఖర్ బి.ధర్మారావు, ఇ.సాంబశివరావు ఆలయ మర్యాదాలతో వారిని అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం మల్లిఖార్జున మహామండపంలో వారికి వేదపండితులు అమ్మవారి ఆశీస్సులు అందజేశారు.

రైతు సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

పామర్రులో మినుముల కొనుగోలు కేంద్రం ప్రారంభం

అన్ని ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కల్పన

పామర్రు : రైతు సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. పామర్రు వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మినుముల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కల్పన మాట్లాడుతూ తూర్పు కృష్ణాలో రెండవ పంటగా మినుము సాగు అధికమని, ఆ కారణంచేత కూడలి ప్రాంతమైన పామర్రులో కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నిర్ణీత ప్రమాణాలకు లోబడి క్వింటాలు మినుములను రూ. 5 వేలకు రైతుల నుంచి ఈ కేంద్రంలో కొనుగోలు చేస్తారన్నారు. జిల్లాలో మినుము రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పంటకు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మినుము రైతులకు ఇబ్బంది లేకుండా వేగవంతమైన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ నిర్దేశిత ధరకంటే అధిక ధర లభిస్తే రైతులు తమ ఉత్పత్తులను ఎక్కడైనా విక్రయించుకోవచ్చన్నారు.



మినుముల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కల్పన

వారంలో నగదు చెల్లింపు

కొనుగోలు కేంద్రంలో మినుములు విక్రయించిన రైతులకు వారంలోనే నగదును చెల్లిస్తామని మార్కెటింగ్ డీఎం శ్రీనివాసరావు తెలిపారు. కేంద్రానికి వచ్చే రైతులు పట్టాదారు పాస్‌బుక్, సాగు ధృవీకరణ పత్రం, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్ నకలు తమతో తీసుకురావాలన్నారు. మినుములు విక్రయించగానే పత్రాల పరిశీలనానంతరం, రైతు బ్యాంక్ ఖాతాకు ఆన్‌లైన్‌లో నేరుగా నగదు జమ చేస్తామన్నారు. కేంద్రాలకు రైతులు పదే పదే రావాల్సిన అవసరం కూడా లేదన్నారు. ఎకరాకు 3 క్వింటాళ్ల మినుము సాధారణ దిగుబడి వచ్చినట్లుగా వ్యవసాయ శాఖ ధృవీకరించిందని, రైతు నుంచి ఎకరాకు 4 క్వింటాళ్ల వరకు, గరిష్టంగా 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేస్తామన్నారు.

విస్తృత ప్రచారం చేయాలి

మినుముల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పామర్రు పరిసర ప్రాంతాల రైతులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని విజయవాడ కనక దుర్గ దేవస్థాన పాలకవర్గ సభ్యుడు పామర్తి విజయశేఖర్ అన్నారు. రైతుల్లో అవగాహన కలిగించేందుకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ తూకం యంత్రాన్ని ప్రారంభించి, మినుములను ఎమ్మెల్యే కల్పన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మండపాక శంకరబాబు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి. మురళీకృష్ణ, ఏవో రంగనాథబాబు, టీడీపీ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ పరుచూరి లాల్‌కిషోర్, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలతో విస్తృత ప్రయోజనం

మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న కొనుగోలు కేంద్రాలతో రైతులకు విస్తృత ప్రయోజనాలు లభిస్తున్నాయని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వరప్రసాద్ అన్నారు. మినుములను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ సిద్ధమవగానే బహిరంగ మార్కెట్లో రూ. 4 వేలున్న మినుముల ధర కొన్ని రోజుల్లో రూ. 5 వేలను దాటిందన్నారు. దళారీ వ్యవస్థతో రైతు నష్టపోకూడదనే కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. కంకిపాడులో ఇటీవల పసుపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా, విశేష స్పందన రైతుల నుంచి వచ్చిందన్నారు. 76 వేల క్వింటాళ్ళ పసుపు కొనుగోలు చేసి రూ. 45 కోట్లు రైతులకు చెల్లించామన్నారు.

ఎన్టీఆర్ కాలనీ ప్రారంభం రేపు

ఆర్థిక మంత్రి యనమల రాక నేడు

తుంగలవారిపాలెం (అవనిగడ్డ రూరల్): నియోజకవర్గంలోని తుంగలవారిపాలెం గ్రామంలో తొలి ఎన్టీఆర్ గృహసముదాయాల కాలనీని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఈ నెల 10వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మంగళ వారం తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించే నిమిత్తం కాలనీకి వచ్చిన ఆయన కాలనీలోని మౌలిక సదుపాయాలపై గృహనిర్మాణ సంస్థ ఈఈ నాగేశ్వరరావు, డీఈ భానూజీరావుతో సమీక్షించారు. కాలనీకి విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం ఆవశ్యకతను సర్పంచ్ దోవారి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ భోగాది బుజ్జిబాబులు బుద్ధప్రసాద్ దృష్టికి తెచ్చారు. నియోజకవర్గంలోనే తొలి ఎన్టీఆర్ గృహ సముదాయాల కాలనీగా తుంగలవారిపాలెంలో రూపుదిద్దుకుంది. 2016 ఏప్రియల్ 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ కాలనీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు 15 నెలల కాలంలో కాలనీలో 24 గృహాలకు గానూ 19 గృహాలు పూర్తిస్థాయిలో నిర్మాణాలు అవ్వగా, మరో ఐదు గృహాలు వివిధ స్థాయిలో నిర్మాణ దశలో ఉన్నాయి. బుద్ధప్రసాద్ వెంట ఎంపీపీ బి.కనకదుర్గ, ఎంపీటీసీ గాజుల మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.



గృహసముదాయాలను పరిశీలిస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్



అప్పికట్లలో మరుగుదొడ్లు నిర్మించలేదంటూ ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

లబ్ధిదారుల సొమ్ము స్వాహా

- అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణం
- అధికారుల అండతో మొదటి దశ బిల్లులు సైతం చేజిక్కించుకున్న వైనం
- మండల ప్రత్యేక అధికారి సిఫార్సు చేసిన కాంట్రాక్టర్ చేతివాటం

పెదపారుపూడి : మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన నిధులు దారిమళ్లాయి. అప్పికట్ల గ్రామంలోని 30 మంది మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు మండల శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామంలో అందరికీ కలిపి మరుగుదొడ్లు నిర్మించేందుకు టాటా సంస్థ ముందుకు వచ్చింది అయితే మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌బాబు తన బంధువు విఘ్నేష్ కాంట్రాక్ట్ చేస్తున్నాడని, మంచిగా మరుగుదొడ్లు నిర్మిస్తాడని గ్రామస్థులతో చెప్పి కాంట్రాక్ట్ విఘ్నేష్‌కు స్పెషల్ ఆఫీసర్ సమక్షంలో అప్పగించారు. 30 మంది లబ్ధిదారుల నుంచి సదరు కాంట్రాక్టర్ ఒకొక్క మరుగుదొడ్డికి రూ. 7,500 చొప్పున 30 మరుగుదొడ్లకు రూ. 2.25 లక్షలు ముందుగానే తీసుకున్నాడు. కొద్దిమేర గోడల వరకు మరుగుదొడ్లు నిర్మించి వదిలేశాడు. అది జరిగి ఐదు నెలలు కావస్తున్నా ఇంత వరకు కాంట్రాక్టర్ గ్రామానికి వచ్చిన దాఖలాలు లేవు. దీనికితోడు లబ్ధిదారులకు వచ్చిన మొదటి బిల్లులు 30 మందికి రూ. 6 వేల చొప్పున రూ. 1.80 లక్షలు వారికి తెలియకుండానే అధికారుల అండతో చేజిక్కించుకున్నాడు. మరుగుదొడ్ల నిర్మాణంపై ఫోన్‌లో లబ్ధిదారులు అడిగితే ఇష్టమైతే కడతాను, లేకపోతే కట్టను మీ దిక్కున్న చోట చెప్పుకోండంటూ బెదిరించాడు. జిల్లా ఉన్నతాధికారులకు చెబితే అసలు కట్టనని బెదిరిస్తున్నాడని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ విషయమై జూన్ 29న మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ప్రత్యేక అధికారి ప్రసాద్‌బాబుకు లబ్ధిదారులు తమకు జరిగిన అన్యాయం గురించి తెలుపగా 15 రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చి పంపారు. అది జరిగి రెండు నెలలు అవుతున్నా కాంట్రాక్టర్ కాని, ప్రత్యేక అధికారి కాని గ్రామానికి రాలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. మండలంలో జరుగుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూసేందుకు నియమించిన ప్రత్యేక అధికారే ఇలా చేస్తే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఎలా జరుగుతాయని మండల వాసులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఈవిషయమై జిల్లా కలెక్టర్ చొరవ చూపి సదరు కాంట్రాక్టర్, అతనికి అండగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకుని మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలని కోరుతున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం : అప్పికట్ల గ్రామస్థులు

గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం విషయంలో కాంట్రాక్టర్ చేసిన అన్యాయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని లబ్ధిదారులు పేర్కొన్నారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సాయిల ప్రమీలారాణి ఆధ్వర్యంలో కొద్దిసేపు లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో కొడాలి లక్ష్మి, తట్టుకోళ్ళ దుర్గ, తోట దుర్గ, మాడపాటి కృష్ణమూర్తి, మసిముక్కు బాలవీరమ్మ, సాయిల గోగులమ్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘాటెక్కిన ఉల్లి

- కిలో రూ. 34
- రాత్రికి రాత్రే పెరిగిన ధర
- గుడివాడలో భారీగా నిల్వలు



(గుడివాడ) : నిత్యావసరంగా ఉండే ఉల్లి ధర మళ్లీ ఆకాశాన్ని అంటడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ధర తగ్గినప్పుడు సహజంగా 20 కిలోల ఉల్లి బ్యాగ్ కొనుక్కొని నిల్వ ఉంచుకోవడం చాలా మంది చేస్తుంటారు. జూన్ నెలలో ధర తగ్గడం వలన వర్షాకాలం కావడంతో ఉల్లి నిల్వ ఉంచుకునేందుకు వినియోగదారులు వెనుకంజ వేశారు. ధరలు తగ్గుముఖం పట్టడంతో దళారులు మాత్రం పెద్ద మొత్తంలో ఉల్లికొని నల్లబజార్లో దాచేశారు. గుడివాడలోని పలు ప్రాంతాల్లో భారీగా ఉల్లి నిల్వలు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. వాటిని తొక్కిపెట్టి కృత్రిమ కొరత సృష్టించడంతో ఉల్లి ధరకు కాళ్లొచ్చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా దిగుమతులు కొంతమేర తగ్గడం వలన దాన్ని ఆసరాగా తీసుకుని స్టాకిస్టులు ఉల్లిని రిటైల్ వ్యాపారులకు అమ్మే విషయంలో కొంత మందగొడి తనాన్ని కల్పించడం ద్వారా రేటు పెంచేసినట్టు సమాచారం.

పరోక్షంగా భారం

నిత్యం ఇంట్లో అవసరమైన ఉల్లి విషయాన్ని పక్కన పెడితే ఫలహార శాలల్లో పరిస్థితులు తారుమారయ్యాయి. గతంలో ఉల్లి అధిక ధర అమ్మినప్పుడు ఉల్లి వినియోగించే ఫలహారాల ధరలు ఆకాశాన్నంటాయి. ఇటీవల ఉల్లి తగ్గినా ఫలహార శాలల్లో ఉల్లి వినియోగించే ఫలహారాల రేట్లు తగ్గలేదు. ఈ క్రమంలో ప్రస్తుతం ఉల్లి ధరలు పెరిగితే మాత్రం ఫలహార శాలల్లో మరోసారి ఉల్లి వినియోగించే ఫలహారాల ధర మోతెక్కే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో ఉదయం, సాయంత్రం ఫలహారాలు సేవించే వారిపై పరోక్షంగా ఉల్లి ధర అదనంగా పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మొత్తంమీద ఉల్లి ధరలు పెరుగుదల, తగ్గుదల, సగటు జీవులపై అత్యధిక ప్రభావం చూపిస్తున్నాయి.

ఆలతో ఒత్తిడి లేని విద్య

పరిటాల ఎంపీయూపీ పాఠశాలలో ఆనంద లహరి అభ్యాసనను ప్రారంభించిన మంత్రి దేవినేని ఉమా


ఆనంద లహరి తరగతి గదిని ప్రారంభిస్తున్న మంత్రి దేవినేని ఉమా

కంచికచర్ల: ఆనంద లహరి (ఆల) అభ్యాసన వల్ల ఎలాంటి ఒత్తిడి లేకుండా కృత్యాధార విధానంలో పిల్లలకు విద్య అందుతుందని, రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో ఆల అభ్యాసన విద్యా విధానాన్ని అమలు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. విద్యా విధానంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి రాష్ట్రంలో రిషి వ్యాలీ విద్యా బోధన అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. కంచికచర్ల మండలం పరిటాల ఎంపీయూపీ పాఠశాలలో మంగళవారం ఆయన ఆనంద లహరి అభ్యాసన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఒత్తిడి లేకుండా, బొమ్మలు, ఆట పాటల ద్వారా విద్యార్థులు చదువుకుంటున్న తీరు చూసి మంత్రముగ్ధుడయ్యారు. ఒకటి, రెండు తరగతుల పిల్లలు సైతం తడుముకోకుండా ప్రశ్నలకు సమాధానం చెప్పటం, ట్యాబ్‌ల ద్వారా బొమ్మలను గుర్తించి, అక్షరాలు కూర్చి వాటి పేర్లను సూచిస్తుండటంతో ఆశ్చర్యపోయారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్య కోసం ఏటా రూ. 20 వేల నుంచి 22 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుండగా, ఇందులో ఉపాధ్యాయులు జీత భత్యాలకే రూ. 17 వేల కోట్లు ఖర్చు అవుతున్నట్టు చెప్పారు. ఒకటి రెండు తరగతుల విద్యార్థులు కూడా ట్యాబ్‌లతో చదువుకోవటం చూస్తుంటే చాలా ఆశ్చర్యమేస్తున్నదని అంటూ మన పిల్లల్లో తెలివి తేటలకు కొదవ లేదని, శక్తియుక్తులు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. రిషి వ్యాలీ విధానం వల్ల ముఖ్యంగా విద్యార్థులపై ఒత్తిడి లేకపోగా, బిడియం, భయం పోతుందని, ధైర్యంతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుందని, చదువు మానేయాలన్న ఆలోచన విద్యార్థులకు రాదన్నారు. ప్రభుత్వం సకల సదుపాయాలు ఏర్పాటు చేయాలంటే చాలా కష్టమని, ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు సహకారం అందచేయాలని కోరారు.

సర్వశిక్షాభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ, రిషి వ్యాలీ విద్యాబోధనను పలు దేశాలతో పాటుగా యుఎస్ఓ సైతం సులువైన, తేలికైన పద్ధతిగా గుర్తించదన్నారు. ఈ విధానం కర్నాటక, తమిళనాడుల్లో విజయవంతంగా అమలవుతోందని చెప్పారు. మూడు దశాబ్దాల క్రితం పద్మనాభరావు, రమ దంపతులు ప్రవేశపెట్టిన ఈవిధానంపై జర్మనీ యూనివర్శిటీ పరిశోధన కూడా చేసిందన్నారు.

ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్రంలో 37 వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలు ఉండగా, 50 శాతం పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. మన విద్యావిధానంలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు బోధించటం కష్టమని చెప్పారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఆల అభ్యాసనకు పరిటాల పాఠశాలను ఎంపిక చేయటం అదృష్టమని, విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిషి విద్యా సంస్థల డైరెక్టర్లు పద్మనాభరావు, రమ, సాంకేతిక సలహాదారుడు సందీప్, విద్యాశాఖ జేడీ మధుసూదనరావు, సర్పంచ్ తంగిరాల పద్మావతి, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఎంపీటీసీ సభ్యుడు పుల్లారావు, డీఈవో దేవానందరెడ్డి, అకడమిక్ మానటరింగ్ ఆఫీసర్ సలార్, డీవైఈవో చంద్రకళ, ఎంఈవో చిట్టిబాబు, పాఠశాల హెచ్‌ఎం షీలా, ఎస్ఎస్‌ఏ, ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు, ఆల మాస్టర్ కోచ్‌లు, కోర్‌టీం సభ్యులు, రిసోర్స్‌పర్సన్స్ పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యలో ప్రమాణాలు పెంచేందుకు..

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కె.సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రాథమిక విద్యలో ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు చెప్పారు. రిషి వ్యాలీ తరహా విద్యాబోధన అమలుకు సంబంధించి వందలాది మంది ఉపాధ్యాయులు, వేలాది గంటలు ఎంతో శ్రమించి పాఠ్యాంశాలను రూపొందించారని చెప్పారు. రాష్ట్రంలో 52 డెమో పాఠశాలల్లో ఆల అభ్యాసన కార్యక్రమం ప్రారంభమైందని, ఈ ఏడాది 1,342 పాఠశాలల్లో అమలు చేస్తామని, తర్వాత అన్ని పాఠశాలల్లో ప్రవేశపెడతామని చెప్పారు.


ఆల అభ్యాసన విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి దేవినేని ఉమా

శైవ, బౌద్ధక్షేత్రాలను సందర్శించిన జపాన్ ప్రొఫెసర్లు


శిల్పసంపదను కెమెరాలో చిత్రీకరిస్తున్న ప్రొఫెసర్లు

ఘంటసాల : ఘంటసాలలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శైవ, బౌద్ధక్షేత్రాలను జపాన్ దేశానికి హీరోష్మ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నాకో ఈకో, ప్రొఫెసర్ డాక్టర్ పార్క్‌లు మంగళవారం సందర్శించారు. దక్షిణభారతదేశంలోని రెండు, మూడు శతాబ్దాలకు చెందిన హిందూ, బౌద్ధమతాలకు చెందిన నిర్మాణాల పరిశోధన నిమిత్తం వచ్చినట్లు వారు వివరించారు. ఈ పరిశోధనకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకున్నట్లు చెప్పారు. బౌద్ధక్షేత్రంలో ఉన్న శిల్పసంపద వివరాలను, జలధీశ్వరస్వామి ఆలయ ప్రాశ్యస్త్యాన్ని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ వారికి వివరించారు. బౌద్ధ మ్యూజియంలో భద్రపర్చిన 60 శిల్పాలను వాటి వివరాలను నమోదు చేశారు. అంతేకాకుండా జలధీశ్వరస్వామి దేవాలయాన్ని, ఏకపీఠంపై కొలువై ఉన్న శివ పార్వతులను, కాలభైరవుని విగ్రహాన్ని, నరసింహస్వామి విగ్రహానికి సంబంధించిన వివరాలను చిత్రీకరించి వివరాలను పొందుపర్చుకున్నారు. ఈ సందర్భంగా బౌద్ధభిక్షువు బంతేజీ ప్రత్యేక పూజలు చేశారు. జలధీశ్వరస్వామి దేవాలయంలో అర్చకులు మొవ్వ ఉమామహేశ్వరరావు స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించి, ప్రొఫెసర్లను శేసవస్త్రాలతో సత్కరించి స్వామి, అమ్మవార్ల జ్ఞాపికలను అందజేశారు.

కోటమైసమ్మ జాతర ప్రారంభం



పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్ సెంటర్ సమీపంలోని పాలిగడ్డపై వేంచేసివున్న కోటమైసమ్మ జాతర మంగళవారం నుంచి వైభవంగా ప్రారంభం అయింది. మూడురోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామంలో ఊరేగింపు నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పలువురు భక్తులు అమ్మవారికి బోనాలు చెల్లించారు.

విద్యాగణపతికి పుష్పాభిషేకం నేడు

లక్ష్మీపురం(చల్లపల్లి) : లక్ష్మీపురంలోని స్వయంభూ మహా విద్యాగణపతి స్వామి దేవాలయంలో స్వామి =కి బుధవారం విశేష పూజలు, పుష్పాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. విద్యాగణపతి స్వామి స్వయంభువుగా దర్శనమిచ్చిన శ్రావణ బహుళ విదియ కావటంతో బుధవారం విశేష పూజలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. ఉదయం ఆరు గంటలకు నిత్యార్చన, విశేష అభిషేకం, 8 గంటల నుంచి 16 రకాల పుష్పాలతో పుష్పాభిషేకం, మూర్తి హోమము, గణపతి హోమము, మధ్యాహ్నం తీర్థప్రసాద వినియోగం జరుగుతుందని వివరించారు. భక్తులు స్వయంగా పుష్పములను తీసుకువచ్చి పుష్పాభిషేకంలో పాల్గొనవచ్చని తెలిపారు.


వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు, పక్కన వీక్షిస్తున్న భక్తులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

పెనుగంచిప్రోలు: మండలంలోని ముళ్ళపాడు గ్రామంలోని రామాలయం వద్ద వేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం మంగళవారం కన్నులపండుగ్గా నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం వారి సంయుక్త ఆధ్వర్యంలో స్వామి కల్యాణాన్ని కన్నులపండుగ్గా నిర్వహించారు. పెనుగంచిప్రోలుకు చెందిన కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థాన అర్చకులు పరాంకుశం సీతారామానుజాచార్యులు వేదమంత్రాలతో కల్యాణమహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కోట మహిషాసురమర్దనికి ప్రత్యేకపూజలు

(నూజివీడు టౌన్): శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకుని నూజివీడు కోట మహిషాసురమర్ధిని అమ్మవారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గాజుల అలంకారం చేసిన రుత్వికులు ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు విశేష సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.



సినిమాలు

నటరాజ్	: ఇదేం దెయ్యం
రేవతి	: దువ్వాడ జగన్నాథం
మినీ రేవతి	: నక్షత్రం
వినాయక్	: దర్శకుడు
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: రాజు నేనే మంత్రి నేనే
రామ్‌శాంతి	: గ్రీన్‌కార్డ్
బృందావన్	: శమంతకమణి
రామరాజు	: వాసుకి



నిజమవుతున్న ఇంటి కల

- గిలకలదిండిలో పక్కా ఇళ్లుగా మారుతున్న గుడిసెలు
- ఎన్‌టీఆర్ ఇళ్లు నిర్మించుకుంటున్న మత్స్యకారులు

మచిలీపట్నం-టౌన్: దశాబ్దాలుగా పూరిగుడిసెల్లో ఉంటున్న గిలకలదిండి వాసులు ప్రభుత్వం ఇచ్చిన ఆసరాతో పక్కా ఇళ్లు నిర్మించుకుంటున్నారు. తరచు తుపానులు, ఈదురుగాలులకు గురయ్యే గిలకలదిండి వాసులు అప్పో సొప్పో చేసి పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. కడలి కష్టాల నుంచి బయటపడేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ ఇళ్ల పథకం కింద పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. పట్టణంలోని 18వ వార్డు గిలకలదిండి ప్రాంతంలో ఎక్కువ మంది మత్స్యకారులే. రెక్కాడితే కాని డొక్కాడని వీరి జీవితాలు సముద్రపు వేటతో ముడిపడి ఉన్నాయి. ఏళ్ల తరబడి గుడిసెల్లో సముద్రపు ఆటుపోటులను ఎదుర్కొంటున్న వీరిలో 80 మంది ఇళ్లు కట్టుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే 20 మంది ప్రభుత్వం ఇచ్చిన రెండున్నర లక్షలు చాలవని ఇళ్లు కట్టుకోలేమనగా మిగిలిన 60 మంది కట్టుకుంటున్నారు. స్థలం తక్కువగా ఉన్నవారు రెండు గదులపై మరో రెండు గదులు నిర్మించుకుంటున్నారు. మంత్రి రవీంద్ర, మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్, టీడీపీ నాయకుడు విశ్వనాథపల్లి చిన్ని ఇళ్ల నిర్మాణానికి మత్స్యకారులకు ఊతం ఇస్తున్నారు. పట్టణంలో మొదటి విడతగా 1,850 ఇళ్లు మంజూరు చేస్తే వారిలో 600 మంది ఇళ్లు కట్టలేమని రాసి ఇచ్చారు. ఈ 600 ఇళ్లు వేరే వారికి కేటాయించేందుకు నిబంధనలు అడ్డు తగులుతున్నాయి.



గిలకలదిండిలో నిర్మాణమవుతున్న ఎన్టీఆర్ గృహాలు



14వ వార్డులో ప్రజలతో మాట్లాడుతున్న చైర్మన్ బాబాప్రసాద్

మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పేర్కొన్నారు. 14వ వార్డులో మంగళవారం చైర్మన్ పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్ల సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని కోరారు. టీడీపీ నాయకులు దింటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పల్లెతుమ్మలపాలెం యంపీయూపీ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తున్న ఏఎన్ఎం

విద్యార్థులు వ్యాక్సిన్లు వేయించుకోవాలి

మచిలీపట్నం-రూరల్: తట్టు, పొంగు వ్యాధి నివారణ కొరకు ప్రభుత్వం అందిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్లు విద్యార్థులు వేయించుకోవాలని హెచ్ఎం బి.వి.రాధాకృష్ణ అన్నారు. మండల పరిధిలోని యంపీయూపీ పల్లెతుమ్మలపాలెం పాఠశాలలో జరిగిన ఎంఆర్ వ్యాక్సిన్ల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మిజెల్స్, రూబెల్లా వ్యాధిని సమాజం నుంచి తరిమికొట్టడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఈ టీకాల కార్యక్రమం చేపట్టిందన్నారు. గ్రామంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరూ ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. బాలింతలు ఈ వ్యాక్సిన్లు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒడగు వీర్లలంకయ్య, ఉపాధ్యాయుడు సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

షియా ముస్లింలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

షియా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ లతఫ్‌హుస్సేన్

మచిలీపట్నం-రూరల్: షియా ముస్లింలకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని ఆల్ ఇండియా షియా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ లతఫ్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం ఇనుగుదురుపేటలోని బార్మ ఇ మామ్ పంజా వద్ద జరిగిన విలేఖరుల సమావేశంలో హుస్సేన్ మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చినట్టు ప్రభుత్వం రాయితీలు ఇవ్వాలన్నారు. ముస్లింల్లో కలిసి ఉన్న షియా ముస్లింలను మైక్రో మైనార్టీలుగా గుర్తించి అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు.

రంజాన్‌కు ఇచ్చే ప్రత్యేకతను మొహర్రంకు ఇచ్చి మసీదులు, పంజాల మరమ్మతుకు నిధులు కేటాయించాలని, విద్య, ఉద్యోగపరంగా షియా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాల్లో షియా ముస్లింలకు స్థలాలు కేటాయించాలన్నారు. ఒక్క మచిలీపట్నంలోనే 230 ఎకరాల వక్ఫ్‌భూమి అన్యాక్రాంతం అయిందని, భూములకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షలపైన ఉన్న షియా ముస్లింలకు ప్రభుత్వం నామిటేడెట్ పోస్టులను కేటాయించి షియాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. దహన సంస్కారాలకు ప్రతి జిల్లాలో షియా ముస్లింలకు ఐదు ఎకరాల భూమిని కేటాయించాలన్నారు షియా ముస్లింల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృషికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘం పాటుపడుతోందన్నారు. ఆల్ ఇండియా షియా ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మీర్ హది అలీ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో షియాలకు ముస్లిం కార్పొరేషన్‌లో చోటు ఉన్నట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే షియా ముస్లింలకు చోటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మీర్జా తాఖీఆలీఖాన్, తాలీబ్ ఆలీ, అమీన్, మీర్జా ఖజీమ్ హుస్సేన్, ముతెహర్, తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న షియా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ లతఫ్‌హుస్సేన్

వాడపాలెంలో తల్లిపాల వారోత్సవాలు

మచిలీపట్నం-రూరల్: మండల పరిధిలోని వాడపాలెంలో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం జరిగాయి. తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు వివరించారు. ప్రతి తల్లి బిడ్డ ఆరోగ్యవంతమైన జీవితం కోసం తల్లిపాలు అందించాలన్నారు. ఎంపీటీసీ చిల్లా సీతారావమ్మ, సీతారామయ్య, కూనపురెడ్డి యానాదిరావు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సమన్వయ సమావేశం నిర్వహించాలి

మచిలీపట్నం-రూరల్: మండలంలో ఇప్పటి వరకు రెగ్యులర్ ఎంఈవో లేనందు వల్ల నూతనంగా వచ్చిన ఎంఈవో దుర్గాప్రసాద్, పాఠశాల యాజమాన్య కమిటీలతో కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలని ఎమ్డీవో సూర్యనారాయణకు పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు పులిగడ్డ వెంకటేశ్వరరావు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

అర్హులందరికి ప్రభుత్వ పథకాల వర్తింపు

ఎమ్డీవో సూర్యనారాయణ

మచిలీపట్నం-రూరల్: అర్హులందరికి ప్రభుత్వ పథకాల వర్తింపునకు కృషి చేస్తామని ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని పోతేపల్లి, పోతిరెడ్డిపాలెం, ఆరిశేపల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. గృహ నిర్మాణాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామాల్లో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారుల జాబితాను ఏఈ వెంకటేశ్వర్లు చదివి వినిపించారు. ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మాణాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తామన్నారు. సాధికార సర్వే ఆధారంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని పేర్కొన్నారు.

ఆయా గ్రామ సభల్లో సర్పంచులు శ్రీపతి చంద్రం, నరిశెట్టి రత్తయ్య, మేకా లవకుమార్, ఎంపీటీసీలు రాజారమేష్, పిప్పళ్ల నాగబాబు, ఏఈ వెంకటేశ్వరరావు, చండిక పాండురంగారావు, పులి బసవయ్య, అరిశేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు కోటప్రోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



పోతేపల్లి గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్డీవో సూర్యనారాయణ. చిత్రంలో ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, ఎంపీటీసీ పిప్పళ్ల నాగబాబు, శ్రీపతి చంద్రబాబు తదితరులు

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

మచిలీపట్నం-టౌన్: విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని చిలకలపూడి ఎస్సై పి.సురేష్ అన్నారు. స్థానిక చిలకలపూడిలోని వరలక్ష్మి పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహనా సదస్సు జరిగింది. ఈ సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ, జూనియర్లను సీనియర్స్ కళాశాలలోకి ప్రేమతో, సోదర భావంతో ఆహ్వానించాలన్నారు. జూనియర్లను ర్యాగింగ్ చేస్తే చట్టరీత్యా శిక్షకు గురవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ సిహెచ్.కృష్ణమూర్తి అధ్యక్షత వహించిన ఈ సదస్సులో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి రోజు విడిచి రోజు తాగునీరు

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: కౌన్సిలర్లు, ప్రజల కోరిక మేరకు బుధవారం నుంచి బందరు పట్టణంలో రోజు విడిచి రోజు తాగునీరు అందించేందుకు ప్రణాళిక రూపొందించామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. చైర్మన్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల బృందం మంగళవారం రామరాజు పాలెం ఛానెల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రామరాజు పాలెం ఛానల్‌కు ఎగువన కాలువ కట్టకు రైతులు గండ్లు వేస్తున్నారన్నారు. దీనివల్ల బందరు కాలువకు ఆశించినంత నీరు వచ్చే అవకాశాలు లేవన్నారు. బందరు కాలువలో నీటిని పుట్లమ్మ చెరువులో నింపి శుద్ధి చేసి రిజర్వాయర్లకు పంపుతున్నామన్నారు. పుట్లమ్మ చెరువులో నీరు తగ్గిపోతే తరకటూరు సమ్మర్ స్టోరేజ్ నుంచి నీటిని వాడుకోవాల్సి ఉంటుందన్నారు. మునిసిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు మాట్లాడుతూ, ప్రతి రోజూ కుళాయిలకు తాగునీరు సరఫరా చేయడం వల్ల ఆశించినంత ప్రెషర్ ఉండటం లేదని, అందువల్ల ఇంజనీర్లు రోజు విడిచి రోజు నీరు ఇవ్వడం సముచితమన్నారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకుని సహకరించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, ఫ్లోర్‌లీడరు పల్లపాటి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు నారగాని ఆంజనేయప్రసాద్, ఎంఏ త్రినాథ్, డీఈ వెంకటరాజు, ఏఈ వరప్రసాద్, నాయకులు కాసాని భాగ్యారావు, తదితరులు పాల్గొన్నారు.


వీరంకిలాకు వద్ద కాలువను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, వైస్ చైర్మన్ కాశీవిశ్వనాథం, కమిషనర్ జశ్వంతరావు తదితరులు

గుట్కాలు, ఖైనీ విక్రయిస్తే కఠిన చర్యలు

ఆర్‌పేట సీఐ వాసవి

మచిలీపట్నం-టౌన్: కిరాణా షాపుల్లో గుట్కాలు, ఖైనీ, పాన్ మసాలా ప్యాకెట్లు అమ్మితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆర్‌పేట సీఐ వాసవి అన్నారు. గుట్కా, ఖైనీ విక్రయాలకు వ్యతిరేకంగా బందరు కూల్ డ్రింక్స్, సోడా, బీడీ, కిళ్లీ వర్తక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సీఐ వాసవి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, రెండుసార్లు గుట్కాప్యాకెట్లు అమ్ముతూ పోలీసులకు చిక్కిన వారిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా నుంచి బహిష్కరిస్తామన్నారు. ఆర్‌పేట ఎస్సై ఎండి.హబీబ్ బాషా మాట్లాడుతూ, పొగాకు, ఇతర ఉత్పత్తులను లైసెన్సు లేకుండా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. పట్టణంలో ఇటీవల గుట్కా విక్రయిస్తున్న వారిని అరెస్టు చేశామన్నారు. సంఘ గౌరవాధ్యక్షుడు నాలి మాధవరావు, అధ్యక్షుడు వి.రామారావు, కార్యదర్శి చలమలశెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు అనుమకొండ సత్యనారాయణ, కోశాధికారి పసుమర్తి ఆనంద్, సహాయ కార్యదర్శి జి.దుర్గానాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముడుపులు తీసుకోవడం లేదు

మచిలీపట్నం-రూరల్: ఎన్‌టీఆర్ ఇళ్ల మంజూరుకు ప్రజాప్రతినిధులు ముడుపులు తీసుకోవడం లేదని పెదపట్నం సర్పంచ్ గడిదేశి సంధ్య, ఎంపీటీసీ చేబోయిన అరుణకుమారి తదితరులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెదపట్నంకు 50 ఇళ్లు మంజూరు అయ్యాయని, లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రజాప్రతినిధులుగా తమ సహకారం అందిస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధి కోసమే పనిచేస్తున్నామని పనుల కోసం డబ్బు తీసుకోవడం లేదని అన్నారు.

కాలిన గాయాలతో మహిళ మృతి

మచిలీపట్నం-టౌన్: కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మంగళవారం మృతి చెందింది. ఎస్సై నారాయణస్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇనకుదురుపేటకు చెందిన సుగుణ ఈనెల 3న గ్యాస్ స్టౌపై వంట చేస్తుండగా చీరకు నిప్పంటుకుంది. కాలిన గాయాలైన ఆమెను జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కలుపు నివారణపై దృష్టి సారించాలి

వెంకటాపురం (మోపిదేవి): ఖరీఫ్ సీజన్‌లో వరి పంటలో వెదసాగు విధానం చేపట్టిన రైతులు కలుపు నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే ఆశించిన దిగుబడులు సాధించగలుగుతారని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు చెప్పారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా మండలంలోని వెంకటాపురం విచ్చేశారు. గ్రామంలో వెదసాగు విధానంలో సాగు చేస్తున్న వరి పొలాలను సందర్శించి కలుపు నివారణపై రైతులకు పలు సూచనలు చేశారు. వెదసాగు విధానంలో కలుపు యాజమాన్యం పట్టించటం ఎంతో ప్రధానమైనదని, 15 రోజులకొకపర్యాయం, 21 రోజులకు రెండో విడత కలుపు నివారణ మందును పిచికారి చేయాలన్నారు. నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, భూసార పరీక్షలకనుగుణంగా సస్యరక్షణ పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొందుతారని విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మల్లిక్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 8 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 8 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 8 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223191, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 8 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

ఇంటర్వ్యూ

శాంతి భద్రతలపై గట్టి చర్యలు తీసుకుంటున్నాం

సాయిప్రసాద్, సీఐ, ఇనకుదురుపేట పోలీసుస్టేషన్



ప్ర. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉంది

జ. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే సందర్భాలలో గట్టి చర్యలు తీసుకుంటున్నాం. శారదానగర్‌లో ఇరువర్గాల మధ్య తగాదాలు జరిగాయి. బైండోవర్ కేసులు నమోదు చేశాం

ప్ర. ఇటీవల ఇళ్ల తాళాలు పగులకొట్టి చోరీలు జరుగుతున్నాయి

జ. ఇళ్లకు తాళాలు వేసి పొరుగూళ్లకు వెళ్లే వారు పోలీసుస్టేషన్‌లో తెలపమని చెప్పాం. అలా చేయడం లేదు

ప్ర. స్టేషన్ పరిధిలో మందుగుండు సామాను తయారు చేసే వారిని అరెస్టు చేశారు. అయితే మళ్లీ వారు ఆ పనులను కొనసాగిస్తున్నారని తెలుస్తోంది

జ. కొజ్జిలిపేటలో మందుగుండు సామాను తయారు చేసే వారిపై చర్యలు కొనసాగిస్తాం. మందుగుండు సామాను తయారు చేస్తే ఈసారి కఠినమైన చర్యలు తీసుకుంటాం

ప్ర. వినాయక చవితి పందిళ్ల ఏర్పాటులో ఏవిధమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు

జ. వినాయక చవితి పందిళ్లు వేసే వారు ముందుగా అనుమతి తీసుకోవాలి. మైకు పెట్టేందుకు, నిమజ్జనం ఊరేగింపు జరిపేందుకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలి

- మచిలీపట్నం-టౌన్


పి.టి.పాలెంలో గ్రామసభలో పాల్గొన్న తహసీల్దారు నారదముని, సర్పంచ్ వీర్లలంకయ్య తదితరులు

రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

తహసీల్దారు నారదముని

మచిలీపట్నం-రూరల్: మీ ఇంటికి - మీభూమి ద్వారా రైతులు పొలాల సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దారు నారదముని అన్నారు. మండల పరిధిలోని కె.పి.టి.పాలెం, పి.టి.పాలెంలో జరిగిన రెవెన్యూ గ్రామ సభల్లో తహసీల్దారు మాట్లాడుతూ, భూమి విస్తీర్ణంలో మార్పులు, అడంగల్‌లో పేర్లు నమోదు తదితర సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. వారసత్వ హక్కుల ద్వారా వచ్చిన భూములకు సైతం ఆధారాలు పక్కాగా ఉంటే సమస్యను పరిష్కరిస్తామన్నారు. మీ సేవ కేంద్రాల్లో అప్లికేషన్ దరఖాస్తు చేసి రెవెన్యూ అధికారులకు ఖచ్చితమైన భూమి పత్రాలు అందిస్తే తక్షణమే భూ సమస్యలు పరిష్కరించగలుగుతామన్నారు. కె.పి.టి.పాలెంలో 71 మంది రైతులు తమ సమస్యలపై అర్జీలు చేసినట్లు పేర్కొన్నారు. వీఆర్వోలు నంగెగడ్డ శ్రీనివాస్, ఆర్‌ఐ అనూరాధ, సర్పంచ్ ఒడుగు వీర్లలంకయ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రెండేళ్లుగా ఒకరి పింఛను మరొకరికి...

అధికారులకు వృద్ధురాలి మొర

మచిలీపట్నం-టౌన్: ఒక వృద్ధురాలికి ఇవ్వాల్సిన పింఛను మరొకరికి ఇస్తున్న వైనమిది. ఒక నెలో రెండు నెలలో కాదు.. రెండేళ్ల పాటు ఇలా ఇచ్చారు. కనీసం వేలి ముద్రలు తీసుకునే సమయంలో నైనా గ్రామ స్థాయి అధికారులు పింఛను ఎవరిదో తెలుసుకోలేక పోయారు. పేరు దగ్గరగా ఉండటంతో ఈ తప్పిదం చోటుచేసుకుందని తెలుస్తోంది. దీనిపై మంగళవారం డీఆర్‌డీఏ పీడీకి బాధితురాలు రేమల్లి మరియమ్మ ఫిర్యాదు చేసింది. గుడివాడ మండలం వలివర్తిపాడుకు చెందిన రేమల్లి మరియమ్మ 2015లో వృద్ధాప్య పింఛనుకు దరఖాస్తు చేసుకుంది. అదే సంవత్సరంలో మరియమ్మకు పింఛను మంజూరయింది. అయితే అదే గ్రామంలో నివసిస్తున్న రేమల్లి మేరిమ్మకు ఆ పింఛను ఇస్తున్నారు. తనకు పింఛను మంజూరైన సంగతి తెలియక గత రెండేళ్లుగా మరియమ్మ పింఛను కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉంది. రెండేళ్ల క్రితమే తనకు పింఛను మంజూరైందని ఇటీవల తెలిసి ఆమె విస్తుపోయింది. రెండేళ్ల తరువాత గుడివాడ ఎమ్పీవో జరిగిన తప్పును గుర్తించారు. మంగళవారం బాధితురాలు డీఆర్‌డీఏ పీడీకి తన సమస్యను విన్నవించుకుంది. దీనిపై పీడీ చంద్రశేఖరరాజు స్పందించారు. వెంటనే మరియమ్మకు పింఛను ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే

7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్

15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు

17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు

19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్

20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు

21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862

22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862

23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919

25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజీ
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం

27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908

29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909

30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25

31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866

33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16

34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922

35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు

36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6

42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937

43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు

44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు

45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29

47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు

48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923

49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947

50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

			25) 1	34) 3	43) 3
1) 4	9) 3	17) 2	26) 1	35) 1	44) 1
2) 3	10) 3	18) 2	27) 3	36) 2	45) 3
3) 1	11) 2	19) 1	28) 2	37) 3	46) 3
4) 4	12) 3	20) 3	29) 2	38) 3	47) 2
5) 1	13) 2	21) 3	30) 1	39) 3	48) 2
6) 3	14) 2	22) 4	31) 2	40) 3	49) 1
7) 2	15) 2	23) 4	32) 4	41) 1	50) 3
8) 3	16) 1	24) 4	33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 30

బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5

అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.

వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: ఏడాది

ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 128

పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 24

డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3

అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.

ట్రైనింగ్: ఏడాది

స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.

ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 46

పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.

వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.

ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న

వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562

వెబ్‌సైట్: www.jntbgri.res.in

ఆంధ్రజ్యోతి
17
పెడన
కృష్ణా । బుధవారం 9 ఆగస్టు, 2017
పెడన । బంటుమిల్లి । కృత్తివెన్ను । గూడూరు

పీయూసీ చైర్మన్‌గా ఎమ్మెల్యే కాగిత

బంటుమిల్లి: పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు నియమితులయ్యారు. ఏపీ మెజిస్ట్రేటివ్ అసెంబ్లీ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు 2016-17లో పీయూసీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడంతో ఈ ఏడాది కూడా చైర్మన్‌గా కొనసాగాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ మెజిస్ట్రేటివ్ అసెంబ్లీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు కాగితకు అభినందనలు తెలిపారు.

గ్రామాల్లో మీ ఇంటికి - మీ భూమి


గురువిందగుంట గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ అచ్యుతరావు

పెడన రూరల్: మండలంలోని గురివిందగుంట, కుమ్మరిగుంట గ్రామాల్లో మంగళవారం మీ ఇంటికి -మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల వద్దకు ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ, ఆర్ఐ అనీల్‌కుమార్, సర్వేయర్ ఫర్వీన్ సుల్తానా, వీఆర్వోలు పాల్గొన్నారు.

అర్తమూరులో 28 అర్జీలు

బంటుమిల్లి: మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అర్తమూరు గ్రామంలో 28 అర్జీలు వచ్చినట్టు తహసీల్దార్ శేఖరరావు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో పలువురు రైతులు తమ భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బొర్రా రమేష్, ఆర్ఐ వనజాక్షి, సర్వేయర్ దాస్, వ్యవసాయశాఖ ఇన్‌చార్జి ఏవో అనంతలక్ష్మి, వీఆర్వో దాసు, భూపతి రమేష్ పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే..

గూడూరు: భూ సమస్యల పరి ష్కారం కోసమే ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహిస్తోం దని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిధి లోని రాయవరం, కంచాకోడూరు గ్రామా ల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడంగల్, 1-బి లో తమ పేర్లు నమోదు కోసం 47 మంది రైతులు అర్జీలను తహసీల్దార్‌కు అందజే శారు. వీటిని తమ రెవెన్యూ రికార్డులతో పరిశీలించి సక్రమంగా ఉన్న వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తహసీల్దార్ పెద్ది రోజా పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తమ్మిశెట్టి వరలక్ష్మి, కోళ్ల శ్రీనివాసరావు, ఆర్ఐ సత్యనారాయణ, వీఆర్వో ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు మొక్కల పంపిణీ


పంపిణీకి మొక్కలను సిద్ధం చేస్తున్న కూలీలు

బంటుమిల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ఆయా గ్రామాల మహిళా సంఘాలకు మంగళవారం మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్లకిరువైపులా కిలోమీటరు పొడవున ఐదు మీటర్ల దూరంలో మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో డ్వాక్రా మహిళా సంఘాలకు మొక్కలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలకు నీరు పోసే బాధ్యత పంచాయతీలకు అప్పగించారు. మండలంలో దాదాపు 5800 మొక్కలు దిగుమతయ్యాయి. మామిడి, నేరేడు, సీమబాదం, అశోక, రావి, గానుగ, కొబ్బరి వంటి మొక్కలు రోడ్డుకు ఇరువైపులా నాటనున్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, మహిళా సంఘాలు పాల్గొన్నాయి.

మట్టి అక్రమ తవ్వకాలపై 'విజిలెన్స్' విచారణ

గూడూరు: మండలంలోని కల్పటం గ్రామంలో మట్టి అక్రమ తవ్వకాలపై విజిలెన్స్ అధికారులు మంగళవారం రాత్రి విచారణ చేపట్టారు. కల్పటం గ్రామానికి చెందిన 13 ఎకరాల పంచాయతీ ఊర చెరువులో స్థానిక సర్పంచ్ మహంకాళమ్మ కుమారుడు శ్రీనివాసరావు ఎక్స్‌కవేటర్, టిప్పర్లతో వందలాది క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వకాలు జరిపి లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకున్నా, మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని కొందరు గ్రామస్థులు విజిలెన్సు అధికారులను ఆశ్రయించారు. విజిలెన్సు ఎస్పీ రవీంద్రనాధ్‌బాబు ఆదేశాల మేరకు మైనింగ్‌శాఖ అసిస్టెంట్ జియాలజిస్టు బాలాజీనాయక్, విజిలెన్సు ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది మంగళవారం సాయంత్రం గ్రామానికి చేరుకుని రాత్రి 9 గంటల వరకు విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పంచాయతీ సర్పంచ్ పొలంలో నిల్వ ఉంచిన మట్టి గుట్టలను కొలతలు తీశారు. విచారణ ప్రాథమిక దశలో ఉందని దర్యాప్తు అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎస్సై తెలిపారు. అక్రమ తవ్వకాలు జరిపిన సర్పంచ్ కుమారుడు శ్రీనివాసరావు తమకు అందుబాటులో రాలేదని, అతని కోసం చూస్తున్నామని పేర్కొన్నారు. వీఆర్వో శ్రీనివాసరావు నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

దేశమంతా ఒకే పన్ను ఉండాలనే జీఎస్టీ



మాట్లాడుతున్న జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ రఘునాథ్

పెడన: దేశమంతా ఒకే పన్ను విధానం ఉండాలన్న ఉద్దేశంతో జీఎస్టీ ప్రవేశపెట్టినట్లు జీఎస్టీ విజయవాడ డిప్యూటీ కమిషనర్ వి.రఘునాథ్ పేర్కొన్నారు. కలంకారీ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వాసవి ప్రార్థనా మందిరంలో మంగళవారం జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కంటే ముందే 160 దేశాలలో జీఎస్టీ అమలవుతోందన్నారు. ముందు తరాల వారికి జీఎస్టీ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అన్ని విషయాలను లోతుగా పరిశీలించాకే జీఎస్టీ విధానం ప్రవేశపెట్టిందని తెలిపారు. విజయవాడ సీపీవో కేపీ శైలజ మాట్లాడుతూ జీఎస్టీ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే జరుగుతుందన్నారు. చిన్న వ్యాపారుల కోసం కాంపోజిషన్ స్కీం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా వ్యాపారులకు పలు వెసులుబాట్లు లభిస్తాయన్నారు. మచిలీపట్నం సీపీవో షహనాజ్ బేగం మాట్లాడుతూ 20 లక్షల టర్నోవర్ ఉన్న వ్యాపారులు జీఎస్టీ కింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె సూచించారు. జీఎస్టీలో తప్పనిసరిగా రిటర్న్స్ ఫైల్ చేయాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. కలంకారీ ప్రింటర్స్ అసోసియేషన్ నేతలు భట్ట మోహనరావు, సజ్జా నాగేశ్వరరావు, కట్టా నిర్మల్‌కుమార్ మాట్లాడుతూ చేనేతను జీఎస్టీ నుంచి తప్పించాలని కోరారు. జీఎస్టీపై వ్యాపారులు వ్యక్తం చేసిన పలు సందేహాలను రఘునాథ్, శైలజ, షహనాజ్ బేగంలు నివృత్తి చేశారు. జీఎస్టీ ఏఏ దశల్లో ఎంతెంత పడుతుంది, దానిని ఏరకంగా చెల్లించాలి, తదితర అంశాలపై వ్యాపారులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులకు ప్లేట్లు, ఆట వస్తువుల పంపిణీ

పెడన: మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు మండలంలోని 69 పాఠశాలలకు ప్రభుత్వం స్టీలు ప్లేట్లు సరఫరా చేసిందని ఎంఈవో భవిరి శంకర్‌నాథ్ తెలిపారు. స్థానిక బంగ్లా స్కూల్లో మంగళవారం ఆయన విద్యార్థులకు స్టీలు ప్లేట్లు, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గత ఏడాది పెడన మండలాన్ని కరవు మండలంగా ప్రకటించినందున 3997 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మట్టా రామయ్య, స్కూల్ కాంప్లెక్సు సెక్రటరీ నాయుడు, సీఆర్పీలు అమీద్, అమీదుల్లా, ఉపాధ్యాయులు, ఐఇఆర్టీలు పాల్గొన్నారు.

టెలీ కాన్ఫరెన్సు వాయిదా

బుధ, గురు, శుక్రవారాల్లో ఉపాధ్యాయులతో జరగాల్సిన టెలీకాన్ఫరెన్సును వాయిదా వేసినట్టు ఎంఈవో తెలిపారు. కాన్ఫరెన్సు ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామన్నారు.

కృత్తివెన్నులో మండలంలోని చినపాండ్రక పంచాయితీ రామపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన భోజన ప్లేట్లను మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ సావిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణాల కోసం 200 మందికి ఇంటర్వ్యూ

బంటుమిల్లి: వివిధ కార్పొరేషన్ల నుంచి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం ఎండీవో కళావతి ఇంటర్వ్యూలు నిర్వహించారు. పెదతుమ్మిడి ఇండియన్ బ్యాంక్, బంటుమిల్లి కృష్ణా కో ఆపరేటివ్ బ్యాంకు పరిధిలో దాదాపు 200 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేటి ఇంటర్వ్యూలు వాయిదా...

వివిధ కార్పొరేషన్లకు సంబంధించి రెండో రోడు బుధవారం నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా పడినట్లు ఎండీవో కళావతి తెలిపారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చినపాండ్రాక బ్యాంకు పరిధిలో గల పలు గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆమె కోరారు.

ఆలయాల్లో సంప్రోక్షణ

గూడూరు: మండల పరిధిలో వేంచేసియున్న ఆలయాల్లో మంగళవారం సంప్రోక్షణ(శుద్ధి) కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సాయంత్రం నుంచి చంద్రగ్రహణం గడియాలు ఆరంభం కావడంతో ఆలయాలు మూసివేశారు. మంగళవారం ఉదయం ఆలయ అర్చకుల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా సంప్రోక్షణ చేసిన అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి, మాధవస్వామి, వేంకటాచల స్వామి ఆలయాల్లో సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు.

కనకయ్యకు కన్నీటి వీడ్కోలు


కనకయ్య పార్థివదేహానికి టీడీపీ జెండా కప్పుతున్న ఎమ్మెల్యే కాగిత

కృత్తివెన్ను: టీడీపీ మండల అధ్యక్షుడు గుడిశేవ కనకయ్యకు టీడీపీ నేతలు, అఖిలపక్ష నాయకులు, అధికారులు, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. మంగళవారం కనకయ్య స్వగ్రామమైన చినగొల్లపాలెంలో అంత్యక్రియలు నిర్వహించారు. మంచితనానికి మారు పేరుగా, అందరికి ఉపకారిగా, పార్టీకి నమ్మకస్తుడిగా పేరు సంపాదించుకున్న కనకయ్యకు వీడ్కోలు పలికేందుకు నియోజకవర్గ నాయకులు, అభిమానులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

మూడు దశబ్దాలుగా పార్టీ అభివృద్ధికి సేవాలందించిన కనకయ్య మృతి పట్ల ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు కన్నీటి పర్యంతమయ్యారు. కనకయ్య అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, కొనకళ్ల బుల్లయ్య, డీసీ నెక్కంటి భాస్కరరావు, కూనసాని చిన్న, పిన్నెంటి రత్తయ్య, కూనసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నాయకుడు బూరగడ్డ వేదవ్యాస్ కనకయ్య మృతి పట్ల మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కృత్తివెన్ను: పల్లిపాలెం హైస్కూల్ నుంచి బదిలీపై వెళ్లిపోయిన ఉపాధ్యాయులను మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మహేశ్వరరావు, రాధాకృష్ణ, దుర్గప్రసాద్, సుబ్బారావు, నాగమణి, వెంకటేశ్వర్లు బదిలీకావడంతో వారిని ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, యూటీఎఫ్ జిల్లా నాయకుడు కొప్పినీడి సూర్యప్రకాష్, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, ఇతర ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

ఎమ్మార్ టీకాలు వేయించాలి

కృత్తివెన్ను: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలంతా ఎమ్మార్ వ్యాక్సిన్‌ను తప్పక వేయించుకోవాలంటూ ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం గరిశపూడి పంచాయతీలోని పాఠశాలాల విద్యార్థులకు ఏఎన్‌ఎం సృజన వ్యాక్సిన్ వేశారు.

రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువ

నందివాడ: రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తోందని మండల డిటి కిషోర్ అన్నారు. మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలు తుమ్మపల్లి, కుదరవల్లి గ్రామాల్లో మంగళారం జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి రెవెన్యూపరమైన అర్జీలను స్వీకరించారు. కొత్తగా వచ్చిన పాస్‌పుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. మీ ఇంటికి మీ భూమి వలన చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని డిటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు రోడ్డులో ట్రాఫికర్

●ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ● ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు శూన్యం ● యథేచ్ఛగా మార్జిన్‌లో పార్కింగ్‌లు



రోడ్డును ఆక్రమిస్తూ వాహనాల పార్కింగ్

గుడివాడ టౌన్: ప్రధాన వ్యాపార కూడలి అయిన ఏలూరు రోడ్డులో ట్రాఫిక్ జఠిలంగా మారింది. వాహన చోదకులు రోడ్డు మార్జిన్‌లను ఆక్రమించి పార్కింగ్‌లు చేయడంతో పాదచారులు, మహిళలు, పిల్లలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. షాపులకు వెళ్ళేందుకు బజారుకు వచ్చిన మహిళ లు ఇక్కట్లు అంతా ఇంతా కాదు. సుప్రీంకోర్టు, జాతీయ రహదారిలో మద్యం షాపులు, బార్లు ఏర్పాటు చేయకూడదని నిషేధం విధించినా, పట్టణంలో విజయవాడ రోడ్డులోని లక్ష్మీరామ థియేటర్ దగ్గర నుంచి ఓవర్‌బ్రిడ్జి, ఏలూరు రోడ్డు నాగవరప్పాడు వరకు మద్యంషాపులు, బార్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మద్యంషాపులు బారులు వద్ద రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేశారు. దీంతో వాహనాల రాకపోకలు ఒక వైపు మరో వైపు వాహనాల పార్కింగ్ వల్ల బజారుకు వచ్చిన మహిళలతోపాటు ప్రతి ఒక్కరూ ఇబ్బందుల పాలవుతున్నారు. మందుబాబులు రోడ్లపైనే విచ్చలవిడిగా అరుపులు, కేకలు పెట్టడంతో వస్తువుల కొనుగోలుకు వచ్చిన మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ట్రాఫిక్ జఠిలంగా మారినప్పటికీ ట్రాఫిక్‌ను నియంత్రించడంలో పోలీసులు తీవ్రంగా విఫలమయ్యారు. బార్ల ఎదుట యథేచ్ఛగా రోడ్లు ఆక్రమించి వాహనాలు పెట్టినప్పటికీ వారిని మందలించిన దాఖలాల్లేవు. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు కనబడడం లేదు. వాహనంపై ముగ్గురు వెళితే పట్టుకొని వేదించే ట్రాఫిక్ పోలీసులు వాహనాల పార్కింగ్‌ల వల్ల ట్రాఫిక్‌జామై ప్రజలు పడుతున్న బాధలు పట్టించుకోవడంలేదు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ కఠినంగా వ్యవహరించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకొని రోడ్డు మార్జిన్‌లో పార్కింగ్‌లను తొలగించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కె.వి. కామర్స్, బాబు సిద్ధార్ధ విద్యార్థులు

ర్యాగింగ్‌ను తరిమి కొట్టాలి

గుడివాడ (రాజేంద్రనగర్): ర్యాగింగ్ అనేది అనాగరిక చర్య అని, దానిని తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గుడివాడ వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు అన్నారు. స్థానిక సత్యనారాయణపురంలోని కెవి. కమార్స్ కళాశాల, బాబు సిద్ధార్ధ కళాశాల విద్యార్థులతో మంగళవారం టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీని బస్టాండ్ సెంటర్ నుంచి నెహ్రూచౌక్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ జోలికి పోరాదన్నారు. పరిచయం పేరుతో జూనియర్‌లను పిలిచి అనాగరికంగా వ్యవహరించి వేధించడం చట్టరీత్యా నేరమని, ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యార్థులు తమ భవిష్యత్‌ను కోల్పోతారన్నారు. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ఉద్యమించి కళాశాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పి సీనియర్‌లు, జూనియర్‌లు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. ఎస్సైలు ఎన్. చంటిబాబు, జి.శ్రీహరిబాబు, కె.వి. కామర్స్ అధినేత కొమ్ము వెంకటేశ్వర్లు(కెవి), అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

పుట్టగుంట (నందివాడ): ఆదర్శవంతమైన ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమని పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు అన్నారు. మండలంలోని పుట్టగుంట జడ్పీ పాఠశాలలో బదిలీపై వెళ్ళిన, పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. పుట్టగుంట పాఠశాలలో బదిలీపై వెళుతున్న రవికుమార్, మరికొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు ఉన్నతమైన సేవలను అందించారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నళినికుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో కె. జ్యోతి

గుడివాడ రూరల్ : గ్రామాలలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్‌టిఆర్ గృహాలు మంజూరు చేయ డానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీడీవో కె. జ్యోతి తెలిపారు. మంగళ వారం శెరీగొల్వేపల్లి, గుంటా కోడూరు గ్రామాలలో పంచాయతీ కార్యాలయాలలో ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్న వారందరి కుటుంబాల వారీగా జాబితా తయారు చేస్తున్నామని, వారు సొంత భూములా, పోరంబోకులో నివసిస్తున్నారా తెలుసుకుంటున్నామన్నారు. హౌసింగ్ డీఈ సత్యనారాయణ, శెరీగొల్వేపల్లి సర్పంచ్ తేళ్ల నాగరాజు(నాని), గుంటాకోడూరు సర్పంచ్ ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

యలవర్తి మరిన్ని పదవులు చేపట్టాలి



యలవర్తిని సత్కరిస్తున్న రజక సంఘం నేతలు

గుడివాడ టౌన్: పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు క్రీడా రంగంలో కూడా ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించి వారిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రజక సంఘం నేతలు కోరారు. ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన యలవర్తిని రజక సంఘం నేతలు పూలమాలలతో మంగళవారం సత్కరించారు. మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు పేర్నిపాటి వెంకటేశ్వరరావు, ఎన్. వెంకటేశ్వరరావు, జి. చిన్నారావు, కె. నరసింహారావు, ఎస్. రాము తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్య డ్రెయిన్ కరకట్ట ఆక్రమణలపై

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

కలెక్టర్ సీరియస్



చంద్రయ్య కరకట్టపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న గుత్తా చంటి, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, ఏఈ లక్ష్మీనారాయణ

నందివాడ: చంద్రయ్య డ్రెయిన్ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం సీరియస్‌గా స్పందించారు. 'కరకట్టనే అమ్మకానికి పెట్టేశారు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఆయన చర్యలకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, డ్రెయినేజి అధికారులు ఉరుకులు, పరుగులు పెట్టారు. డ్రెయిన్ కరకట్టలను ఆక్రమించి ప్లాట్‌లుగా ఉన్న చోట్ల ఆక్రమణలను ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. కరకట్టలపై ఖాళీ స్థలాలు ఉన్న ప్రదేశాల్లో ప్రభుత్వ భూమి అని, ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్, డ్రైనేజి ఏఈ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చంద్రయ్య డ్రెయిన్ కరకట్టలను ఆక్రమించి నిర్మాణాలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కరకట్టలను అమ్ముతామని ఎవరైనా చెప్పినా కొనుగోలు చేయవద్దని, అలా అమ్ముతామని ఎవరైనా వస్తే రెవెన్యూ, డ్రైనేజి శాఖ అధికారులకు తెలుపమన్నారు. డ్రెయిన్ కరకట్టలపై అక్రమ కట్టడాలకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వవద్దన్నారు. విద్యుత్ శాఖ ఎస్ఈకి లిఖిత పూర్వక ఫిర్యాదు చేస్తామన్నారు.

తూర్పు కృష్ణా డెల్టా చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ నీరు - చెట్టులో డ్రెయిన్ కరకట్టలను పటిష్టం చేశామన్నారు. ఇలా ఆక్రమించి కరకట్టలను ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఎవరైనా కరకట్టలకు హాని కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట వీఆర్‌వో కైకాల శ్రీరామ్‌మూర్తి తదితరులు ఉన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54	క్యారెట్	58	గోరుచిక్కుడు	26	చేమదుంప	24
వంకాయ	14	బంగాళాదుంప	13	దోస	14	కంద	28
బీర	18	ఉల్లిపాయలు	13	చిక్కుళ్ళు	32	బీట్‌రూట్	30
బెండ	18					కీరదోస	28
దొండ	20					బీన్స్	56
కాకర	20					కాప్సికం	48
మిర్చి	26						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	మరకతమణి
భాస్కర్ 35 ఎంఎం :	వైశాఖం
శ్రీరామ్ :	మాయా మహల్
శ్రీలక్ష్మి :	శమంతకమణి
శ్రీ బ్రహ్మ :	దండుపాళ్యం-2
శ్రీ బాలాజి :	టీమ్-5
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జె3) :	ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నిన్ను కోరి
మినీ బొమ్మరిల్లు :	పటేల్ సార్

దొండపాడుకు వసతులు కల్పించండి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్డీవో ఎం. చక్రపాణి

గుడివాడ రూరల్: దొండపాడు దళిత కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఎం చక్రపాణి ఆదేశించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది. జేసీ గంధం చంద్రుడు కాలనీవాసులకు తాగునీరు, పింఛన్లు, రహదారులు వెంటనే మంజూరు చేయించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ దళిత కాలనీవాసుల్లో అర్హత ఉన్న వారందరికి వెంటనే పింఛన్లు వచ్చే విధంగా చూడాలన్నారు. తాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అత్యవసరంగా తాగునీటిని కాలనీ వాసులకు అందించడానికి కృషి చేయాలని కోరారు. రహదారులు వెంటనే వేయడానికి అధికారులు ప్రణాళికలు తయారుచేసి అనుమతులు తీసుకొని రహదారులు నిర్మించాలని కోరారు. దళిత కాలనీ వాసులకు మౌలిక వసతులు కల్పించడానికి సంయుక్తంగా కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన, ఎంపిడివో కె జ్యోతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరావు, మండల ఏఈ బి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో పొలం బడి



గుడ్లవల్లేరులో వరి చేలలో పొలంబడి నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

గుడ్లవల్లేరు: వరి నాట్ల తొలిదశలో రైతులు పొటాష్‌ను తగినంతగా వేయడం లేదని మండల వ్యవసాయాధికారి నిమ్మగడ్డ రమాదేవి అన్నారు. మంగళవారం కౌతవరం, గుడ్లవల్లేరుగ్రామాల్లో పొలంబడి కార్యక్రమంలో ఆమె వరిచేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాల రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, ఆత్మ బిటిఎం నర్మద, వీరయ్య, జనార్దన్, కానూరి సత్యంబాబు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు గ్రామంలో గత రెండు రోజులుగా పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న సందర్భంగా మంగళవారం గ్రామంలో పలు ప్రాంతాలలో దోమల మందును పిచికారి చేశారు. రోడ్లపై నీళ్ళు నిలిచిన ప్రాంతాల్లో, డ్రైనేజీల వద్ద, పిచ్చిమొక్కలు, కంప ఉన్నచోట్లలో ఈ దోమల మందు పిచికారి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.టి.వి. రమణ, పాల్గొన్నారు.

క్రీడా కిట్‌లు పంపిణీకి సిద్ధం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో మండల పరిషత్ పాఠశాలలకు క్రీడా కిట్‌లు పంపిణీకి సిద్ధమయ్యాయని ఎంఈవో భవిరి శంకర్‌నాథ్‌బాబు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి స్థానిక ఎమ్మార్సీ భవనంలో వీటిని పంపిణీ చే యనున్నట్టు ఆయన తెలిపారు. బుధవారం నుంచి జరగవలసిన టెలీ కాన్ఫరెన్స్ సమావేశాలు వాయిదా పడ్డాయని, తిరిగి ఎప్పుడు నిర్వహించేది జిల్లా విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చిన తరువాత ప్రకటిస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

పట్టణ సమగ్రాభివృద్ధికి డీపీఆర్ ప్రతిపాదనలు

గుడివాడ టౌన్: పట్టణ సమగ్రాభివృద్ధికి డీపీఆర్ ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. గుడివాడ సమగ్రాభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా సిస్ట్ కంపెనీని కోరగా సిస్ట్ ప్రతినిధి అశోక్‌రాజు బుధవారం చైర్మన్ యలవర్తికి వాటిని అందించారు. ఈ క్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుమారు రూ. 150 కోట్లతో పట్టణ సమగ్రాభివృద్ధికి సిస్ట్ కంపెనీ ప్రతిపాదనలు నివేదికను సిద్ధం చేసిందన్నారు. కొత్త బైపాస్‌రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, నాగవరప్పాడు నుంచి పెదకాలువ సెంటర్ వరకు డివైడర్లపై గ్రీనరీ, గ్రిల్స్ రెండు వైపులా ఫుట్‌పాత్‌ల నిర్మాణం, ఎజెకె సెంటర్‌లో మోడల్ పోలీస్‌స్టేషన్, ప్రధాన కూడళ్ళలో బ్యూటిఫికేషన్, తాగునీటి పైపులైన్‌ల ఏర్పాటు, బంటుమిల్లి రోడ్డు విస్తరణ, నాగన్న చెరువులో బోటు షికారు, ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి తదితర అంచనాలతో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సిస్ట్ కంపెనీని కోరామన్నారు. పట్టణాభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేకుండా అందరూ కలిసి రావాలని కోరారు. దీనిపై పార్టీలకు అతీతంగా సూచనలు, సలహాలను తెలియచేస్తే వాటిని పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

సమావేశంలో ఎం.వి. చౌదరి, కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, టీడీపీ నేత తంగిరాల మోహన్‌దాస్, వడ్డాది నాగరాజు, వెంపల అప్పారావు, అమృత స్కీమ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, సిస్ట్ ప్రతినిధి అశోక్‌రాజు పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న చైర్మన్ 'యలవర్తి'

శ్మశానం అభివృద్ధికి చర్యలు

గుడివాడ టౌన్: స్థానిక ఎన్‌టిఆర్ కాలనీ సమీపంలోని వైకుంఠ ప్రస్థానం(శ్మశానం) అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వైకుంఠ ప్రస్థానంలో పిచ్చిమొక్కలు, దట్టంగా పెరిగిన గడ్డిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పట్టణానికి చివరగా ఉన్న శ్మశానానికి స్వర్గీయ చేగు వెంకటేశ్వర్లు ప్రహరీ నిర్మించారన్నారు. తదనంతరం రోటరీ నేత జి.వి. పూర్ణచంద్రరావు వైకుంఠ ప్రస్థానం అభివృద్ధికి రోటరీ, దాతల సహాయంతో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహించారన్నారు. కర్మకాండల భవనం, ఖననం చేయడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారన్నారు. వైకుంఠ ప్రస్థానాన్ని ఓ బృందావనంగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ నిధులతో శ్మశానంలో సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టి పూర్తిచేశామన్నారు. వైకుంఠ ప్రస్థానంలో ఎల్‌ఈడీ లైట్లు, గ్రీనరీఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కులమత, వర్గాలు ఉన్నప్పటికీ మరణించిన తరువాత ప్రతి ఒక్కరూ ఇక్కడకు రావాల్సిందేనన్నారు. వైకుంఠ ప్రస్థానాన్ని ప్రశాంత వాతావరణంలో తీర్చిదిద్ది భగవద్గీత వినిపించేదుకు ఏర్పాట్లుచేస్తామన్నారు. ఒక పార్కులాగ పూలమొక్కలు ఏర్పాటుచేసి సాయంత్రం సమయంలో కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపేందుకు కూడా వైకుంఠ ప్రస్థానంలో ఏర్పాట్లు చేస్తామన్నారు. పిచ్చిమొక్కలు, గడ్డి జెసిబితో తొలగించే కార్యక్రమం బుధవారం నుంచే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కమ్యూనిటి ట్రస్టు చైర్మన్ బాబు శ్రీకర్, కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, ఎన్‌వి రామకృష్ణారావు, పర్వతనేని చంద్రశేఖర్‌రావు, పొన్నూరి రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, బి శ్రీనివాసరావు, అట్లూరి దేశాయి, ఉప్పలపాటి మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసమే
మీ ఇంటికి- మీ భూమి

గుడివాడ రూరల్: ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం నిర్వహిస్తోందని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. మంగళవారం పర్నాస తదితర గ్రామాలలో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టా దారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు రైతులందరికి అందజేస్తామని చెప్పారు. రైతులు తమ అడంగళ్ పట్టాదారు పాస్ పుస్తకాలలో ఒకే విధంగా ఉన్నాయా లేవా అని సరిచూసుకోవాలన్నారు. మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే వెంటనే సరిచేస్తామన్నారు. సాధ్యమైనంత వరకు తమ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. పర్నాస సర్పంచ్ పల్లపోతు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



కౌతవరం గ్రామంలో ప్రేమ్‌సాయి గురుజీ గృహంలో సహజత్వానికి భిన్నంగా అసాధారణ రీతిలో సీతాకోక చిలుక దర్శనమిచ్చింది. గుడ్లగూబ కనులను తలపించే విధంగా ఛాయలతో ఉన్న ఆ సీతాకోక చిలుక చూపరులను ఆకట్టుకుంటోంది. గుడ్లవల్లేరు

వ్యాకులతను తరిమి కొట్టడం సైకాలజిస్టుల బాధ్యత

గుడివాడ (రాజేంద్రనగర్): సమాజాన్ని పట్టి పీడిస్తున్న వ్యాకులతను తరిమి కొట్టాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఇండియా కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. అనంతకుమార్ అన్నారు. స్థానిక కిన్నెర కాంప్లెక్స్‌లోని కౌన్సెలింగ్ సెంటర్‌లో సైకాలజిస్టులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. తమ సంఘం ఆధ్వర్యంలో సైకాలజిస్టులకు విజయవాడలో ఈ నెల 6న ఎర్రగడ్డ ప్రభుత్వ మెంటల్ ఆసుపత్రి క్లినికల్ సైకాలజిస్టు డాక్టర్ చెన్నంశెట్టి వెంకటసుబ్బయ్యతో వర్క్‌షాపు నిర్వహించామన్నారు. శిక్షణ పొందిన సైకాలజిస్టులు వ్యాకులతతో బాధ పడుతున్న వారిని కౌన్సెలింగ్ ద్వారా బాగు చేయాలన్నారు. సైకాలజిస్టులు ఎస్.రాజేష్,ఎం. మహంతి ముఖర్జీలను ఆయన అభినందించారు.

పసలాది జన్మదిన వేడుకలు

గుడివాడ టౌన్: పురపాలక సంఘంలోని 22వ వార్డు కౌన్సిలర్ పసలాది ఏసుబాబు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చైర్మన్ చాంబర్‌లో పసలాది జన్మదిన కేక్‌ను చైర్మన్ యలవర్తి కట్‌చేసి పసలాదికి తినిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, టీడీపీ నేతలు తంగిరాల మోహన్‌దాస్, కడియాల గణేష్, గద్దం ప్రకాష్‌దాసు, వెంపల అప్పారావు, రైలుపేట ఏసుబాబు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రెండేళ్లుగా ఒకరి పింఛను మరొకరికి...


అధికారులకు వృద్ధురాలి మొర

మచిలీపట్నం-టౌన్: ఒక వృద్ధురాలికి ఇవ్వాల్సిన పింఛను మరొకరికి ఇస్తున్న వైనమిది. ఒ క నెలో రెండు నెలలో కాదు.. రెండేళ్ల పాటు ఇలా ఇచ్చారు. కనీసం వేలి ముద్రలు తీసుకునే సమయంలో నైనా గ్రామ స్థాయి అధికారులు పింఛను ఎవరిదో తెలుసుకోలేక పోయారు. పేరు దగ్గరగా ఉండటంతో ఈ తప్పిదం చోటుచేసుకుందని తెలు స్తోంది. దీనిపై మంగళవారం డీఆర్ డీఏ పీడీకి బాధితురాలు రేమల్లి మరియమ్మ ఫిర్యాదు చేసింది. గుడివాడ మండలం వలివర్తిపాడుకు చెందిన రేమల్లి మరియమ్మ 2015లో వృద్ధాప్య పింఛనుకు దరఖాస్తు చేసుకుంది. అదే సంవత్సరంలో మరియమ్మకు పింఛను మంజూరాయింది. అయితే అదే గ్రామంలో నివసిస్తున్న రేమల్లి మేరిమ్మకు ఆ పింఛను ఇస్తున్నారు. తనకు పింఛను మంజూరైన సంగతి తెలియక గత రెండేళ్లగా మరియమ్మ పింఛను కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉంది. రెండేళ్ల క్రితమే తనకు పింఛను మంజూరైందని ఇటీవల తెలిసి ఆమె విస్తుపోయింది. రెండేళ్ల తరువాత గుడివాడ ఎమ్పీవో జరిగిన తప్పును గుర్తించారు. మంగళవారం బాధితురాలు డీఆర్‌డీఏ పీడీకి తన సమస్యను విన్నవించుకుంది. దీనిపై పీడీ చంద్రశేఖరరాజు స్పందించారు. వెంటనే మరియమ్మకు పింఛను ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
   1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
   3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
   1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1) మొదటి చార్టర్ చట్టం - 1793
   2) రెండో చార్టర్ చట్టం - 1813
   3) మూడో చార్టర్ చట్టం - 1883
   4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) నెహ్రూ
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) సుభాష్ చంద్రబోస్
   4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
   1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
   3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
    1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
    1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
    1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
    3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1856 2) 1857
    3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
    1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
    3) విలియం బెంటింగ్
    4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
    1) రవీంద్రనాథ్ ఠాగూర్
    2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) సుభాష్ చంద్రబోస్
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
    1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
    3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
    1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
    3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
    1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
    3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
    1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
    3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
    1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
    3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
    1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
    1) దాదాబాయి నౌరోజి
    2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
    3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
    1) 1909 చట్టం 2) 1813 చట్టం
    3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
    1) లార్డ్ మెకాలే 2) మార్లే
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
    1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
    1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
    1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
    3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
    1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



    1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
    1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
    3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
    1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
    3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
    1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
    3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
    1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
    4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
    1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
    3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
    3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
    1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
    3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 30

బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5

అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.

వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: ఏడాది

ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 128

పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 24

డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3

అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.

ట్రైనింగ్: ఏడాది

స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.

ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 46

పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.

వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.

ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న

వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562

వెబ్‌సైట్: www.jntbgri.res.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఫిదా
విజయలక్ష్మి : నక్షత్రం
మాగంటి : గౌతమ్‌నంద

ముదినేపల్లి
పూర్ణిమ : గౌతమ్‌నంద

ఆవులను రహదారులపై వదిలితే చర్యలు

● కేసులు నమోదు చేస్తాం ● జరిమానా తప్పదు



బంధించిన ఆవులను పరిశీలిస్తున్న సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు

కైకలూరు: గ్రామాల్లో సంచరిస్తున్న ఆవుల నిర్మూలన కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. ఎంతో కాలంగా కైకలూరు పట్టణంలో సంచరిస్తున్న ఆవులను రైతుబజార్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో బంధించారు. రహదారిపై ఆవులు సంచరించడంతో అనేక మంది ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురికావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయి. వీటిపై అనేక మంది అధికారులకు ఫిర్యాదులు చేయడంతో సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు ఆధ్వర్యంలో ఆవులను బందులదొడ్డికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులతో సంచరిస్తున్న ఆవులను తీసుకువచ్చి బందులదొడ్డిలో అప్పగిస్తే రూ. 50 ఇస్తామని అన్నారు. ఆవుల యజమానులు మూడు రోజులలోపల తమ ఆవులను తీసుకువెళితే రూ. 500 జరిమానాతో వదిలివేస్తామని, ఆ పైన రోజుకు వందరూపాయిల చొప్పున ఫైన్ వేయనున్నట్లు తెలిపారు. అలా తీసుకువెళ్లిన ఆవులను మరలా రహదారిపై వదిలితే రైతులపై కేసులు నమోదు చేయడం కాక, ఏడు రోజులు తరువాత మిగిలిన ఆవులను అటవీప్రాంతానికి తరలిస్తామని హెచ్చరించారు. బందులదొడ్డిలో ఆవులకు పశుగ్రాసం, నీటి వసతి, వలువపందిరి వేశామన్నారు. కార్యక్రమంలో ఈవో డి.లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది ఎస్.ఎల్.వి.సుబ్బారావు, బుర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ అభివృద్ధికి చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న గుడివాడ డిపో మేనేజర్ బాలాజి

కలిదిండి : కలిదిండి బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని గుడివాడ డిపో మేనేజర్ బాలాజి అన్నారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'అధ్వానంగా కలిదిండి బస్టాండ్ కథనానికి స్పందించి సోమవారం కలిదిండి బస్టాండ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణం పల్లంగా ఉండడంతో వర్షపునీరు బయటకు పోకుండా నిల్వ ఉంటుందని, తక్షణమే మెరక పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. బస్టాండ్ ఆవరణ చుట్టూ ఆక్రమణదారులకు నోటీసులు జారీచేస్తామన్నారు. బస్టాండ్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెన్నెల శ్రీను, సర్పంచ్ నాజీమా, ఆర్టీసీ డిపో సెక్రటరీ ఏడుకొండలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కైకలూరు: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఇటీవల విజయవాడ వచ్చిన సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి జనసేన పార్టీ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పవన్‌కల్యాణ్ ర్యాలీలో విజయవాడకు చెందిన ఇంటర్ విద్యార్థి ఎస్. నరేంద్ర బైక్ పైనుంచి జారిపడ్డాడు. దీంతో తలకు గాయాలు కావడంతో జిల్లా జనసేన సేవాదళ్ నాయకుడు అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో మంగళవారం కైకలూరు జనసేన పార్టీ నాయకులు కాళ్లపాలెం బుజ్జి రూ. 6 వేలు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పూరి నానాజీ, పంజా నాగు, ఎర్రంశెట్టి శివ, ఒరుగప్ప శ్రీకాంత్ పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన నరేంద్రకు ఆర్థిక సహాయం అందజేస్తున్న జనసేన పార్టీ నాయకులు

ఉపాధ్యాయుడికి ఘన సత్కారం

కలిదిండి : మండలంలోని పెదలంక ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలుగా పనిచేసి బదిలీ వెళ్తున్న ఉపాధ్యాయుడు నవీన్‌ను గ్రామస్థులు మంగళవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు అడవి రామదాసు, వెంకన్నబాబు, రామయ్య, సురేష్, శ్రీనివాసరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

'మీ ఇంటికి-మీ భూమి'కి 175 అర్జీలు

కలిదిండి : మండలంలోని కోరుకొల్లు, సానారుద్రవరం గ్రామాల్లో మంగళవారం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెన్నెల శ్రీను మాట్లాడుతూ భూ సమస్యలపై ఆయా గ్రామాల్లో 175 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు, ఆర్ఐ రత్నకుమారి, తానారుద్రవరం సర్పంచ్ దాసరి అనిత, ఎంపీటీసీ సభ్యులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

బోర్డ్ఆఫ్ ఫిలిం ప్యానల్ కమిటీ మెంబర్‌గా చంద్రశేఖర్

ముదినేపల్లి : పీఆర్వో సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ హైదరాబాద్ రీజియన్ సంస్థకు అడ్వైజరీ ప్యానల్ కమిటీ మెంబర్‌గా చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు మంగళవారం జారీ చేసింది. వరుసగా మూడోసారి చంద్రశేఖర్ ఈ కమిటీ ప్యానల్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఎంపీ మాగంటి బాబు సిఫార్సు మేరకు ఆయన ఈ పదవిలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ తనను ఈ పదవికి సిఫార్సు చేసిన ఎంపీ మాగంటి బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

మామిడి మొక్కల పంపిణీ

ముదినేపల్లి : మండలంలోని పలు గ్రామాలకు అటవీ శాఖ అందజేసిన మామిడి మొక్కలను గ్రామ పంచాయతీలకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మాధవరావు, తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని జగన్‌మోహన్‌రావు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటేందుకు రూపొందించిన ప్రణాళికలో భాగంగా మామిడి మొక్కలను ఉచితంగా అందజేశారు.

పొలం పిలుస్తోంది రా...

ముదినేపల్లి: ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు మండవల్లి ఏడీఏ విజయబాను, ఏవో విద్యాసాగర్ వెదజల్లిన వరి పొలాల్లో రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. రైతులు కూడా ఎలుకల నివారణ, కలుపు నివారణ సమస్యలను అధికారుల దృష్టికి తేగా విజయబాను వాటి నివారణకు పలు సూచనలు చేశారు.

భూమి హక్కుపై స్పష్టత సాధించాలి



రెవెన్యూ సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మధుసూధనరావు

మండవల్లి: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ వ్యవస్థ విధానాల్లో రైతులు భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా రైతులు తమ భూములను రికార్డులలో నమోదు చేయించుకోవాలని మండవల్లి తహసీల్దార్ మధుసూదనరావు కోరారు. మండవల్లి మండలంలోని భైరవపట్నం, శోభనాద్రిపుర అగ్రహార గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. రైతు శ్రేయస్సుకు అనుగుణంగా సర్వహక్కుల కల్పించే విధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ నూతన విధానంలోకి రైతులు మారాల్సిన అవసరం ఉందని, అందుకు రైతాంగాన్ని చైతన్యం తీసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో మండవల్లి ఎంపీపీ సాకే జీసింత, భైరవపట్నం మాజీ సర్పంచ్ దుక్కిపాటి రామారావు, ఆర్ఐ సీహెచ్ ఆంజనేయులు, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

దాతల సాయం మహోన్నతం



విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను అందజేస్తున్న దాత వరదా ఆంజనేయస్వామి

కైకలూరు: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భోజన వసతి కోసం దాతలు చేస్తున్న సహాయం మహోన్నతమైనదని హెచ్ఎం కె. విష్ణుమూర్తి అన్నారు. కైకలూరు ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులను భోజన ప్లేట్లను, గ్లాసులను పాఠశాల పూర్వపు విద్యార్థి వరదా ఆంజనేయస్వామి రూ. 8 వేల విలువ గల వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మరింత మంది దాతలు సహకారం చేసి వారి ఉన్నత విద్యకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొర్రా శ్యామ్‌సుందర్, సైపుల్లా పాల్గొన్నారు.

రజిత అలంకారంలో శ్యామలాంబ

కైకలూరు: శ్యామలాంబ అమ్మవారు 10వ తేదీన రజిత అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. కైకలూరు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు సమర్పించిన సుమారు 8 కేజీల వెండి ఆభరణాలతో అమ్మవారు దర్శనమిస్తారని, గురువారం ఉదయం అమ్మవారికి సంప్రోక్షణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రజిత అలంకారం చేస్తామని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టును భర్తీ చేయాలి

కైకలూరు: కైకలూరులో పారిశుధ్య పనుల నిర్వహించే గ్రామ పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు కె.వి.ఎస్.ఎన్.మూర్తి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఐదు నెలలుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే నియమించాలని కోరారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు ప్రభుత్వం ఎంఆర్ టీకాలను అందిస్తోందని శీతనపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి బి. శంకర్ అన్నారు. పలు పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ టీకాలను వేశారు. పీహెచ్‌సీ పరిధిలో 7793 మంది 9 నెలల నుంచి 15 సంవత్సర లోపు వయస్సు కలిగిన వారు ఉన్నారని, వారిలో 6035 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. నేషనల్ స్కూల్లో 1000 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. - కైకలూరు



వేణుగోపాలస్వామి ఆలయంలో సంప్రోక్షణ

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ఉత్సవ మూర్తులకు అర్చకులు సంప్రోక్షణ నిర్వహించారు. సోమవారం రాత్రి చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేయగా మంగళవారం ఉదయం తెరిచారు. అర్చకులు శ్రీమాన్ కేశవ ఆచార్యులు, విజయకుమార్ ఆచార్యులు సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని, ప్రసాదాలు స్వీకరించారు.


ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు


కొండిపర్రులో పాస్‌బుక్ అందజేత


గుర్విందపల్లిలో అర్జీ తీసుకుంటున్న తహసీల్దార్ భద్రు


కృష్ణాపురంలో అర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్ విక్టర్‌బాబు

మీ ఇంటికి మీభూమి ప్రచార ఆర్భాటమేనా..

అప్పికట్లలో గ్రామసభకు నామమాత్రంగా అధికారుల హాజరుపై గ్రామస్థుల ఆగ్రహం

పెదపారుపూడి : ప్రభుత్వం ప్రజలవద్దకే పాలన అంటూ.. గ్రామసభల్లోనే సమస్యల పరిష్కారం.. ప్రచారానికి పరిమితమయ్యాయని ప్రజలు విమర్శిస్తున్నారు. మీ ఇంటికి మీ భూమిలో అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కావాల్సి ఉన్నా కొంతమంది డుమ్మా కొట్టడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పికట్లలో మంగళవారం జరిగిన గ్రామసభకులు సర్వేయర్, ఏఎస్‌వో, మరికొంత మంది రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు హాజరుకాలేదు. గ్రామంలో సర్వేకు సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళితే సర్వేయర్ రాలేదంటూ సమాధానం ఇచ్చారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి నామమాత్రంగా గ్రామసభలు నిర్వహిస్తూ కొంతమంది అధికారులు వ స్తే రెవెన్యూ సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని గ్రామస్థులు, రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

అప్పికట్లలో -20, జువ్వనపూడిలో -15 మంది రైతులు భూ సమస్యలకు సంబంధించి అర్జీలు వచ్చాయని తహసీల్దార్ ఎం.డి.ఎం.ఎ.ఆదిల్ తెలిపారు. అప్పికట్ల రైతుకు పట్టాదారు పాస్‌పుస్తకాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిల ప్రమీలారాణి, ప్రత్యేక అధికారి రమానాగమణి, ఆర్‌ఐ రాజేశ్వరి, వీఆర్‌వోలు బాషా, రాము తదితరులు పాల్గొన్నారు.

● **గుర్విందపల్లి(తోట్లవల్లూరు) :** రైతుల సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని తహసీల్దార్ జి.భద్రు అన్నారు.


రిజిస్టర్‌లో కొంతమంది అధికారులే సంతకం

గుర్విందపల్లి, మధురాపురంలో మంగళవారం మీ ఇంటికి మీ భూమి నిర్వహించారు. గుర్విందపల్లిలో 5, మధురాపురంలో 7 మంది రైతులు తమ భూ సమస్యలపై అర్జీలను అందజేశారు. రైతులకు సేవ చేసేందుకే రెవెన్యూశాఖ ఉందని తహసీల్దార్ అన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రసాద్, సర్వేయర్ ఏడుకొండలు, వీఆర్వో వెంకట్రామయ్య, దేవాదాయ శాఖ ప్రతినిధి పి.అప్పన్నకుమార్, మండల వ్యవసాయాధికారి షేక్ జరీనా తదితరులు పాల్గొన్నారు.

● **కూచిపూడి :** రెవెన్యూ గ్రామసభల ద్వారా రైతు సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తహసీల్దార్ రామానాయక్ తెలిపారు. అయ్యంకి, చినముత్తేవిల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్ సవరణలు, భూమికి సంబంధించిన ఇతర సమస్యలపై రైతులు అర్జీలు దాఖలు చేసుకోవచ్చునన్నారు. రైతులు అర్జీలు దాఖలు చేశారు. పలువురికి అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ అవనిగడ్డ శ్రీనివాసరావు, ఆర్‌ఐ వెంకటకుమారి, సర్పంచ్ మునిపల్లి కోటయ్య, ఎంపీటీసీ రాజులపాటి నాగశ్రీలక్ష్మి, ఏవో శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● **పామర్రు :** కొండిపర్రు, రిమ్మనపూడిలో మీ ఇంటికి మీ భూమిని మంగళవారం నిర్వహించింది. కొండిపర్రులో పట్టాదారు పాస్‌బుక్స్, నగదు రహిత లావాదేవీలకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందచేసిన సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మాకుమారి, సర్పంచ్ గుజవర్తి ఉదయభాస్కరరెడ్డి, ఆర్‌ఐ ఆనంద్‌కుమార్, విఆర్‌ఒ ఎల్. మీనా, కానుకొల్లు రామారావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

● **కృష్ణాపురం (పమిడిముక్కల):** భూ సంబంధ సమస్యల పరిష్కారానికి మీ ఇంటికి మీభూమి ఎంతో ఉపయోగపడుతుందని జడ్పీటీసీ సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య అన్నారు. కృష్ణాపురంలో మంగళవారం గ్రామసభ జరిగింది. సర్పంచ్ మంటాడ వీరరాఘవులు, ఆర్‌ఐ పద్మప్రియ, సర్వేయర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

● టీడీపీ నాయకులు

పామర్రు : ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని తెలుగుదేశం నాయకులు హెచ్చరించారు. పామర్రు టీడీపీ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో విజయవాడ కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి విజయశేఖర్, పెదపారుపూడి ఎంపీపీ విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ ఎక్కడనుంచో దిగుమతి అయిన నాయకులు ఇరవై ఏళ్ళ నుంచి రాజకీయాల్లో, ప్రజా సేవలో ఉన్న ఎమ్మెల్యేపై దిగజారుడు, అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువస్తున్న ఎమ్మెల్యేను దూషించడం దారుణమన్నారు. తమను కలిస్తే నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి వివరాలు అందజేస్తామన్నారు. రోజా వద్ద రాజకీయాలు నేర్చుకోవాల్సిన ఆగత్యం తమకు లేదన్నారు. నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి అట్టడుగున ఉందని తేలడంతో, జగన్ మెప్పు పొందేందుకు దిగజారి అసత్య ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రచారానికి పాకులాడుతూ తమపై అసత్య ఆరోపణలు చేయవద్దని హెచ్చరించారు. సమావేశంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ మండపాక శంకరబాబు, పెదపారుపూడి సర్పంచ్ గారపాటి శ్రీలక్ష్మి, టౌన్ టీడీపీ అధ్యక్షుడు కోటి పాండురంగారావు, ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, మండల కార్యదర్శి పెదపూడి నాగేశ్వరరావు, వీరంకి వెంకటేశ్వరరావు, పరసా సుబ్రహ్మణ్యం, దాలిపర్తి ప్రసాద్, అనగాని మురళీకృష్ణ, జక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

దివ్యాంగుల పాఠశాలకు వ్యాన్ బహూకరణ

పామర్రు : ఎలకుర్రులోని కాశీనాథుని దుర్గాంబ బుచ్చయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలోని మానసిక దివ్యాంగుల పాఠశాలకు వింగర్ వ్యాన్‌ను ఓఎన్‌జీసీ మంగళవారం బహూకరించింది. విద్యార్థుల రాకపోకలకు వినియోగించేందుకు రూ. 8.21 లక్షలు విలువైన ఈ వ్యాన్‌ను అందజేశారు. వ్యాన్ పత్రాలను జనరల్ మేనేజర్ టి.విజయకుమార్ ట్రస్ట్ కార్యదర్శి కాశీనాథుని నాగేశ్వరరావుకు అందచేశారు. కార్యక్రమంలో జనరల్ ప్లానింగ్ డీజీఎం ఎస్. శరత్‌రెడ్డి, ఎం.వి.మోహన్‌రావు, వి.భువనేశ్వరి, బి.రత్నం, బాలల వైద్యులు పి. సురేష్‌చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వ్యాన్‌కు సంబంధించిన పత్రాలు అందజేస్తున్న విజయకుమార్

పెదముత్తేవిలో వెండి ఆభరణాల చోరీ

పెదముత్తేవి (కూచిపూడి): గృహ యజమానులు ఊరు వెళ్లగా, గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడిన సంఘటన పెదముత్తేవిలో చోటు చేసుకుంది. కాకర్ల రాధాకృష్ణ కుటుంబసభ్యులతో కలసి ఆదివారం ఊరు వెళ్లి తిరిగి మంగళవారం వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. పలు వెండి ఆభరణాలు, నాలుగు వేల నగదు అపహరించారు. క్లూస్‌టీమ్, ఎస్సై అనిల్ సంఘటనాస్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

పామర్రు: వివిధ పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్లను ఇచ్చారు. ఏఎన్‌ఎం ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలోని కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు ఆర్.నాగజ్యోత్స్న, హెల్త్ విజిటర్ తాతినేని రాజరాజేశ్వరిదేవి, హెల్త్ సూపర్‌వైజర్‌కె.వి.ఎస్.శంకరరావు, ప్రిన్సిపాల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డీఎస్‌ఆర్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ దండమూడి శ్రీనివాస్, హితమ్ పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ నందిపాటి హేమంత్‌రెడ్డి విద్యార్థులకు వ్యాక్సిన్లు ఇచ్చారు. అన్ని పాఠశాలల్లోని మొత్తం 1228 మందికి వ్యాక్సిన్లు ఇచ్చామని రాజరాజేశ్వరిదేవి తెలిపారు.

విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ

పామర్రు: చౌదరిపేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శీలం బోసు సౌజన్యంతో మంగళవారం బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన గ్యాస్ పొయ్యి కొనుగోలుకు రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందజేశారు. ఎంఈవో పి.విజయలక్ష్మి, పెన్షనర్ల సంఘాధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి, సీనియర్ సిటిజన్స్ సంఘాధ్యక్షుడు చిమటా సూర్యనారాయణ, జొన్నా జనార్ధనరావు, కొల్లి సత్తిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీవరి సాగుపై విద్యార్థులకు అవగాహన


భద్రిరాజుపాలెంలో శ్రీవరిసాగును పరిశీలిస్తున్న విద్యార్థినులు

భద్రిరాజుపాలెం(తోట్లవల్లూరు) : పంటల సాగు, వ్యవసాయ పద్ధతులపై బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినిలకు మంగళవారం భద్రిరాజుపాలెంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రైతు తియ్యగూర సాంబిరెడ్డి సాగుచేసిన శ్రీవరిసాగుపై విద్యార్థినిలకు మండల వ్యవసాయాధికారి షేక్ జరీనా, ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ వి.శైలజ, డాక్టర్ బి.శ్రీలత, బాపట్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త బింద్యా అవగాహన కల్పించారు. మామూలు వరిసాగులో ఎకరానికి 30 కేజీల విత్తనాలను నారుమడి పోసి నాట్లు వేస్తారని, శ్రీవరిసాగులో ఎకరాకు కేవలం 2.5 కేజీల విత్తనాలు సరిపోతాయని శాస్త్రవేత్తలు వివరించారు. రైతులు చాగంటి సీతారెడ్డి, తియ్యగూర సాంబిరెడ్డి పాల్గొన్నారు.

ముదురు నారుతో దిగుబడి తగ్గుతుంది

పామర్రు : ముదురునారు నాటడంతో పంట దిగుబడి తగ్గుతుందని ఎంపీఈవో కె. పావని అన్నారు. పసుమర్రులో పొలం పిలుస్తోంది మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పలు సూచనలు చేశారు. లేత నారును కొనలు తుంచి నాటడంతో కాండం తొలుచు పురుగు గుడ్ల ఉధృతిని నివారించవచ్చన్నారు. నాట్లు పైపైన నాటడంతో పిలకలు ఎక్కువ తొడిగే అవకాశం ఉందన్నారు. ఖరీఫ్‌లో భూసారాన్ని అనుసరించి ఒక చదరపు మీటరుకు 22 మొనలు ఉండేలా చూడాలన్నారు.

కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించండి : ఏవో

పమిడిముక్కల: రైతులు కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.సౌజన్య తెలిపారు. గుర్రాలంకలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏవో సౌజన్య, ఏఈవో కనుమూరి లక్ష్మణరావు పొలాలను సందర్శించి, రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఎంపీఈవో రవితేజ, రైతులు పాల్గొన్నారు.

పామర్రులో సినిమాలు
శివరామ: నక్షత్రం
గగన్‌మహల్:అతిలోకసుందరితో ఆడవిమృగం

గ్యాస్ సమాచారం
శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు ఏరోజుకారోజు, ఫోన్:254333 సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు
టమాట 31.00, వంగ 22.00, బెండ 10.00, పచ్చిమిర్చి 28.00, కాకర 15.00, బీర 10.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 14.00, క్యారెట్ 50.00, దొండ 15.00, బంగాళాదుంప 13.00, ఉల్లిపాయలు 25.00, గోరుచిక్కుళ్ళు 19.00, దోస 14.00, సొర 7/6.00, పొట్ల 10/8.00, అరటి 7/6.00, చిక్కుళ్ళ హైబ్రిడ్ 26.00, చామదుంప 27.00, మునగ 5/4, కంద 25.00, బీట్‌రూట్ 24.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, క్యాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠామహోత్సవాలు నేటినుంచి

పామర్రు: బల్లిపర్రులో సుమారు రూ. 12 లక్షలతో నూతనంగా నిర్మించిన గంగానమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహిస్తున్నట్లు గంగానమ్మ గుడి ఆలయ కమిటీ తెలిపింది. దానిలో భాగంగా 9న గురుధ్యానం, ప్రతిష్ఠా సంకల్పం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశన, రక్షా బంధన, దీక్షాధారణ, అఖండస్థాపన, యాగశాల బలిహరణ నిర్వహిస్తారు. 10న విఘ్నేశ్వరపూజ, ఘటంకుండ అమ్మవారు, పోతురాజు గెడలు ఊరేగింపు, పునఃపూజా కార్యక్రమాలు, త్రిశతి హోమం, పుష్పాధివాసం, యాగశాల బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు నిర్వహిస్తారు. 11న మండపారాధన, గర్తపూజ పీఠన్యాసము, రత్నన్యాసం, ఉదయం గం. 7-42 లకు అమ్మవారి ప్రతిష్ఠ తమ్మారెడ్డి రవీంద్రబాబు, సరోజిని దంపతులచే నిర్వహిస్తారు. కుంభం, కూష్మాండబలి గోదర్శనం, కంకణ విమోచనం ఆశీర్వచనం, అనంతరం అన్న సమారాధన నిర్వహిస్తారు. పూజా కార్యక్రమాలను విగ్రహ ప్రతిష్ఠాచార్యులు కూరాడ వెంకటరామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తమ్మారెడ్డి సంజీవరావు, తమ్మారెడ్డి రామ్‌ప్రసాద్, వేములపల్లి కృష్ణప్రసాద్, తమ్మారెడ్డి సురేష్, తమ్మారెడ్డి రామకృష్ణ, నిమ్మగడ్డ జయశేఖర్, వేదాంతం గోపాలకృష్ణ తదితరులు వివరాలను తెలిపారు.


బల్లిపర్రులో నూతనంగా నిర్మించిన గంగానమ్మ ఆలయం

నిరుపయోగంగా వర్మీకంపోస్టు యూనిట్లు

ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

రైతులు సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించేందుకు తమ ఇళ్లవద్దే ఎరువులు తయారు చేసుకునే విధంగా ప్రభుత్వం వర్మీ కంపోస్టుల ఏర్పాటుకు ప్రోత్సహించింది. అయితే మండలంలో నిర్మించిన పలు యూనిట్లు నిరుపయోగంగా ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.
(కూచిపూడి)



మొవ్వ మండలంలో వర్మీ కంపోస్టులం ఏర్పాటుకు 400 యూనిట్లకు అనుమతులు ఇచ్చారు. అందులో 150 రైతులు నిర్మించారు. ఒక్కొయూనిట్‌కు రూ.20 వేల చొప్పున జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధుల నుంచి రైతులకు అందజేశారు. వీరిలో ఐదు శాతం కూడా యూనిట్లలో ఎరువుల తయారీ చేపట్టక పోవటంతో అవి నిరుపయోగంగా మారాయి. మరికొందరు రైతులు బిల్లులు తీసుకున్న అనంతరం యూనిట్లను తొలగించారు. సరైన ప్రణాళికలు లేకపోవటం, అధికారుల అజమాయిషీ కొరవడటం, రైతులు ఆసక్తి కనబర్చకపోవటం తదితర కారణాల వల్ల ఈ పథకం అనుకున్న లక్ష్యాలను చేరుకోలేకపో యిందని పలువురు విమర్శిస్తున్నారు. యూనిట్లలో వానపాములు వేయకుండానే అధికారులు బిల్లులు చెల్లించటం కూడా పలు విమర్శలకు తావి స్తోంది. వానపాముల యూనిట్లు నిర్మాణంలో అవకతవకలు జరిగినట్లు అధికారుల తనిఖీల్లో కూడా వెల్లడైంది. ప్రస్తుతం ఎన్‌ఆర్‌ఈజీఎస్ వ్యక్తిగత యూనిట్లు కాకుండా గ్రామంలో కామన్ యూనిట్లు పంచాయతీ ఆధ్వర్యంలో నెలకొల్పే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఒక్కొక్క పంచాయతీకి 50 యూనిట్లు చొప్పున మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో కామన్ యూనిట్లను నెలకొల్పాలని భావిస్తోంది. అయితే ప్రయోగాత్మకంగా మొవ్వలో నెలకొల్పేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం ఏర్పా టు చేసిన తర్వాతే వానపాముల యూనిట్లు నెలకొల్పాల్సి ఉంటుందని ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు తెలి పారు. ఏదిఏమైనా పథకం అనుకున్న లక్ష్యాలు సాధించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చర్యలు తీసుకుంటాం.. : రామ్మోహన్‌రావు, ఎన్‌ఆర్‌జీఎస్ ఏపీవో

ప్రభుత్వ అందజేసిన నిధులను దుర్వినియోగం చేసివారిపై చర్యలు తీసుకుంటాం. పూర్తి స్థాయిలో లబ్ధిపొందిన వారి వర్మీ కంపోస్టుకు సంబంధించి పిట్లు కూల్చివేస్తే నోటీసులు జారీ చేస్తాం. ఉన్నతాధికారులు దృష్టికి కేసులు కూడా నమోదు చేస్తాం. అలాగే వానపాముల వరకే లబ్ధిపొందినవారికి కూడా నోటీసులు జారీచేసి, వానపాముల పెంపకానికి ఇచ్చిన రెండు వేలరూపాయలను వసూలు చేస్తాం.

పాఠశాలలకు క్రీడా పరికరాల అందజేత

మొవ్వ (కూచిపూడి): ఎంపీ ఎలిమెంటరీ, అపర్‌ప్రైమరీ, జడ్పీ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన క్రీడా పరికరాలను మంగళవారం మొవ్వ ఎమ్మార్సీ కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. క్యారమ్‌బోర్డులు, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్ మెటీరియల్, స్కిప్పింగ్ రోప్స్, వాలీబాల్స్ తదితర క్రీడా పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కిలారపు మంగమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు చిమట విజయశాంతి, ఎంఈవో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఆనందరావు, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

భవిత కేంద్రాలతో సత్ఫలితాలు

పెదపారుపూడి : భవిత కేంద్రాల ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చునని ఫిజియోథెరపిస్టు శ్యాంప్రసాద్ అన్నారు. విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం 11 మంది దివ్యాంగులకు ఫిజియోథెరపి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భవిత కేంద్రాల ద్వారా అంగవైకల్యం కలిగిన విద్యార్థులకు అనేక సదుపాయాలను కల్పిస్తుందన్నారు. అందరితో కలిపి వీరికి కూడా విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు వీల్‌చైర్లు, చంకకర్రలు, క్యాలిపర్స్ ప్రభుత్వం అందచేసిందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో ఇంటి వద్ద ప్రతిరోజు వ్యాయామం చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఫిజియోథెరపి నిర్వహిస్తున్న శ్యాం ప్రసాద్

శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో..

ఉచితంగా లేజర్ శస్త్రచికిత్సలు

కూచిపూడి : శంకర నేత్రాలయ చెన్నై వారి ఆధ్వర్యంలో కంటి వ్యాధులతో బాధపడుతున్న 100 మందిరోగులను గుర్తించి ఉచితంగా లేజర్ ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు డిప్యూటీ మేనేజర్ అరుణకుమార్ తెలిపారు. కూచిపూడి శ్రీ సిద్దేంద్ర కళాపీఠంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల, మొవ్వ, పామర్రు, తోట్లవల్లూరు, పమిడిముక్కల మండలాల్లో కంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులను గుర్తించేందుకు సర్వే చేపట్టినట్లు చెప్పారు. శస్త్రచికిత్సకు రూ.50 వేల ఖర్చు అవుతుందని, ఇది ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. సోమయాజుల అనంతరామయ్య, లక్ష్మీతులశమ్మల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన విధివిధానాలపై కూచిపూడి శ్రీ సిద్దేంద్ర కళాపీఠం ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగశాస్త్రి, అఖిలభారత కూచిపూడి నాట్యకళామండలి కార్యదర్శి పసుమర్తి కేశవప్రసాద్‌తో అరుణకుమార్ చర్చించారు. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 7వ తేదీ వరకు గుర్తించిన రోగులకు కూచిపూడి శ్రీ సిద్దేంద్ర కళాపీఠంలో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.


విలేకర్లతో మాట్లాడుతున్న అరుణకుమార్

చేనేత కార్మికులకు ప్రభుత్వం చేయూత

తోట్లవల్లూరు : చేనేత కార్మికులను ఆదుకోవటంలో ప్రభుత్వం ముందంజలో ఉందనిరాష్ట్ర ఉపాధి హామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ ఎమ్మెల్యే రోజా, పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తదితరులు సీఎం చంద్రబాబుపై ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు. తోట్లవల్లూరులో మంగళవారం మాట్లాడుతూ చేనేత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 250 క్లస్టర్లను రూ.400 కోట్లతో ఏర్పాటు చేశారన్నారు. ఆప్కో ఉత్పత్తులకు 30శాతం సబ్సిడీ ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారని గురుమూర్తి తెలిపారు.

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే

7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్

15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు

17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు

19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్

20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు

21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862

22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862

23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919

25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం

27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908

29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909

30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25

31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866

33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16

34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922

35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు

36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6

42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937

43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు

44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు

45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29

47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు

48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923

49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947

50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువ

నందివాడ: రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తోందని మండల డిటి కిషోర్ అన్నారు. మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలు తుమ్మపల్లి, కుదరవల్లి గ్రామాల్లో మంగళారం జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి రెవెన్యూపరమైన అర్జీలను స్వీకరించారు. కొత్తగా వచ్చిన పాస్‌పుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. మీ ఇంటికి మీ భూమి వలన చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని డిటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు రోడ్డులో ట్రాఫికర్

●ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ● ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు శూన్యం● యథేచ్ఛగా మార్జిన్‌లో పార్కింగ్‌లు

గుడివాడ టౌన్: ప్రధాన వ్యాపార కూడలి అయిన ఏలూరు రోడ్డులో ట్రాఫిక్ జఠిలంగా మారింది. వాహన చోదకులు రోడ్డు మార్జిన్‌లను ఆక్రమించి పార్కింగ్‌లు చేయడంతో పాదచారులు, మహిళలు, పిల్లలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. షాపులకు వెళ్ళేందుకు బజారుకు వచ్చిన మహిళ లు ఇక్కట్లు అంతా ఇంతా కాదు. సుప్రీంకోర్టు, జాతీయ రహదారిలో మద్యం షాపులు, బార్లు ఏర్పాటు చేయకూడదని నిషేధం విధించినా, పట్టణంలో విజయవాడ రోడ్డులోని లక్ష్మీరామ థియేటర్ దగ్గర నుంచి ఓవర్‌బ్రిడ్జి, ఏలూరు రోడ్డు నాగవరప్పాడు వరకు మద్యంషాపులు, బార్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేశారు.


రోడ్డును ఆక్రమిస్తూ వాహనాల పార్కింగ్

ఈ క్రమంలో మద్యంషాపులు బారులు వద్ద రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేశారు. దీంతో వాహనాల రాకపోకలు ఒక వైపు మరో వైపు వాహనాల పార్కింగ్ వల్ల బజారుకు వచ్చిన మహిళలతోపాటు ప్రతి ఒక్కరూ ఇబ్బందుల పాలవుతున్నారు. మందుబాబులు రోడ్లపైనే విచ్చలవిడిగా అరుపులు, కేకలు పెట్టడంతో వస్తువుల కొనుగోలుకు వచ్చిన మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ట్రాఫిక్ జఠిలంగా మారినప్పటికీ ట్రాఫిక్‌ను నియంత్రించడంలో పోలీసులు తీవ్రంగా విఫలమయ్యారు.

బార్ల ఎదుట యథేచ్ఛగా రోడ్లు ఆక్రమించి వాహనాలు పెట్టినప్పటికీ వారిని మందలించిన దాఖలాల్లేవు. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు కనబడడం లేదు. వాహనంపై ముగ్గురు వెళితే పట్టుకొని వేదించే ట్రాఫిక్ పోలీసులు వాహనాల పార్కింగ్‌ల వల్ల ట్రాఫిక్‌జామై ప్రజలు పడుతున్న బాధలు పట్టించుకోవడంలేదు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ కఠినంగా వ్యవహరించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకొని రోడ్డు మార్జిన్‌లో పార్కింగ్‌లను తొలగించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న కె.వి. కామర్స్, బాబు సిద్ధార్థ విద్యార్థులు

ర్యాగింగ్‌ను తరిమి కొట్టాలి

గుడివాడ (రాజేంద్రనగర్): ర్యాగింగ్ అనేది అనాగరిక చర్య అని, దానిని తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గుడివాడ వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు అన్నారు. స్థానిక సత్యనారాయణపురంలోని కెవి. కమార్స్ కళాశాల, బాబు సిద్ధార్థ కళాశాల విద్యార్థులతో మంగళవారం టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీని బస్టాండ్ సెంటర్ నుంచి నెహ్రూచౌక్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ జోలికి పోరాదన్నారు. పరిచయం పేరుతో జూనియర్‌లను పిలిచి అనాగరికంగా వ్యవహరించి వేధించడం చట్టరీత్యా నేరమని, ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యార్థులు తమ భవిష్యత్‌ను కోల్పోతారన్నారు. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ఉద్యమించి కళాశాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పి సీనియర్‌లు, జూనియర్‌లు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. ఎస్సైలు ఎన్. చంటిబాబు, జి.శ్రీహరిబాబు, కె.వి. కామర్స్ అధినేత కొమ్ము వెంకటేశ్వర్లు(కెవి), అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం


బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

పుట్టగుంట (నందివాడ): ఆదర్శవంతమైన ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమని పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు అన్నారు. మండలంలోని పుట్టగుంట జడ్పీ పాఠశాలలో బదిలీపై వెళ్ళిన, పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. పుట్టగుంట పాఠశాలలో బదిలీపై వెళుతున్న రవికుమార్, మరికొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు ఉన్నతమైన సేవలను అందించారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు నళినికుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో కె. జ్యోతి

గుడివాడ రూరల్ : గ్రామాలలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్‌టీఆర్ గృహాలు మంజూరు చేయ డానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీడీవో కె. జ్యోతి తెలిపారు. మంగళ వారం శెరీగొల్వేపల్లి, గుంటా కోడూరు గ్రామాలలో పంచాయతీ కార్యాలయాలలో ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్న వారందరి కుటుంబాల వారీగా జాబితా తయారు చేస్తున్నామని, వారు సొంత భూములా, పోరంబోకులో నివసిస్తున్నారా తెలుసుకుంటున్నామన్నారు. హౌసింగ్ డీఈ సత్యనారాయణ, శెరీగొల్వేపల్లి సర్పంచ్ తేళ్ల నాగరాజు(నాని), గుంటాకోడూరు సర్పంచ్ ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

యలవర్తి మరిన్ని పదవులు చేపట్టాలి


యలవర్తిని సత్కరిస్తున్న రజక సంఘం నేతలు

గుడివాడ టౌన్: పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు క్రీడా రంగంలో కూడా ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించి వారిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రజక సంఘం నేతలు కోరారు. ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన యలవర్తిని రజక సంఘం నేతలు పూలమాలలతో మంగళవారం సత్కరించారు. మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు పేర్నిపాటి వెంకటేశ్వరరావు, ఎన్. వెంకటేశ్వరరావు, జి. చిన్నారావు, కె. నరసింహారావు, ఎస్. రాము తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్య డ్రెయిన్ కరకట్ట ఆక్రమణలపై

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

కలెక్టర్ సీరియస్

నందివాడ: చంద్రయ్య డ్రెయిన్ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం సీరియస్‌గా స్పందించారు. 'కరకట్టనే అమ్మకానికి పెట్టేశారు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఆయన చర్యలకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, డ్రెయినేజి అధికారులు ఉరుకులు, పరుగులు పెట్టారు. డ్రెయిన్ కరకట్టలను ఆక్రమించి ప్లాట్‌లుగా ఉన్న చోట్ల ఆక్రమణలను ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. కరకట్టలపై ఖాళీ స్థలాలు ఉన్న ప్రదేశాల్లో ప్రభుత్వ భూమి అని, ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్, డ్రైనేజి ఏఈ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చంద్రయ్య డ్రెయిన్ కరకట్టలను ఆక్రమించి నిర్మాణాలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కరకట్టలను అమ్ముతామని ఎవరైనా చెప్పినా కొనుగోలు చేయవద్దని, అలా అమ్ముతామని ఎవరైనా వస్తే రెవెన్యూ, డ్రైనేజి శాఖ అధికారులకు తెలుపమన్నారు. డ్రెయిన్ కరకట్టలపై అక్రమ కట్టడాలకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వవద్దన్నారు. విద్యుత్ శాఖ ఎస్ఈకి లిఖిత పూర్వక ఫిర్యాదు చేస్తామన్నారు.


చంద్రయ్య కరకట్టపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న గుత్తా చంటి, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, ఏఈ లక్ష్మీనారాయణ

తూర్పు కృష్ణా డెల్టా చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ నీరు - చెట్టులో డ్రెయిన్ కరకట్టలను పటిష్టం చేశామన్నారు. ఇలా ఆక్రమించి కరకట్టలను ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఎవరైనా కరకట్టలకు హాని కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట వీఆర్‌వో కైకాల శ్రీరామ్‌మూర్తి తదితరులు ఉన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54	క్యారెట్	58	గోరుచిక్కుడు	26	చేమదుంప	24
వంకాయ	14	బంగాళాదుంప	13	దోస	14	కంద	28
బీర	18	ఉల్లిపాయలు	13	చిక్కుళ్ళు	32	బీట్‌రూట్	30
బెండ	18					కీరదోస	28
దొండ	20					బీన్స్	56
కాకర	20					కాప్సికం	48
మిర్చి	26						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

ఆంధ్రజ్యోతి
4
జగ్గయ్యపేట
కృష్ణా ● బుధవారం 9 ఆగస్టు, 2017
జగ్గయ్యపేట । పెనుగంచిప్రోలు । వత్సవాయి


సినిమాలు

కమల	: నక్షత్రం
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: రాధ నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,400 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,048 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.38,600 (కేజీ)

ఇన్‌చార్జి చైర్మన్‌గా మహ్మద్ అక్బర్



ఇన్‌చార్జి చైర్మన్ హోదాలో మినిట్స్ బుక్‌లో సంతకం చేస్తున్న మహ్మద్ అక్బర్

జగ్గయ్యపేట: మునిసిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ అక్బర్ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు రాజీనామా మంగళవారం కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందగానే పురపాలకసంఘం చట్టం ప్రకారం వైస్‌చైర్మన్ ఇన్‌చార్జి చైర్మన్ అవుతారు. కౌన్సిల్ సమావేశం పూర్తి కాగానే ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్‌ను పట్టణ వైసీపీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, తుమ్మల ప్రభాకర్‌లు, కౌన్సిలర్ ఇంటూరి చిన్నా, మాజీ చైర్మన్ ముత్యాల చలం, మాదిరాజు కేశవరావు, మారిశెట్టి కోటేశ్వరరావు, ఇతర పాలక వైసీపీ కౌన్సిలర్లు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. వైస్‌చైర్మన్‌కు ఇన్‌చార్జి చైర్మన్‌గా పనిచేసే అవకాశం దక్కడం మునిసిపల్ చరిత్రలో ఇది రెండో సారి. గతంలో చైర్మన్‌గా ఉన్న తాతయ్య ఎమ్మెల్యే ఎన్నిక కావటంతో వైస్ చైర్మన్‌గా ఉన్న ముత్యాల వెంకటచలం కొంతకాలం ఇన్‌చార్జిగా పనిచేశారు.

ఉచిత వైద్య శిబిరం



రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో బూదవాడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ వైద్యాధికారి కేశవప్రసాద్, 110 మందికి వైద్య పరీక్షలకు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబూరావు, నీటి సంఘం అధ్యక్షుడు హుస్సేనయ్య, ఎంపీటీసీ సభ్యురాలు సైదమ్మ తదితరులు పాల్గొన్నారు. **- జగ్గయ్యపేటరూరల్**

తెలుగు మీడియం కొనసాగించాలి

జగ్గయ్యపేట: మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియంను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు చెప్పారు. మంగళవారం స్థానిక టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీ భవనంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అన్న ప్రభుత్వం క్రమంగా పేదలకు దూరం చేస్తుందని ఆరోపించారు. సమావేశంలో రాము, రామకృష్ణ, గణేష్‌లు పాల్గొన్నారు.

ఘన సన్మానం

జగ్గయ్యపేటరూరల్ : రావిరాల ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగుపండిట్‌గా పనిచేస్తూ ముక్త్యాల జడ్పీ పాఠశాలకు బదిలీపై వెళ్లిన లాహోరి హనుమంతును రావిరాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉసర్పంచ్ వెంకట నర్సయ్య, హెచ్ఎం రాఘవాచారి, లక్ష్మణరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉన్నతికి కృషి చేయాలి

రైతుల ఉన్నతి కోసం శాస్త్రవేత్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సూచించారు. మంగళవారం గరికపాడు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నూతన వరివంగడాల ప్రదర్శనను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలను ఎంపిక చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ఎస్ కోఆర్డినేటర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.
- జగ్గయ్యపేటరూరల్



తన్నీరు రాజీనామాకు కారణాలు తెలియజెప్పాలి?

● తెలుగుదేశం పక్ష నేత రాఘవ డిమాండ్ ● వాదోపవాదాల మధ్య తన్నీరు రాజీనామా ఆమోదం



టీడీపీ ఫ్లోర్‌లీడర్ రాఘవ, మాజీచైర్మన్ ముత్యాల చలంల మధ్య వాగ్వాదం



రాఘవ, ఇంటూరి చిన్నాల మధ్య మాటల యుద్ధం

జగ్గయ్యపేట: చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు రాజీనామా చేయడానికి నిజమైన కారణాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని పురపాలక సంఘంలో టీడీపీ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ కౌన్సిల్ సమావేశంలో పాలకపక్షాన్ని ప్రశ్నించారు. జగ్గయ్యపేట పురపాలకసంఘం కౌన్సిల్ సమావేశం వైస్‌చైర్మన్ మహ్మద్ అక్బర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు రాజీనామా అంశం ప్రస్తావనకు వచ్చినపుడు రాఘవ పలు సందేహాలు లేవనెత్తారు. పురపాలకసంఘం పంపిన అజెండాలో వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్టు, తాను ముద్రించిన కరపత్రంలో అధిష్ఠానం ఆదేశాలతో రాజీనామా చేస్తున్నట్టు, కొందరు కౌన్సిలర్లు అనారోగ్యం కారణంతో రాజీనామా చేస్తున్నట్టు చెబుతున్నారని రాఘవ ఆరోపించారు. మరో ప్రతిపక్ష కౌన్సిలర్ కొర్రకూటి సైదులు మాట్లాడుతూ చైర్మన్ పార్టీ తరపున వేసిన కరపత్రంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సాధించి తెచ్చిన నిధులతో జరిగిన పనులను తన ఖాతాలో వేసుకున్నారని అభ్యంతరం తెలిపారు. చైర్మన్ పదవి మార్పిడిలో బేరసారాలు జరిగాయని ఆరోపించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చైర్మన్ తన్నీరు ఇచ్చిన హామీల్లో 25 శాతం కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. పాలకపక్షానికి చెందిన కో-ఆప్షన్ సభ్యుడు, మాజీ చైర్మన్ ముత్యాల వెంకటచలం సమాధానమిస్తు గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే తాతయ్య చైర్మన్‌గా మధ్యలోనే రాజీనామా చేసిన విషయాన్ని ప్రస్తావిస్తు అది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్టేనా అని ప్రశ్నించారు. చైర్మన్ తన్నీరు అనారోగ్య కారణాలతో రాజీనామా చేశారని చెప్పారు. ఆరో వార్డు కౌన్సిలర్ ఇంటూరి చిన్నా మాట్లాడుతూ ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ప్రభుత్వ నిధులు వినియోగిస్తారని, ఎవరు హయాంలో జరిగితే వారికే క్రెడిట్ వస్తుందన్నారు. కౌన్సిల్ సహకారంతోనే ఎమ్మెల్యే అభివృద్ధి చేయగలిగారని అన్నారు. సభాధ్యక్షత వహించిన వైస్‌చైర్మన్ మహ్మద్ అక్బర్ మాట్లాడుతూ సున్నితమైన అంశాల్లో పాలక, ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు వద్దని చెప్పారు. చైర్మన్‌గా తన్నీరు నాగేశ్వరరావు సఫలమైయ్యారని ప్రశంసించారు. వైస్‌చైర్మన్ అక్బర్ జోక్యంతో కౌన్సిల్ తన్నీరు రాజీనామాను ఆమోదించింది. కమిషనర్ వెంకటరమణతొలుత సభాధ్యక్షత వహించాల్సిన చైర్మన్ సమావేశానికి రాకపోవటంతో ఆయన స్థానంలో వైస్‌చైర్మన్ మహ్మద్‌అక్బర్‌ను సమావేశానికి అధ్యక్షత వహించాలని ఆహ్వానించారు.

బీఎస్పీకి పెరుగుతున్న ప్రజాదరణ

రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాస్

జగ్గయ్యపేట: బహుజన్ సమాజ్ పార్టీకి రోజురోజుకి నియోజకవర్గంలో ఆదరణ పెరుగుతుందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాస్ చెప్పారు. గాలిమిషన్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వత్సవాయి మండల నూతన కమిటీని ప్రకటించారు. పట్టణానికి చెందిన 25 కార్మిక కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా కొదమల మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్, వైసీపీ, టీడీపీ పార్టీల నిజస్వరూపం బట్టబయలు అయిందని, రాజ్యాధికారం తప్ప బహుజనుల సమస్యలు పట్టించుకోరని అర్థమైందని అన్నారు. వారందరికి ప్రత్యామ్నాయం బీఎస్పీయేనని భావించి పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. వత్సవాయి మండల అధ్యక్షుడుగా బాలు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జాలా నరసింహారావు, కార్యదర్శిగా అన్వర్ పాషాలను ఎంపిక చేశారు. పట్టణం నుంచి ఎం.సీతారామయ్య, జి.వెంకటనారాయణ, సీ.రామయ్య, సీ.నరేష్, జి.అయ్యప్ప, ఆర్.సైదులు, ఎల్.శ్రీను పార్టీలో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు షరీఫ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలు అందిపుచ్చుకోవాలి

జగ్గయ్యపేటరూరల్ : ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని అనుమంచిపల్లి గ్రామ ఎంపీయూపీ పాఠశాల జడ్పీ పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిన సందర్భంగా మంగళవారం 9వ తరగతిని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకుడు యానాల గోపిచంద్, జడ్పీటీసీ సభ్యురాలు అమ్మనబోయిన రాణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పీఆర్వో శ్రీధర్ మృతి

జగ్గయ్యపేట:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పీఆర్వోగా పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు ములుగు శ్రీధర్ (45) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక బ్రాహ్మణ బజార్‌లో నివాసం ఉంటున్న అతడు గత కొంత కాలంగా కాలేయవ్యాధితో బాధపడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం కోమాలోకి వెళ్లటంతో బంధువులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్టు డాక్టర్లు చెప్పారు. శ్రీధర్ భార్య వాణిశ్రీ ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ సమన్వయకర్తగా, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. శ్రీధర్ మృతి వార్త తెలియగానే ఎమ్మెల్యే తాతయ్య, ఆయన సోదరులు సాయిప్రసాద్, చినబాబు, సామినేని ఉదయభాను, మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్, ముత్యాల చలం, ఎమ్మెల్యే పీఏ శ్రీనివాసబాబు తదితరులు శ్రీధర్ భౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించారు. వాణిశ్రీకి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీధర్‌కు కుమార్తె, కుమారుడు ఉన్నారు. బుధవారం ఉదయం అంత్యక్రియలు జరుపుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎస్సై ప్రియకుమార్

ర్యాగింగ్‌ను తరిమికొట్టాలి

ఎస్సై ప్రియకుమార్

జగ్గయ్యపేట: మనిషికి ఉండాల్సింది మానవత్వం, స్నేహబంధమే కాని పైశాచికత్వం, రాక్షసత్వం కాదని జగ్గయ్యపేట ఎస్సై ప్రియకుమార్ అన్నారు. స్థానిక ఎస్జీఎస్ కళాశాలలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ర్యాగింగ్ ఓ విష సంస్కృతి అని, దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. ర్యాగింగ్ చేసిన వారికి చట్టం చూస్తు ఉపేక్షించదని, కఠినంగా వ్యవహరిస్తుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఈ శెట్టి, వైస్‌ప్రిన్సిపాల్ లతా మంగతాయారు, పీజీ ఇన్‌చార్జి జీడీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో దమ్ముచేస్తే ప్రయోజనం

జగ్గయ్యపేటరూరల్ : వరిపైరు నాటే ముందు పొలాలను పచ్చిరొట్టతో దమ్ము చేస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని కేవీకే శాస్త్రవేత్త వెంకట సుబ్బయ్య సూచించారు. మండలంలోని బండిపాలెం గ్రామంలో మంగళవారం పచ్చిరొట్ట పైరు సాగుచేయడంపై కలిగే ప్రయోజనాలను గురించి రైతులకు ఒక్కరోజు అవగాహన కార్యక్రమం రూపొందించారు. కార్యక్రమంలో పెంట్యాల పూర్ణచంద్రరావు, కాసరగడ్డ గురవయ్య, వ్యవసాయ అధికారి ఖాసిం, రైతులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	5.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	6.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	7.8.17 వరకు	08654 - 225666	9848824365

మొట్టమొదటి బెల్టుషాపుల రద్దు నియోజకవర్గంగా 'పేట'



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేటరూరల్: రాష్ట్రంలో మొట్టమొదటి బెల్టుషాపుల రద్దు నియోజకవర్గంగా జగ్గయ్యపేట స్థానం పొందబోతుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజ గోపాల్ అన్నారు. చిల్లకల్లులోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ అధ్యక్షతన బెల్టుషాపుల నివారణకు అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ బెల్టుషాపుల మూసివేతతోపాటు దశలవారీగా పూర్తి మద్యపాన నిషేధ రాష్ట్రంగా చేసేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ మాట్లాడుతూ జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో 95 శాతం బెల్టు షాపుల నిర్మూలన జరిగిందని, రెండు వారాల్లో బెల్టు షాపుల రహిత నియోజకవర్గంగా కనిపించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు చెప్పారు. జగ్గయ్యపేట, వత్స వాయి మండలాల్లోని 1.97 లక్షల జనాభాకు గాను ప్రభుత్వం పది లైసెన్సు షాపులను మంజూరు చేసిందన్నారు. అనుమతి పొందిన షాపుల యజ మానులు, ఒక వ్యక్తికి ఒక బాటిల్ మించి అమ్మ రాదని, ఎక్కువ మొత్తంలో అమ్మితే అది బహిరంగ షాపులో బెల్టు అమ్మేవారి వద్ద లభిస్తే షాపును సీజ్ చేస్తామని తెలిపారు. ఇప్పటికే నందిగామ పరిధిలో నాలుగు షాపుల లైసెన్సులు రద్దు చేశారని, జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో మరో నాలుగు షాపులు రద్దు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

బెల్టుషాపుల నిర్మూలన కోసం వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కల్యాణ్ కుమార్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ప్రసాద్, సర్పంచ్‌లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు



పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్‌లో లాకప్ రూమ్‌ను , వత్సవాయి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

పెనుగంచిప్రోలు: జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ముఖ్యమైన ప్రదేశాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. ఎస్పీ త్రిపాఠి మంగళవారం పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను సందర్శించి పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో సీఐ వై.వి.ఎల్ నాయుడు, ఎస్సై అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి: స్థానిక పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మంగళవారం ఆక స్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని పలు సమస్యల గురించి సీఐ వైవీఎల్ నాయుడు, ఎస్సై జేవీ రమణను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్ల పంపిణీ

వత్సవాయి: గోపినేనిపాలెం జడ్పీహెచ్ పాఠశాలకు చెందిన 160 మంది విద్యార్థులకు ప్రభుత్వం మంజూరుచేసిన మధ్యాహ్న భోజన పథకం ప్లేట్‌లను సర్పంచ్ తులసి బ్రహ్మం, పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 32, వంగ 23, వంగ (గుండ్రం)20 బెండ 10, పచ్చిమిర్చి 27, బజ్జిమిర్చి 24, కాకర 16, బీర 10, క్యాబేజి 15, క్యారెట్ 48, దొండ 12, బంగాళాదుంప 13, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుళ్లు, 18, దోస 12, సొర 7/6, పొట 22, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 26, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 25, బీట్‌రూట్ 23, కీర దోస 20 ఫ్రెంచ్ బీన్స్ 48, కాప్సికం 46, బఠాణి కాయలు--, ఆకాకర 130, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 25, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, కాకరస్టార్ 28, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8, కోడిగుడ్డు -1 రూ.3.55

లబ్ధిదారులకు సదుపాయాలు సక్రమంగా అందేలా చూడాలి


గుమ్మడిగుర్రులో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

పెనుగంచిప్రోలు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా చేరేలా అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. మండలంలోని గుమ్మడిగుర్రు గ్రామంలో రూ.8.5లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన భవనాన్ని శ్రీరాం రాజగోపాల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ఇందుపల్లి శ్రీదేవి, సర్పంచ్ పొన్నం రంగారావు, డీసీ ఛైర్మన్లు వేగినేటి గోపాలకృష్ణమూర్తి, యార్లగడ్డ విశ్వనాథం, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల వెంకటసీతారామయ్య, టీడీపీ జిల్లా కార్యవర్గసభ్యులు, మావినేని వెంకట్రావు, ఎంఈవో నాగిరెడ్డి, మండల అంగన్‌వాడీ కార్యకర్తల సంఘ అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన తువ్మా అరుణకు రూ.15వేలు, బెల్లంకొండ శేషమ్మ రూ.17,340ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శ్రీరాం రాజగోపాల్ అందజేశారు.

అదనపు ధరలు వసూలుచేస్తే చర్యలు


ఉచిత ఇసుకపై సమీక్ష చేస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సై

పెనుగంచిప్రోలు: మండలంలోని శెనగపాడు ఇసుకరేవువద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన ధరలను మాత్రమే కూలీలు, ట్రాక్టర్ యజమానులు తీసుకోవాలని తహసీల్దార్ కె.నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన ఉచిత ఇసుకరేవుల వద్ద ట్రాక్టర్లకు వసూలు చేయాల్సిన ధరలపై ఎంపీడీవో వై.శ్రీనివాసరెడ్డి, ఎస్సై అవినాష్, తహసీల్దార్ కె.నాగేశ్వరరావులు మంగళవారం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి ట్రాక్టర్ యజమానులు కాని, కూలీలు కాని ఒక్కరూపాయి కూడా అదనంగా వసూలు చేయకూడదని, ఎవరైనా ఎక్కువ వసూలుచేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పెనుగంచిప్రోలు: మండలంలోని శెనగపాడు గ్రామానికి చెందిన కోనంగి స్వామి (36) అనేవ్యక్తి ప్రమాదవశాస్తూ జరిగిన విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. సోమవారం రాత్రి తన ఇంట్లోని ఫ్యాన్ స్విచ్‌వేయగా విద్యుత్‌కు గురై మృతిచెందాడు. స్వామి మృతదేహానికి మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఐ.అవినాష్ తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు పిల్లలు ఉన్నారు.

గ్రంథాలయం ప్రారంభోత్సవం నేడు

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులో సుమారు రూ.15లక్షల ప్రభుత్వనిధులతో ఏర్పాటు చేసిన యేరువ వెంకటనర్సయ్య మెమోరియల్ శాఖా గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ బుధవారం ప్రారంభిస్తారని గ్రంథాలయ అధికారి ఇంజం వెంకటేశ్వరరావు తెలిపారు. జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందని, పలువురు ప్రముఖులు పాల్గొంటారని వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

జగ్గయ్యపేటరూరల్ : మండలంలోని గండ్రాయి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి తెలిపారు. షేర్ మహమ్మద్‌ఫేట గ్రామానికి చెందిన చిర్రా వీరాంజనేయులు, వాహన డ్రైవర్, రాజులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

విజయవాడ డివిజన్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా రామారావు


జగ్గయ్యపేటరూరల్: విజయవాడ డివిజన్ రేషన్ డీలర్‌ల సంక్షేమ సంఘ అధ్యక్షుడుగా బండిపాలెంకు చెందిన తాటి రామారావును నియమిస్తూ ప్రధాన కార్యదర్శి మానికొండ శ్రీనివాస్, కాగితపు కొండ, విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్సీ టీడీ జనార్దన్ చేతుల మీదుగా రామారావుకు అందజేశారు. పలువురు రేషన్ డీలర్లు రామారావును అభినందించారు.


ఎమ్మెల్సీ జనార్దన్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న రామారావు

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
   1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
   3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
   1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1) మొదటి చార్టర్ చట్టం - 1793
   2) రెండో చార్టర్ చట్టం - 1813
   3) మూడో చార్టర్ చట్టం - 1883
   4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) నెహ్రూ
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) సుభాష్ చంద్రబోస్
   4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
   1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
   3) బల్బర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
    1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
    1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
    1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
    3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1856 2) 1857
    3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
    1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
    3) విలియం బెంటింగ్
    4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
    1) రవీంద్రనాథ్ ఠాగూర్
    2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) సుభాష్ చంద్రబోస్
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయి?
    1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
    3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
    1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
    3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
    1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
    3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
    1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
    3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
    1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
    3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
    1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
    1) దాదాబాయి నౌరోజి
    2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
    3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
    1) 1909 చట్టం 2) 1813 చట్టం
    3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
    1) లార్డ్ మెకాలే 2) మార్లే
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
    1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
    1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
    1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
    3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
    1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



    1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
    1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
    3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
    1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
    3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
    1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
    3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
    1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
    4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
    1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
    3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
    3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
    1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
    3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: **30**

బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5

అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.

వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: ఏడాది

ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: **128**

పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: **24**

డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3

అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.

ట్రైనింగ్: ఏడాది

స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.

ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: **46**

పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.

వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.

ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న

వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562

వెబ్‌సైట్: www.jntbgri.res.in

మధ్యాహ్న భోజనం పరిశీలన

వీరులపాడు : జయంతి మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో, సర్పంచ్ గువ్వల సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బియ్యంలో లోపాలు ఉంటే వాటిని డీలర్ల వద్దకు తీసుకువెళ్లి మార్చుకోవాలన్నారు. ఏజన్సీ నిర్వాహకులకు ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలన్నారు.

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌నాథ్, నీటి సంఘం అధ్యక్షుడు కోటేరు శివారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ షాపులో ఏజీపీవో తనిఖీ

నందిగామ: పట్టణంలోని వెంకటేశ్వర ఆయిల్ ట్రేడర్స్ షాపుపై ఏజీపీవో అధికారులు దాడులు నిర్వహించి పది లక్షలు విలువచేసే వంట నూనెలను స్వాధీనం చేసుకున్నారు. ఏజీపీవో జిల్లా అధికారి ఖాన్ డివిజనల్ ఏఎస్‌వో కోమలి పద్మజ, పీడీఎస్ డీటీ ధరియాలు షాపులపై దాడులు చేశారు. ఈ దాడులలో 17,040 లీటర్ల ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమానిపై 6 (ఏ) కింద కేసు నమోదు చేశారు. ఖాన్ మాట్లాడుతూ రికార్డులు సరిగ్గా లేకపోవడం వల్ల సరుకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఏజీపీవో అధికారులు

పూర్తి స్థాయిలో తాగునీరు

● ఎన్టీఆర్ జలసిరి పథకాన్ని పరిశీలించిన శిల్ప

వీరులపాడు : పూర్తి స్థాయిలో తాగునీరు అందించే లక్ష్యంతోనే ప్రభుత్వం ఎన్టీఆర్ జలసిరి పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎన్ఆర్‌జీఎస్ అసిస్టెంట్ కమిషనర్ కె.శిల్ప అన్నారు. మండలంలో ఈ పథకం కింద వేసిన 22 బోరు పంపులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఒక్కొక్క బోరు పంపునకు ప్రభుత్వం 1.19 లక్షల రూపాయలను అందజేస్తుందన్నారు. బోరు వేసినందుకు 25వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు జలసిరిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో కె.రామకృష్ణ, ఏపీవో రమాదేవి, టెక్నికల్ అసిస్టెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



బోరు పంపులను పరిశీలిస్తున్న ఎన్ఆర్‌జీఎస్ అసిస్టెంట్ కమిషనర్ శిల్ప



కంచికచర్ల వచ్చిన మంత్రి దేవినేని ఉమాకు ఎమ్మెల్యే సౌమ్య రాఖీ కట్టారు. ఆమెకు మంత్రి ఆశీస్సులు అందజేశారు. **(కంచికచర్ల)**

మౌలిక సదుపాయాలకు భారీగా నిధులు

మంత్రి దేవినేని ఉమా

కంచికచర్లరూరల్: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్ద యెత్తున నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కంచికచర్ల మండలంలో ఎమ్మెల్యేతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కొత్తపేటలో రూ.81 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, రూ.12 లక్షలతో ఏర్పాటు చేస్తున్న తాగునీటి పైపులైను పనులకు శంకుస్థాపన చేశారు. గనిఆత్కూరులో 25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. చెవిటికల్లు వద్ద కృష్ణానదిపై 41 కోట్ల రూపాయలతో నిర్మించిన కంచికచర్ల, గనిఆత్కూరు సాగునీటి ఎత్తిపోతల పథకాలను ప్రారంభించారు. వీటివల్ల 6,665 ఎకరాలకు సాగునీరు అందనున్నదన్నారు. మంత్రి ఉమా మాట్లాడుతూ లోటు బడ్జెట్ అయినప్పటికీ సీఎం కృషి వల్ల గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయన్నారు.

పరిటాలలో...

22 లక్షల రూపాయలతో చేపట్టిన పరిటాల నుంచి నక్కలంపేట వెళ్లే రోడ్డు విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. నక్కలంపేటలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మాగంటి శివరామకృష్ణయ్య జ్ఞాపకార్థం ఆరు లక్షలతో నిర్మించిన విశ్రాంత మందిరాన్ని, పార్టీ వ్యవస్థాపకుడు ఎన్.టి.రామారావు, మాజీ మంత్రి దేవినేని వెంకట రమణ విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్‌పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, కోగంటి రామారావు, మాగంటి బాబు, ఎంపీటీసీ సభ్యులు మాగంటి పుల్లారావు, తోటకూర రామారావు, మాజీ ఎంపీపీ పరిటాల భాగ్యలక్ష్మి, సర్పంచ్‌లు సూర్యదేవర శ్రీనివాసరావు, తంగిరాల పద్మావతి, గంధం శ్రీరామ్మూర్తి, బలుసు సుశీల, కొమ్మినేని నరసయ్య, మూరకొండ ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షుడు కోగంటి విష్ణువర్ధనరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెలగా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు గుత్తా రత్నం, ఓంకార్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



గనిఆత్కూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే సౌమ్య

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

నందిగామరూరల్: ఐతవరం, అంబారుపేట గ్రామాల్లో మంగళవారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఐతవరం గ్రామంలో రైతుల నుండి 14, అంబారుపేట గ్రామంలో 23 భూసమస్యలపై దరఖాస్తులు రైతులు అందజేసినట్లు తహసీల్దార్ శ్రీరామకృష్ణ తెలిపారు. గ్రామసభల్లో రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందచేసి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఐలపోగు నాగమ్మ, ఐలపోగు భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గోనేపల్లిచంద్రకళ, అంకమరావు, పావులూరి వేణు, ఐలపోగు నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మోగులూరులో..

కంచికచర్ల: మోగులూరు గ్రామంలో మంగళవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. భూ సమస్యలపై రైతులు మొత్తం 34 అర్జీలు అందచేశారు. ఈసభలో డిప్యూటీ తహసీల్దార్ దాదాసాహెబ్, ఆర్ఐ నాగుల్‌మీరా పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నందిగామరూరల్: పల్లగిరి గుట్టు వద్ద గల మరియ నివాస్ పాఠశాలలో నందిగామ ఫైర్ స్టేషన్ సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. ఫైర్ అధికారి జి.ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు ఎగసి పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఫైబర్ కేబుల్ తక్షణమే ఏర్పాటు చేయాలి

● సీపీఎం డివిజన్ కార్యదర్శి గోపాల్

నందిగామ: ఫైబర్ కేబుల్‌ను పట్టణంలో తక్షణమే ఏర్పాటు చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి కటారపు గోపాల్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డీటీ మూర్తికి వినతి పత్రం అందజేశారు. పల్లెటూళ్లలో సైతం ఫైజర్ కేబుల్ ప్రసారాలు వస్తున్నాయని, పట్టణంలో ప్రయివేటు కేబుల్ ఆపరేటర్ ప్రయోజనం కోసం ఫైబర్ కేబుల్ ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. తక్షణమే ఫైబర్ కేబుల్ ప్రసారాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ ఖాసిం, వేల్పుల ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	33	31
వంగ	22	22
బెండ	10	10
పచ్చిమిర్చి	31	27
బజ్జీ మిర్చి	25	26
కాకర	14	15
బీర	8	10
కాలిఫ్లవర్	18	17
క్యాబేజి	13	13
క్యారెట్	53	49
దొండ	13	15
బంగాళ దుంప	14	13
ఉల్లిపాయలు	22	26
గోరు చిక్కుళ్లు	18	28
దోస	13	14
సొరకాయ	7	7
అరటికాయ	7	8
చామ దుంప	28	26
మునగకాయ	5	5
కంద	25	26
బీట్‌రూట్	24	25
కీరదోస	20	20
బీన్స్	48	38
కాప్సికం	46	46
చిలకడ దుంప	22	22

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నక్షత్రం
విజయ : గౌతమ్‌నంద
మయూరి : ఫిదా

● కంచికచర్ల..

పీవీఆర్ సినీప్లెక్స్ : నక్షత్రం
స్ర్కీన్ 2 : గౌతమ్ నంద
శ్రీనివాస ఏసీ : ఫిదా

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	7 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	7 వరకు	275238	9848824365

యార్డు చైర్మన్ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు

నందిగామ: నందిగామ మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియమితుడైన చిరుమామిళ్ల శ్రీనివాసరావును పలువురు టీడీపీ నాయకులు, రైతులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డులోని మిర్చి కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం ఆయన్ను కలసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏచూరి రామకృష్ణ, పంగా సతీష్, వడ్డెల్లి శ్రీనివాసరావు, పారేపల్లి సాయిబాబు, కోఆప్షన్ సభ్యుడు గోపు పూర్ణచంద్రరావు, యార్డు కార్యదర్శి గోవిందు తదితరులు చిరుమామిళ్లకు శుభాకాంక్షలు తెలిపారు.



చిరుమామిళ్లను సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

ఆటో డ్రైవర్లకు సీఐ కౌన్సెలింగ్

నందిగామరూరల్: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్స్ రూల్స్‌కు విరుద్ధంగా ఆటో డ్రైవర్లు ప్రవర్తిస్తే చర్యలు తప్పవని సీఐ రమణ హెచ్చరించారు. అడ్డరోడ్డు వద్ద మంగళవారం ఆటోలు తనిఖీ చేసి, కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆటోలో 15 మంది ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లడం నేరమన్నారు. ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు వ్యవహరించాలని సీఐ ఆదేశించారు.



ఏఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



ఏఎంసీ చైర్మన్ నన్నపనేనిని సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

అంకితభావంతో రైతులకు సేవలందిస్తా..

ప్రమాణ స్వీకారోత్సవంలో ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ

కంచికచర్ల: రైతుల సంక్షేమానికి నిస్వార్థం, అంకితభావంతో సేవలు అందిస్తానని ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ అన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సక్షంలో కార్యదర్శి డీసీహెచ్ సుబ్బారావు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చాను. ఎండ, వాననక రేయింబవళ్లు శ్రమించే రైతుల కష్టాలు ఏమిటో తనకు తెలుసున్నారు. గత రెండేళ్లలో యార్డు అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి నిస్వార్థంగా పనిచేసానని, ఇప్పుడు కూడా అలాగేపనిచేస్తానన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఇంతకుముందు 70 లక్షల రూపాయలున్న యార్డు ఆదాయాన్ని 1.90 కోట్ల రూపాయలకు పెంచేందుకు కృషి చేశానన్నారు. రాబడి పెరగడంతో గ్రేడ్-2 కేటగిరిలో ఉన్న యార్డును గ్రేడ్-1గా పదోన్నతి కల్పించాలని మంత్రిని కోరారు. గత ఏడాది మినుములు ఇంకా రైతుల వద్ద మూలుగుతున్నాయని, ప్రస్తుతం ఖరీఫ్ పెసర పంట ఇళ్లకు వస్తున్నదన్నారు. రైతులను ఆదుకునేందుకు తక్షణమే నాఫెడ్ లేదా మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించాలని కోరారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు నన్నపనేనిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, ఎంపీపీలు వేల్పుల ప్రశాంతి, పాటిబండ్ల జయపాల్, జడ్‌పీటీసీ సభ్యులు కోగంటి బాబు, వాసిరెడ్డి ప్రసాద్, నందిగామ యార్డు చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, మునిసిపల్ చైర్‌పర్సన్ వై.పద్మావతి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు నన్నపనేని నరసింహారావు, సర్పంచ్ గద్దె ప్రసాద్, సీనియర్ నాయకుడు కోగంటి రామారావు, వైస్ ఎంపీపీ అల్లాడి కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ అన్వర్, మాజీ ఎంపీపీ నాగవరపు రాజు, గ్రంథాలయసంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, ఉన్నం నరసింహారావు, మేకల సుధాకర్, కొండూరి వెంకట రమణ, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెలగా శ్రీనివాసరావు, గోగినేని అమర్‌నాధ్, తెలుగు మహిళ అధ్యక్షురాలు బత్తుల విజయలక్ష్మి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యులకు అండగా టీడీపీ

● నందిగామ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోటేశ్వరరావు

నందిగామ: తెలుగుదేశం ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తుందని ఐదో వార్డు కౌన్సిలర్ యేచూరి రామకృష్ణ అన్నారు. నందిగామ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌గా నియమితుడైన సముద్రాల కోటేశ్వరరావు(కోటి)ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కోటి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో ఆర్యవైశ్యలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తొలిసారిగా ఆర్యవైశ్య వర్గానికి చెందిన సముద్రాల కోటేశ్వరరావుకు ఏఎంసీ వైస్ చైర్మన్ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కోటేశ్వరరావు నియామకానికి సహకరించిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, చిరుమామిళ్ల శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పారేపల్లి సాయిబాబు, సముద్రాల వెంకన్న, వనమా నరసింహారావు, కోఆప్షన్ సభ్యుడు గోపు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



కంచికచర్ల వచ్చిన మంత్రి దేవినేని ఉమాకు ఎమ్మెల్యే సౌమ్య రాఖీ కట్టారు. ఆమెకు మంత్రి ఆశీస్సులు అందజేశారు. (కంచికచర్ల)

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

వీరులపాడు: ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షించికునేందుకే ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్ అందిస్తుందన్ని సర్పంచ్ కోయా సాయిరాజా అన్నారు. పొన్నవరం ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది మంగళవారం వ్యాక్సిన్‌ను అందజేశారు. సాయిరాజా మాట్లాడుతూ9 నెలలు నిండిన వారి నుంచి 15 సంవత్సరాలలోపు వ్యాక్సిన్ వేయించాలన్నారు. షేక్ అక్బర్ బాషా, కడియాల నరసింహారావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యుత్ చట్టాలపై అవగాహన

చందర్లపాడు: బొబ్బిళ్లపాడు గ్రామంలో విద్యుత్ చట్టాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి బి. పాపిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్‌ను దుర్వినియోగం చేయకుండా సక్రమంగా వాడుకోవాలని, ప్రమాదాలు నివారించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరిగినపుడు వినియోగదారులు ఆ సంస్థల నుంచి పరిహారం పొందవచ్చునన్నారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జుననరావు, న్యాయవాదులు వి.పరమేశ్వరరావు, ఎన్.బాబు, ఎ.శ్రీనవాసరావు, ఏఈ ఎన్.తారాచంద్, సర్పంచ్ కోండ్రుకుమారి, ఏఎస్ఐ డి.వి.రామారావు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి పాపిరెడ్డి






యార్డులో 2800 టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ: నందిగామ మార్కెట్ యార్డులో మొత్తం 28 వందల టిక్కీల మిర్చిని కొనుగోలు చేశారు. మంగళవారం 18 మంది బయ్యర్లు వేలంలో పాల్గొన్నారు. అత్యధికంగా 75 వందల రూపాయల ధర లభించగా, అత్యల్పంగా 31 వందల రూపాయల ధర లభించింది. మొత్తం 51 మంది రైతులు మిర్చిని విక్రయించారు. యార్డు కార్యదర్శి గోవిందు, మండల టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయ్?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుఫోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలట్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజీ



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హాలీ కమిటీ
3) మాడిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో ప్రొబెషనరీ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో



ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - అప్రెంటిస్‌ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్ట్‌క్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్ల ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

మధ్యాహ్న భోజనం పరిశీలన

వీరులపాడు : జయంతి మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో, సర్పంచ్ గువ్వల సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బియ్యంలో లోపాలు ఉంటే వాటిని డీలర్ల వద్దకు తీసుకువెళ్లి మార్చుకోవాలన్నారు. ఏజన్సీ నిర్వాహకులకు ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలన్నారు.

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌నాథ్, నీటి సంఘం అధ్యక్షుడు కోటేరు శివారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ షాపులో ఏజీపీవో తనిఖీ

నందిగామ: పట్టణంలోని వెంకటేశ్వర ఆయిల్ ట్రేడర్స్ షాపుపై ఏజీపీవో అధికారులు దాడులు నిర్వహించి పది లక్షలు విలువచేసే వంట నూనెలను స్వాధీనం చేసుకున్నారు. ఏజీపీవో జిల్లా అధికారి ఖాన్ డివిజనల్ ఏఎస్‌వో కోమలి పద్మజ, పీడీఎస్ డీటీ ధరియాలు షాపులపై దాడులు చేశారు. ఈ దాడులలో 17,040 లీటర్ల ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమానిపై 6 (ఏ) కింద కేసు నమోదు చేశారు. ఖాన్ మాట్లాడుతూ రికార్డులు సరిగ్గా లేకపోవడం వల్ల సరుకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.


రికార్డులు పరిశీలిస్తున్న ఏజీపీవో అధికారులు

మౌలిక సదుపాయాలకు భారీగా నిధులు

మంత్రి దేవినేని ఉమా

కంచికచర్లరూరల్: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్ద యెత్తున నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కంచికచర్ల మండలంలో ఎమ్మెల్యేతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కొత్తపేటలో రూ.81 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, రూ.12 లక్షలతో ఏర్పాటు చేస్తున్న తాగునీటి పైపులైను పనులకు శంకుస్థాపన చేశారు. గనిఆత్కూరులో 25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. చెవిటికల్లు వద్ద కృష్ణానదిపై 41 కోట్ల రూపాయలతో నిర్మించిన కంచికచర్ల, గనిఆత్కూరు సాగునీటి ఎత్తిపోతల పథకాలను ప్రారంభించారు. వీటివల్ల 6,665 ఎకరాలకు సాగునీరు అందనున్నదన్నారు. మంత్రి ఉమా మాట్లాడుతూ లోటు బడ్జెట్ అయినప్పటికీ సీఎం కృషి వల్ల గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయన్నారు.

పరిటాలలో...

22 లక్షల రూపాయలతో చేపట్టిన పరిటాల నుంచి నక్కలంపేట వెళ్లే రోడ్డు విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. నక్కలంపేటలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మాగంటి శివరామకృష్ణయ్య జ్ఞాపకార్థం ఆరు లక్షలతో నిర్మించిన విశ్రాంత మందిరాన్ని, పార్టీ వ్యవస్థాపకుడు ఎన్.టి.రామారావు, మాజీ మంత్రి దేవినేని వెంకట రమణ విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్‌పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, కోగంటి రామారావు, మాగంటి బాబు, ఎంపీటీసీ సభ్యులు మాగంటి పుల్లారావు, తోటకూర రామారావు, మాజీ ఎంపీపీ పరిటాల భాగ్యలక్ష్మి, సర్పంచ్‌లు సూర్యదేవర శ్రీనివాసరావు, తంగిరాల పద్మావతి, గంధం శ్రీరామ్మూర్తి, బలుసు సుశీల, కొమ్మినేని నరసయ్య, మూరకొండ ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షుడు కోగంటి విష్ణువర్ధనరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెలగా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు గుత్తా రత్నం, ఓంకార్, రఫీ తదితరులు పాల్గొన్నారు.


గనిఆత్కూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే సౌమ్య

పూర్తి స్థాయిలో తాగునీరు

● ఎన్టీఆర్ జలసిరి పథకాన్ని పరిశీలించిన శిల్ప

వీరులపాడు : పూర్తి స్థాయిలో తాగునీరు అందించే లక్ష్యంతోనే ప్రభుత్వం ఎన్టీఆర్ జలసిరి పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎన్‌ఆర్‌జీఎస్ అసిస్టెంట్ కమిషనర్ కె.శిల్ప అన్నారు. మండలంలో ఈ పథకం కింద వేసిన 22 బోరు పంపులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఒక్కొక్క బోరు పంపునకు ప్రభుత్వం 1.19 లక్షల రూపాయలను అందజేస్తుందన్నారు. బోరు వేసినందుకు 25వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు జలసిరిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో కె.రామకృష్ణ, ఏపీవో రమాదేవి, టెక్నికల్ అసిస్టెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.


బోరు పంపులను పరిశీలిస్తున్న ఎన్‌ఆర్‌జీఎస్ అసిస్టెంట్ కమిషనర్ శిల్ప

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

నందిగామరూరల్: ఐతవరం, అంబారుపేట గ్రామాల్లో మంగళవారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఐతవరం గ్రామంలో రైతుల నుండి 14, అంబారుపేట గ్రామంలో 23 భూసమస్యలపై దరఖాస్తులు రైతులు అందజేసినట్లు తహసీల్దార్ శ్రీరామకృష్ణ తెలిపారు. గ్రామసభల్లో రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందచేసి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఐలపోగు నాగమ్మ, ఐలపోగు భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గోనేపల్లిచంద్రకళ, అంకమరావు, పావులూరి వేణు, ఐలపోగు నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మోగులూరులో..

కంచికచర్ల: మోగులూరు గ్రామంలో మంగళవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. భూ సమస్యలపై రైతులు మొత్తం 34 అర్జీలు అందచేశారు. ఈసభలో డిప్యూటీ తహసీల్దార్ దాదాసాహెబ్, ఆర్ఐ నాగుల్‌మీరా పాల్గొన్నారు.


ప్రదర్శన నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నందిగామరూరల్: పల్లగిరి గుట్టు వద్ద గల మరియ నివాస్ పాఠశాలలో నందిగామ ఫైర్ స్టేషన్ సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. ఫైర్ అధికారి జి.ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు ఎగసి పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలొన్నారు.

బీఎస్పీకి పెరుగుతున్న ప్రజాదరణ

రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాస్

జగ్గయ్యపేట: బహుజన్ సమాజ్ పార్టీకి రోజురోజుకి నియోజకవర్గంలో ఆదరణ పెరుగుతుందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాస్ చెప్పారు. గాలిమిషన్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వత్సవా యి మండల నూతన కమిటీని ప్రకటించారు. పట్టణానికి చెందిన 25 కార్మిక కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా కొదమల మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్, వైసీపీ, టీడీపీ పార్టీల నిజస్వరూపం బట్టబయలు అయిందని, రాజ్యాధికారం తప్ప బహుజనుల సమస్యలు పట్టించుకోరని అర్థమైందని అన్నారు. వారందరికి ప్రత్యామ్నాయం బీఎస్పీయేనని భావించి పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. వత్సవాయి మండల అధ్యక్షుడుగా బాలు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జాలా నరసింహారావు, కార్యదర్శిగా అన్వర్ పాషాలను ఎంపిక చేశారు. పట్టణం నుంచి ఎం.సీతారామయ్య, జి.వెంకటనారాయణ, సీ.రామయ్య, సీ.నరేష్, జి.అయ్యప్ప, ఆర్.సైదులు, ఎల్.శ్రీను పార్టీలో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు షరీఫ్ పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న సీసీఎం నాయకులు

ఫైబర్ కేబుల్ తక్షణమే ఏర్పాటు చేయాలి

● సీపీఎం డివిజన్ కార్యదర్శి గోపాల్

నందిగామ: ఫైబర్ కేబుల్‌ను పట్టణంలో తక్షణమే ఏర్పాటు చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి కటారపు గోపాల్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డీటీ మూర్తికి వినతి పత్రం అందజేశారు. పల్లెటూళ్లలో సైతం ఫైజర్ కేబుల్ ప్రసారాలు వస్తున్నాయని, పట్టణంలో ప్రయివేటు కేబుల్ ఆపరేటర్ ప్రయోజనం కోసం ఫైబర్ కేబుల్ ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. తక్షణమే ఫైబర్ కేబుల్ ప్రసారాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ ఖాసిం, వేల్పుల ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	33	31
వంగ	22	22
బెండ	10	10
పచ్చిమిర్చి	31	27
బజ్జీ మిర్చి	25	26
కాకర	14	15
బీర	8	10
కాలిఫ్లవర్	18	17
క్యాబేజి	13	13
క్యారెట్	53	49
దొండ	13	15
బంగాళ దుంప	14	13
ఉల్లిపాయలు	22	26
గోరు చిక్కుళ్లు	18	28
దోస	13	14
సొరకాయ	7	7
అరటికాయ	7	8
చామ దుంప	28	26
మునగకాయ	5	5
కంద	25	26
బీట్‌రూట్	24	25
కీరదోస	20	20
బీన్స్	48	38
కాప్సికం	46	46
చిలకడ దుంప	22	22

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 9వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 9వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - పిదా
తిరుమల - గౌతమ్‌నంద
సత్యనారాయణ - నక్షత్రం
మినిసత్యనారాయణ - దర్శకుడు

ఆ రోడ్డులో ప్రయాణం.. నరకప్రాయం!

● అధ్వానస్థితిలో గన్నవరం ఆర్అండ్‌బి రోడ్డు ● గోతుల రోడ్డుల ప్రయాణికుల అవస్థలు ● పట్టించుకోని అధికారులు, పాలకులు

(ఆగిరిపల్లి) : గతుకుల రహదారులతో ఆగిరిపల్లి వాసులు బెంబేలెత్తిపోతున్నారు. చొప్పరమెట్ల గెయిల్‌ఇండియా సంస్థ నుంచి గన్నవరం మండలం కేసరపల్లివరకు నిర్మించిన భూగర్భగ్యాస్‌లైన్ నిర్మాణం కోసం ఆగిరిపల్లిలో ఆర్అండ్‌బి రోడ్డును తవ్వి పైప్ లైన్ వేశారు. దీంతో స్థానిక జడ్పీపాఠశాల నుంచి ప్రభుత్వజూనియర్ కళాశాలవరకు గన్నవరం రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. పలుచోట్ల రోడ్లమధ్య పైప్ లైన్ నిర్మాణానికి తీసిన గోతులను అస్తవ్యస్తంగా పూడ్చివేయడంతో వాహనదారుల అవస్థలు వర్ణనాతీతం. పెద్దకొరాయిసెంటర్‌నుంచి గవర్నమెంట్ కాలేజీవరకు పెద్దపెద్దగోతులు ఏర్పడటంతో గోతుల్లో వర్షం నీరు చేరి వాహనదారులకు ప్రాణ సంకటంగా మారాయి. దీంతో ఈ రోడ్డువెంట ప్రయాణం అంటేనే స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్యాస్‌పైప్‌లైన్ నిర్మాణం పూర్తిఅయినా నేటి వరకు రోడ్డును పునరుద్ధరించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఎయిర్‌పోర్టుకు ఈ రహదారివెంట వెళుతున్నా ఇక్కడి దుస్థితిని పట్టించుకోకపోవడం విచారకరం. ఆగిరిపల్లి మండల ఇన్‌చార్జ్ ఆర్అండ్‌బి ఏఈ భాస్కర్‌రావును వివరణ కోరగా, రెండురోజుల్లో గన్నవరం రోడ్డు గోతులుపూడ్చేపనులు చేస్తామని, వచ్చే వేసవిలో బి.టిరోడ్డునిర్మాణం చేపడతామన్నారు.



గన్నవరం రోడ్డుపై గోతులు, నిలిచిన నీరు

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు



ముసునూరు : పిల్లలందరూ తప్పనిసరిగా మిజిల్స్ రుబెల్లా ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించుకోవాలని డీసీ చైర్మన్ తుమ్మలనాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరామచంద్ర అన్నారు. ముసునూరు వైద్యులు జగన్‌మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం యల్లాపురం ఎంపీయుపీ పాఠశాల, వేల్పుచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జలగం పద్మజ, మేరుగు తేరేజమ్మ తదితరులు పాల్గొన్నారు.

● **చాట్రాయిలో..**

మండలంలోని పోలవరం గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ స్కూల్స్‌లో విద్యార్థులకు ఎం.ఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొట్టురామచంద్రరావు, తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల నోబుల్‌రెడ్డి, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మరిడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సత్యనారాయణరాజు, వైద్యఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: నూజివీడు మండలం దిగవల్లి పిహెచ్‌సి పరిధిలోని పోతురెడ్డిపల్లి, మర్రికుంట, రామన్నగూడెం గ్రామాల్లో ఎం.ఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని 4వ రోజుకూడా నిర్వహించారు. ఈ సందర్భంగా దిగవల్లి పిహెచ్‌సి వైద్యఅధికారిణి డాక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ ఆయాగ్రామాల పరిధిలో 1186మంది పిల్లలకు ఎం.ఆర్ వ్యాక్సిన్‌ను వేయటం జరిగిందన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం..


రహదారిని పరిశీలిస్తున్న నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య తదితరులు

● **ఆర్డీవో చెరుకూరి రంగయ్య**

నూజివీడు రూరల్: రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆర్డీవో చెరుకూరి రంగయ్య అన్నారు. నూజివీడు మండలం మీర్జాపురం గ్రామం నుంచి బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలోని ఏపీఐఐసికి వెళ్ళే రహదారిని మంగళవారం నూజివీడు ఆర్డీవో చెరుకూరిరంగయ్య, తహసీల్దార్ డి.వనజాక్షితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ రహదారికి ఇరువైపులవున్న గ్రామంలోని రైతులు, ఈ రహదారి అభివృద్ధికి సంబంధించి భూసేకరణ చేస్తున్న నేపథ్యంలో, భూములు కోల్పోతున్నామంటూ ఆర్డీవో దృష్టికి తీసుకురావడంతో పాటు ఈ రహదారికి పక్కనేవున్న డొంకరోడ్డు అభివృద్ధి చేస్తే తమభూములు యదాతథంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సర్వేయర్లు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం, మర్లపాలెంలో పొలం పిలుస్తోంది

చాట్రాయి : మండలంలోని పోలవరం, మర్లపాలెం గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏవో చిన్నసూరిబాబు, రైతులతో కలిసి వేరుశెనగ, వరిపంటలు పండించారు.

వేరుశెనగ పూతదశలో ఎకరానికి 200కిలోలు జిప్సమ్ వేసుకోవాలని, వరిపైరులో బాటలు తీసుకోవాలని, దీన్నివల్ల దోమపోటు తగ్గుతుందని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో రామకృష్ణనాయక్, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

పుట్రేలలో మీఇంటికి మీభూమి కార్యక్రమం

విస్సన్నపేట : మీఇంటికి మీభూమి కార్యక్రమం మంగళవారం పుట్రేల పంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. తహసీల్దార్ రాజ్యలక్ష్మి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 264 దరఖాస్తులు అందగా పట్టాదార్‌పాస్‌పుస్తకాల గురించి, అడంగల్ కాపీల్లో మార్పులు గురించి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. కోటగిరి వాసుబాబు, డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు, ఆర్ఐ సుధాకర్, గ్రామసర్పంచ్ పెద్దిబోయిన కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : ఎంఈవో

విస్సన్నపేట : ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండలవిద్యాశాఖ అధికారి ఏ.వెంకటరత్నం తెలిపారు. మంగళవారం విస్సన్నపేటలోని మానవవనరుల భవనంలో ప్రధానోపాధ్యాయులతో ఎంఈవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని తెలిపారు. పోటీ ప్రపంచంలో వత్తిడిని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.

రమణక్కపేటలో పారిశుధ్యం అధ్వానం



ముసునూరు: రమణక్కపేటలోని పలుకాలనీల్లో పారిశుధ్యం పరిస్థితిపై ఈవోపీఆర్డీ పి.శంకర్‌రావు, కార్యదర్శి యోహాను, సర్పంచ్ జుజ్జునూరివెంకమ్మ తదితరులకు కాలనీవాసులు వివరించారు. హరిజనవాడలో గత రెండేళ్లుగా డ్రైయిన్లలో పూడికతీత చేపట్టలేదని, మురుగునీరు రోడ్లపైనే ప్రవహించడంతో పాటు పలుప్రదేశాల్లో నిల్వ ఉండటం వల్ల దోమలు విజృంభిస్తున్నాయని మహిళలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఈవోపీఆర్డీ పంచాయతీకార్యదర్శి, సర్పంచ్‌ల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. సత్వర చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి

● **తహసీల్దార్ డి.వనజాక్షి**

నూజివీడు రూరల్ : రైతులు భూ సమస్యలను గ్రామసభల్లో పరిష్కరించుకోవాలని నూజివీడు తహసీల్దార్ డి.వనజాక్షి అన్నారు. మంగళవారం మండలంలోని జంగంగూడెం, మీర్జాపురం గ్రామాల్లో మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రైతుల నుంచి అర్జీలను స్వీకరించడంతో పాటు పట్టాదార్ పాస్‌పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సాయి, వీఆర్వోలు, ఆయాగ్రామపంచాయతీ సర్పంచ్‌లు, తెలుగుయువత ప్రచార కార్యదర్శి వల్లభనేనిభాస్కర్, నూజివీడు నియోజకవర్గ సమన్వయకమిటీ సభ్యులు గోళ్ళవిజయరాజు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


పాస్‌పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్ వనజాక్షి

ఆగిరిపల్లిలో 3 దరఖాస్తులు

ఆగిరిపల్లి : 3వ విడత మీఇంటికి మీభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన గ్రామసభలో రెవెన్యూ సమస్యలపై మూడుదరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా నలుగురు రైతులకు ఈ పట్టాదార్‌పాస్‌పుస్తకాలను తహసీల్దార్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో జోగిరాంబాబు, ఆర్ఐ పి.విజయలక్ష్మి, వీఆర్వో ప్రత్తిపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పాస్‌పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్ ఉమామహేశ్వరరావు

అధికారుల దృష్టికి సమస్యలు

ముసునూరు : మండలంలోని సూరేపల్లిలో మంగళవారం జరిగిన మీభూమి మీఇంటికి గ్రామసభలో రైతులు పలు భూ సమస్యలను తహసీల్దార్ కె.వీసీతారామ్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల భూసమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకే ప్రభుత్వం మూడోవిడతగా మీభూమి మీఇంటికి గ్రామసభలను చేపట్టిందన్నారు. రైతులు తమ సమస్యలను అర్జీలరూపంలో రెవెన్యూఅధికారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు చల్లగుళ్ళజ్యోతిర్మయి, గ్రామపార్టీ అధ్యక్షులు చల్లగుళ్ళ నాగమల్లేశ్వరరావు, పలువురు ప్రముఖ రైతులు పాల్గొన్నారు.

సాగుభూములకు పట్టాలివ్వండి

చాట్రాయి : 50 సంవత్సరాల నుంచి సాగుచేసుకుంటున్న అటవీభూములకు పట్టాలు ఇవ్వాలని,సోమవరం శివారు జగన్నాథపురం గ్రామానికి చెందిన సాగుదారులు అధికారులను కోరారు. సోమవరం గ్రామంలో మంగళవారం జరిగిన 'మీ ఇంటికి మీభూమి' గ్రామసభలో సాగుదారులు మాట్లాడుతూ 50ఏళ్ళక్రితం తమతాతలు, తండ్రులు అటవీభూమిలో నివాసాలు ఏర్పాటుచేసుకుని ఎకరం, రెండు ఎకరాలు చొప్పున సాగుచేసుకుంటూ జీవిస్తున్నామని, ఫారెస్ట్ అధికారులు తమపై కేసులుకూడా పెట్టారన్నారు. కొందరు భూస్వాములు తమ భూములను కబ్జాచేయటానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు పట్టాలు మంజూరుచేసి న్యాయం జరిపించాలని కోరారు. ఈ మేరకు తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగంకు వినతిపత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ ఎర్రోజు సత్యనారాయణ, ఆర్ఐ కిషోర్‌చంద్ర, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సాగుదారులు

ఆంధ్రజ్యోతి

నూజివీడు

5

కృష్ణా, బుధవారం 9 ఆగస్టు 2017

నూజివీడు | ముసునూరు | ఆగిరిపల్లి | చాట్రాయి |

రైతుబజార్ ధరలు

వంకాయ- రూ.20	చామదుంప - రూ.28
బెండ - రూ.10	ఉల్లిపాయలు - రూ.27
బీర - రూ.8	క్యారెట్ - రూ.50
టమాట - రూ.32	దొండ - రూ.16
పచ్చిమిర్చి - రూ.28	ఆకుకూర కట్టలు - రూ.2
బంగాళదుంప - రూ.15	కాకర --

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

చాట్రాయి : మండలంలోని సోమవరం, తుమ్మగూడెం, జనార్దనవరం సబ్‌స్టేషన్‌ల పరిధిలో 10వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు మరమ్మతుల నిమిత్తం విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నామని రైతులు, గృహవినియోగదారులు గమనించాలని విద్యుత్‌ఏఈ సంజయ్‌కుమార్ తెలిపారు.





నూజివీడులో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు; స్టాల్స్‌ను పరిశీలిస్తున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు; ముసునూరులో పాల్గొన్న అసిస్టెంట్ సీడీపీవో భానుమతి, ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదన్‌రావు

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

● ఎమ్మెల్యే మేకా ప్రతాప్

నూజివీడు : ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని, ప్రతిఒక్కరూ ఆహారఅలవాట్లపై అవగాహన కలిగి ఉండాలని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. మంగళవారం నూజివీడు ఎమ్మార్‌అప్పారావు పీజీ సెంటర్లో అంగన్‌వాడీ వర్కర్లకు ఆహారజ్యోతి కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం, చిరుధాన్యాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, తదితర చిరుధాన్యాలు ఎక్కువగా తినేవారని, నేడు ప్రజల ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోయాయని, అందుకే వ్యాధులబారిన పడుతున్నారన్నారు. టీడీపీ నూజివీడు ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిరుధాన్యాలను విరివిగా తీసుకుంటే జబ్బులు దరికిచేరవన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బసవారేవతి మహిళలు ఆహారఅలవాట్లపై అవగాహన కలిగిఉంటే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఎంపీడీవో పి.అనురాధ, ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, జడ్పీ సూపరింటెండెంట్ దారం శ్రీనివాసరావు, స్థానిక నేతలు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించి కార్యకర్తలను అభినందించారు.

ముసునూరులో..

మండలపరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆహారజ్యోతి పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పలు వ్యాధులు దరిచేరవని, ప్రతిఒక్కరూ తమ ఆహారఅలవాట్లను మార్చుకుని సంపూర్ణఆరోగ్యంతో జీవించాలన్నారు. అసిస్టెంట్ సీడీపీవో పి.భానుమతి ఎంపీడీవో కె.పార్ధసారధి, పీహెచ్‌సీ వైద్యులు అనూష, ఎంఈవో శాంతభూషణం, తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

తృణధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల అనారోగ్యం సమస్యలకు దూరంగా ఉండవచ్చని, నూజివీడు ఎమ్మెల్యే మేకావెంకటప్రతాప్‌అప్పారావు చెప్పారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆహారజ్యోతి కార్యక్రమంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు, గర్భిణిలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తయారుచేసిన చిరుధాన్యాల ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో గౌసియాబేగం, జడ్పీటీసీ సభ్యుడు కాజారాంబాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆహారజ్యోతి పథకంపై అవగాహన సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ దేశిరెడ్డిరాఘవరెడ్డిమాట్లాడుతూ చిరుధాన్యాలను విస్మరించటం వల్ల యుక్తవయస్సులోనే అనేక రోగాల బారిన పడుతున్నామన్నారు. గర్భవతులు, బాలింతలకు చిరుధాన్యాలు మంచి పోషకాహారం అన్నారు. చిరుధాన్యాలతో పిండి వంటలు తయారీ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీవో ఇందిరాకుమారి, ఎంపీపీ పరసారమాదేవి, పీహెచ్‌సీ వైద్య అధికారి నాగమల్లిక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అగ్నిబాధితులకు సహాయం అందజేత



చాట్రాయి : మండలంలోని చీపురుగూడెం శివారు మర్రిబంధం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి నిరాశ్రయులైన బీతిన మహేంద్రిరావు కుటుంబానికి అట్లూరిరమేష్ చారిటబుల్‌ట్రస్ట్ (పల్లెర్లమూడి) ప్రతినిధులు చీకటిచెన్నారావు, రాంబాబు, రూ.1000, 25కిలోల బియ్యం, దుస్తులు, వంటపాత్రలు అందజేశారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ



చాట్రాయి : చాట్రాయి మెయిన్ ఎలిమెంటరీ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన శిబిరంలో 13 మంది దివ్యాంగులతో శ్రీనివాసరావు ఫిజియోథెరఫి చేయించారు. ఫిజియోథెరఫి వల్ల ఉపయోగాలు, ఇంటివద్ద ఫిజియోథెరఫి చేయించేవిధానాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఐఈడి టీచర్‌పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాల రైతులకు బోనస్ పంపిణీ



చాట్రాయి : మండలంలోని చీపురుగూడెం పాల ఉత్పత్తిదారుల సహకారసంఘం సభ్యులు 150 మంది రైతులకు రూ.90,742 బోనస్‌ను పంపిణీ చేశారు. మంగళవారం మండల టీడీపీ అధ్యక్షుడు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు బొట్టురామచంద్రరావు, తిరువూరు పాలశీతలీకేంద్రం మేనేజరు ఉదయ్‌కిరణ్‌లు 2015-16 సంవత్సరానికి ఈ బోనస్ పంపిణీ చేయగా అధికంగా పాలుపోసిన బొట్టువిజయచౌదరి రూ.2,695, వసంతరావు రూ.1779, నరసింహారావు రూ.1737 బోనస్ అందుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఘంటసాల మన్మథరావు, సూపర్‌వైజర్ రమణ, కార్యదర్శి రాంబాబు, పాల రైతులు పాల్గొన్నారు.

క్షణాల్లో ఈ పాస్‌పుస్తకం

ఆగిరిపల్లి : క్షణాల్లో ఈ పాస్‌పుస్తకం పథకాన్ని మంగళవారం స్థానిక తహసీల్దార్ సీహెచ్ ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. మండలంలో మొట్టమొదటి పాస్‌పుస్తకాన్ని వడ్లమాను గ్రామంపరిధిలో భూమికలిగిన ఆగిరిపల్లికి చెందిన రైతు మానేపల్లి సాయికృష్ణప్రసాద్‌కు అందజేశారు. ఇకపై పాస్‌పుస్తకాలకు దరఖాస్తుచేసుకునే వారికి క్షణాల్లోనే పట్టాదార్‌పాస్‌పుస్తకం, భూమియాజమాన్య హక్కుపత్రాలతో కూడినపత్రాన్ని మీసేవాకేంద్రాల ద్వారా జారీచేయటం జరుగుతుందన్నారు.

కొమ్మూరులో ఆర్వోప్లాంట్ ప్రారంభం

ఆగిరిపల్లి : కొమ్మూరులో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్‌వాటర్‌ప్లాంట్‌ను మంగళవారం నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు ప్రారంభించారు. గ్రామంలో ప్లాంటు ఏర్పాటుకు ఎంపీ కేవీపీ రామచంద్రరావు రూ. 3 లక్షలు నిధులు కేటాయించడంతో ప్లాంటు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొవ్వలిరంగమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కొవ్వలిమరియమ్మ, జడ్పీటీసీ సభ్యుడు కాజారాంబాబు, లింగవరపు వెంకటేశ్వరరావు, వైకాపా కన్వీనర్ పలగాని నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తిలో మెళకువలు పాటించాలి



మాట్లాడుతున్న ఏవో పద్మజ

ఆగిరిపల్లి : వరివిత్తనోత్పత్తిలో రైతులు మెళకువలను పాటించి నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తిచేయాలని విజయవాడ రైతుశిక్షణ కేంద్రం ఏవో వి.పద్మజ చెప్పారు. మంగళవారం మండలపరిధిలోని సూరవరం గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామీణ విత్తనోత్పత్తిపై వరిరైతులకు అవగాహన కల్పించారు. కలుపుమందులు వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కోసూరిసుబ్బరాజు, ఏవో జి.వి శ్రీనివాసరావు, ఏఈవో కె.ధనబాబు తదితరులు పాల్గొన్నారు.



చెక్కపల్లిలో సీసీరోడ్డు

సీసీ రోడ్లకు నిధులు..

ముసునూరు: ముసునూరు మండలంలో16 గ్రామాల్లో 2017-18 సంవత్సరానికి గాను 243 సీసీరోడ్ల నిర్మాణానికి మహాత్మగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం, పంచాయతీ ఆర్థికసంఘం నిధులనుంచి రూ.9,14,62,000 నిధులు మంజూరయ్యాయి. బలివే గ్రామానికి 26 పనులకు 90.09లక్షలు, చిల్లబోయినపల్లిలో ఆరుపనులకు రూ.23.43 లక్షలు, కొర్లకుంటలో నాలుగు పనులకు రూ.54.94లక్షలు, వలసపల్లిలో 11 పనులకు రూ.36.63 లక్షలు, యల్లాపురంలో 23 పనులకు రూ.42.74లక్షలు, అక్కిరెడ్డిగూడెంలో ఆరుపనులకు రూ.26.40లక్షలు, చెక్కపల్లిలో 31 పనులకు రూ.96.37లక్షలు, చింతలవల్లిలో 19 పనులకు రూ.70.11లక్షలు, గోపవరంలో 15 పనులకు రూ.51.81లక్షలు, కాట్రేనిపాడులో 14 పనులకు రూ.76.96లక్షలు, లోపూడిలో 17 పనులకు రూ.46.19 లక్షలు, ముసునూరులో 27పనులకు రూ.కోటి12లక్షల50 వేలు, రమణక్కపేటలో రూ.44.95లక్షలు, సూరేపల్లిలో రూ.36.80లక్షలు, వేల్పుచర్లలో 11 పనులకు రూ.52.47 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

అవయవదానంతో ప్రాణదానం..

నూజివీడు రూరల్: అవయవదానంతో ఎంతోమందికి ఆరోగ్యాన్ని ప్రసాదించవచ్చని శ్రీ సిద్దార్థమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.ఎన్ మూర్తి అన్నారు. మంగళవారం నూజివీడు సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో పట్టణంలోని సీనియర్‌సిటీజన్స్‌కు ఉచిత కంటి, ఆర్థోమెడికల్ క్యాంపును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ సీనియర్‌సిటీజన్లు తమ అవయువాలను దానంచేయటం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినట్టు అవుతుందన్నారు. ప్రతిఒక్కరూ తమ అవయువాలను దానంగా ఇచ్చి ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో శీలం వెంకటేశ్వరరావు, గుత్తికొండ ఆంజనేయులు, ఈమని శేషయ్య మరో 15మంది తమ అవయువాలను, శరీరాన్ని శ్రీసిద్దార్థమెడికల్ కళాశాలకు దానం చేస్తున్నట్టు అంగీకారపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ సీటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మోత్కూరు వెంకటేశ్వరరావు, నూజివీడు సీనియర్‌సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.మంగరాజు, కార్యదర్శి దిలీప్, గౌస్, సీనియర్ సిటీజన్లు పాల్గొన్నారు.



అవయవదానానికి అంగీకార పత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్ శీలం వెంకటేశ్వరరావు



గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న మాలమహానాడు నేతలు


చలో విజయవాడ గోడ పత్రిక ఆవిష్కరణ

విస్సన్నపేట : మాలమృతవీరుల సంస్మరణసభ, మాలమహానాడు రాష్ట్రసదస్సు ఈనెల 11న విజయవాడలో జరగనుందని, మాలలందరూ సమావేశానికి తప్పక హాజరుకావాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని రమేష్ తెలిపారు. మంగళవారం విస్సన్నపేటలో మాలమహానాడు సీనియర్ నేత దేవకాంతారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంతగానిరమేష్, జిల్లా నాయకులు కిరణ్, ఎం. శ్రీనివాస్, డి.వినోద్ తదితరులు గోడపత్రికను ఆవిష్కరించారు.

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
   1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
   3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
   1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1) మొదటి చార్టర్ చట్టం - 1793
   2) రెండో చార్టర్ చట్టం - 1813
   3) మూడో చార్టర్ చట్టం - 1883
   4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) నెహ్రూ
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) సుభాష్ చంద్రబోస్
   4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
   1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
   3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
   1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
   1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
   3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1856 2) 1857
   3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
   1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
   3) విలియం బెంటింగ్
   4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
   1) రవీంద్రనాథ్ ఠాగూర్
   2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
   3) సుభాష్ చంద్రబోస్
   4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
   1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
   3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
   1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
   3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
   1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
   3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
   1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
   3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
   1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
   3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
   1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
   1) దాదాబాయి నౌరోజి
   2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
   3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
   1) 1909 చట్టం 2) 1813 చట్టం
   3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
   1) లార్డ్ మెకాలే 2) మార్లే
   3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
   1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
   1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
   1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
   3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
   1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
   3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



   1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
   1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
   3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
   1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
   3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
   1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
   1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
   1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
   1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
   1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
   1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
   3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
   3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
   4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
   1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
   3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
   3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
   1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
   3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
   1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
   1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
   1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర	-	నక్షత్రం
న్యూప్యాలెస్	-	గ్రీన్‌కార్డ్
శ్రీకృష్ణ	-	గౌతమినందన
వెంకట్రామా	-	ఫిదా

భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలి

ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు సుధారాణి



మాట్లాడుతున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు సుధారాణి

తిరువూరు: భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలనే ప్రభుత్వం మాతాశిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు, మాజీ జిల్లా ఛైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గతంలో గర్భిణులకు పోషకాహార లోపం వల్ల మాతాశిశు మరణాలు జరిగేవని వాటిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు అవసరమైన పోషకాహరం అందిస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే వారిలో ఆలోచనశక్తి, శారీరక దారుఢ్యం, మానసిక వికాసం, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సీడీపీవో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, మున్సిపల్ ఛైర్పర్సన్ మరకాల కృష్ణకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, మున్సిపల్ కమిషనర్ జి.రఘుకుమార్, ఎమ్పీవో వీరమాచనేని వరప్రసాద్, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణం చేపట్టాలి

● సీపీఎం రాస్తారోకో



తోటమూల రింగ్‌సెంటర్లో రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

తోటమూల - గంపలగూడెం: తోటమూల - వీమలపాడు ఆర్ అండ్‌బీ రహదారి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో తోటమూల రింగ్ సెంటర్లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి సీతారామిరెడ్డి మాట్లా డుతూ రహదారి నిర్మాణ పనులు టెండర్లు కోయం బత్తూర్ సంస్థకు ఖరారయ్యాయని, పనులు ప్రారంభిస్తామని ప్రభుత్వాధికారులు ప్రకటించి నెల రోజులు గడిచినా ఎటువంటి ప్రారం భోత్సవాలు చేయలేదన్నారు. రహదారిలో నిత్యం ప్రయాణించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పూర్తిగా దెబ్బతిన్న ఈరహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటి నివారణకు వెంటనే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఈసందర్భంగా రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అనంతరం రహదారిల మైనింగ్ టిప్పర్ల రాకపోకలు నిలుపుదల చేయలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.జె.సుందరరావు, నాళ్ళ చిన్న సత్యంబాబు, చెరుకు వీరారెడ్డి, వెంకటరెడ్డి, వీరభద్రం, మీసాల గోపి, వైకుంఠం, ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురిపై కేసు నమోదు

రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో చేసిన సీపీఎం నాయకులు సీతారామిరెడ్డి, వీరారెడ్డి, చిన్నసత్యంబాబు, తదితర ఏడుగురు నాయకులపై పోలీసులు కేసు నమోదుచేసినట్లు ఎస్సై శివరామకృష్ణ మంగళవారం తెలిపారు.

ప్రతి పేదవాడికి పక్కా గృహం అందించాలి

తిరువూరు: అర్హతగల ప్రతి పేదవాడికి పక్కా గృహం అందించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు అన్నారు. మంగళవారం అనుమోలు కల్యాణ మండపంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు బ్యాంక్ రుణాలు, ఇంటి నిర్మాణం తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఆర్ఎస్‌నెం.235/1లో 9.64 ఆర్ఎస్ నెం.305/1లో 14.75 ఆర్ఎస్‌నెం.202/1ఎలో 3.17 ఎకరాలు మొత్తం 27.51 ఎకరాల్లో ప్రభుత్వం జిప్లస్‌త్రీ పథకంలో గృహ సముదాయం నిర్మించి ఇస్తుందని ఈపథకంలో గృహం తీసుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం హామీగా ఉండి రుణం ఇపిస్తుందని ఆయన తెలిపారు. నివేశన స్థలం ఉండి ఇళ్ళులేని వారికి ప్రభుత్వం పక్కాగృహం మంజూరు చేయిస్తుందన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి, కమిషనర్ జి.రఘుకుమార్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, లబ్ధిదారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీ

తిరువూరు: మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ వ్యాక్సిన్ వినియోగం వల్ల తట్టు, రుబెల్లా వ్యాధుల బారినపడకుండా ఉండొచ్చని డాక్టర్ గంగాధర్‌కుమార్ తెలిపారు.



సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్

భూ సమస్యల పరిష్కారానికే మీఇంటికి మీభూమి

ఎ.కొండూరు: రైతులకు ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు మీఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో మీఇంటికి మీభూమి గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. పట్టాదారు పాస్ పుస్తకం ఎలా పొందాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. అడంగల్‌లో పేర్లు మార్పులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే తక్షణం పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.చందునాయక్, ఆర్ఐ మోహనరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థిని రూ.10వేలు ఆర్థిక సాయం

అమ్మిరెడ్డిగూడెం - గంపలగూడెం: విద్యా వలంటీర్ల జీతాల నిమిత్తం అమ్మిరెడ్డిగూడెం ఏబీఎం హైస్కూల్ పూర్వపు విద్యార్థి తాళ్ళూరి సుజాత, భగవాన్ బాబ్జి దంపతులు ఆర్థికసాయం కింద రూ.10వేల నగదును ఏబీఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సాయిబాబాకు మంగళవారం అందజేశారు. వారిని హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ఆటస్థలాల అభివృద్ధికి నిధులు మంజూరు

తిరువూరు: మండలంలోని వివిధ పాఠశాలలు, గ్రామాల్లో శ్మశానవాటికల అభివృద్ధికి నిధులు మంజూరయినట్లు ఎమ్పీవో వీరమాచనేని వరప్రసాద్ తెలిపారు. మంగళవారం ఉపాధిహామి సిబ్బందితో అభివృద్ధి పనులపై సమీక్షించారు. మండలంలోని ముష్టికుంట్ల, మల్లేల జడ్పీహైస్కూల్స్‌లో ఆటస్థలాల అభివృద్ధికి రూ.1.90 లక్షలు మండలంలోని 20 పంచాయతీల్లో శ్మశానవాటికల అభివృద్ధికి రూ.21 లక్షలు మంజూరయినట్లు ఎమ్పీవో తెలిపారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈసమీక్షలో ఏపీవో మాధవరెడ్డి, ఎఫ్ఎలు టీఏలు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటు నిర్ణయాన్ని విరమించాలి : సీపీఎం

ఎ.కొండూరు: ఎ.కొండూరు మండల పరిషత్ కార్యాలయంలో విగ్రహల ఏర్పాటు ఆలోచన విరమించాలని మండల సీపీఎం నాయకులు ఎమ్పీవో నాంచారరావుకు మంగళవారం వినతిపత్రం అందించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విగ్రహాలు ఏర్పాటుచేయాలని కొందరు ప్రజాప్రతినిధులు ఆలోచన చేస్తున్నారని, గ్రామాభివృద్ధికి కృషి చెయ్యవల్సిన నాయకులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి

భూసమస్యల పరిష్కారానికే గ్రామసభలు

తిరువూరు: సాగు భూములకు సంబంధించి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వావిలాల పంచాయతీ కార్యాలయంలో మీఇంటికి మీభూమి గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ సాగు భూములకు సంబంధించి. సరిహద్దులు, భూమి ఆన్‌లైన్, పట్టాదారు పాస్‌పుస్తకాలు తదితర సమస్యలు పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలని సూచించారు. రైతులు వివిధ సమస్యలపై అందించిన అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ సారంగపాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తిసాగులో పేనుబంక నివారణకు చర్యలు

ఎ.కొండూరు: పత్తి సాగుచేస్తున్న రైతులు పేనుబంక నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి ఏవో అగ్నిపర్తి రామచంద్రరావు తెలిపారు. మంగళవారం మండలంలోని కృష్ణారావుపాలెం, కుమ్మరికుంట్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ పత్తిలో సూక్ష్మపోషక లోపాల నివారణకు జింక్, మెగ్నీషియం, బోరాన్‌లను పైరుపై పిచికారి చెయ్యాలని, గులాబిరంగు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున పొలం గట్లపై గడ్డి లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో గోపి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తిరువూరు: క్విట్ ఇండియా ఉద్యమం 75 సంవత్సరాలు,70వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండలంలోని గానుగపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్య్రం అనంతరం భారత్ సాధించిన విజయాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో 6,7,8 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో సిహెచ్.వెంకటకృష్ణ, కె.సువర్ణ, ఎస్.వంశీలు ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈనెల 15న విజేతలకు బహుమతులు అందిస్తామని హెచ్ఎం తెలిపారు.



మీఇంటికి మీ భూమిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్నఅధికారులు

దళితుల శ్మశాన రహదారిని విస్తరింపచేయాలి

కొత్తపల్లి - గంపలగూడెం: తమ గ్రామానికి సంబంధించి ఆక్రమణలో వున్న దళితుల శ్మశాన రహదారిని పునరుద్ధరింప చేయాలని టీడీపీ దళిత నాయకుడు మల్లవరపు గవాస్కర్ ఆధ్వ ర్యంలో దళితులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మీ ఇంటికి మీభూమి గ్రామసభను రెవిన్యూ అధికారులు నిర్వహించారు. శ్మశాన రహదారిని ఆక్రమించుకోవడం మూలంగా దళితుల శవాలను శ్మశా నానికి వెళ్ళనీయడం లేదని వాపోయారు. ఈసమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ షేక్ హుస్సేన్,సర్పంచ్ వెంకట్రావమ్మ పాల్గొన్నారు.